RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 319 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఫిబ్రవరి, 22, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

భారతీయ మనస్తత్వంతో.. ప్రపంచ దృక్పథం ఉన్న

## నేతలు అవసరం



### అన్నిరంగాల్లో కొత్త నాయకత్వం రావాలి
### కాన్క్లేవ్ సదస్సులో మోడీ పిలుపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21 : భారతీయ మనస్తత్వంతోనే అయినా ప్రపంచ దృక్పథం గల నేతలఅవసరం వివిధ రంగాల్లో దేశానికి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఉద్ఘాటించారు. ఢిల్లీలో అంతిమ నాయకత్వ శిక్షణ సంస్థ (ఎస్ఎల్యు) సమ్మేళనంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'భారతీయ దృష్టితో అంతర్జాతీయ మనస్తత్వంపై అవగాహనతో ముందుకు సాగే వ్యక్తుల అవసరం మనకు ఉంది' అని చెప్పారు. 'ప్రపంచ భావన. స్థానిక పెంపకం'ఉన్న వివిధ రంగాల్లో నాయకుల ఆవశ్యకత ఉందని ప్రధాని ఉద్ఘాటిస్తూ, అధికార యంత్రాంగంలోనైనా, వాణిజ్య రంగంలో లేదా ఏదైనా రంగంలో భారత జాతీయ లక్షాన్ని ప్రతిబింబించే నాయకత్వం కావాలని అన్నారు.ప్రపంచ వేదికపై దేశ ప్రయోజనాలను ప్రోత్సహిస్తూనే ప్రపంచ సంక్లిష్టత, అవసరాలకు పరిష్కారం కనుగొనగల నాయకత్వం ప్రతి రంగంలో కావాలని మోడీ సూచించారు. భారత్ ప్రపంచ శక్తిగా ఆవిర్భిస్తోందని, ఈ ఊపును వేగవంతం చేసే, ప్రతి రంగంలో అటువంటి విజయాలు నమోదు చేసే ప్రపంచ శ్రేణి నేతల ఆవశ్యకత ఉందని ప్రధాని అన్నారు. ఎస్యుఎల్ వంటి సంస్థ అటువంటి మార్పు తీసుకురాగలదని ఆయన అన్నారు. వివిధ రంగాల్లో విజయాలను సాధ్యం చేయగల మానవ వనరుల పాత్ర గురించి మోడీ ప్రధానంగా ప్రస్తావిస్తూ, సృజనకు సారథ్యం వహించగల, నైపుణ్యాలను ఉపయోగించుకోగల నాయకులు దేశంలో ఉండాలని సూచించారు. మోడీ ఈ సందర్భంగా గుజరాత్ను ఉదాహరణగా పేర్కొన్నారు. సహజ వనరుల కొరత కారణంగా ప్రత్యేక రాష్ట్రంగా గుజరాత్ భవిష్యత్ గురించి ప్రశ్నలు లేవనెత్తారని ఆయన గుర్తు చేశారు. అయితే, గుజరాత్ తమ నేతల కారణంగా సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వజ్రాల గని లేదని, కానీ ప్రపంచంలోని పది వజ్రాల్లో తొమ్మిడి గుజరాతీ చేతుల్లో నుంచే వెళుతున్నాయని మోడీ చెప్పారు.

మహిళా సంఘాల బలోపేతానికి

# నిరంతర కృషి..

- రాష్ట్రంలో ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం
- తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదు: సీఎం రేవంత్ రెడ్డి
- నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తా
- ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం
- నారాయణపేట జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి...



**వికారాబాద్,ఫిబ్రవరి,21,తెలంగాణ పత్రిక :** వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన దుద్యాల్ మండలంలోని పోలేపల్లి గ్రామానికి చేరుకుని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి పట్టు వస్త్రాలను సమర్పించిన సీఎం, భక్తులతో కలిసి ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం సీఎం నారాయణపేట జిల్లా అప్పకపల్లికి చేరుకున్నారు. అక్కడ బీపీసీఎల్ సహకారంతో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటైన, పూర్తిగా మహిళలచే నడిచే పెట్రోల్ బంక్ను ప్రారంభించారు. బంక్ నిర్వహణను పూర్తిగా మహిళలే చేపట్టడం అభినందనీయం అని, వారిని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండాలన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలనినిర్ణయించామని, తెలంగాణలో కో టి మంది మహిళలను కోటీశ్వరులను చేయ డమే లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడిం చారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదని సీఎం విమర్శించారు. మహిళా సంఘాలు మరింత ఆర్థికంగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలని ఏడాదికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.గతంలో మామూలు చీరలు ఇచ్చేవారు.. కానీ ఇప్పుడు నాణ్యమైన చీరలు ఇవ్వబోతున్నామని ఆయన పేర్కొన్నారు. రూ.1000 కోట్లతో సమాఖ్య సభ్యులకు చీరలు అందిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

నీళ్లదోపిడీపై..

# నిలదీయండి

**తెలంగాణకు ద్రోహం చేసిందే మీరంతా**
**కృష్ణాజలాల వివాదంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు**
**కెఆర్ఎంబి సమావేశం వాయిదా**



హైదరాబాద్, ఫిబ్రవరి,21, తెలంగాణ పత్రిక : కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. ఈ రోజు ఏర్పాటు చేసిన సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన నేటి మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయ డం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు.

ఎల్ఆర్ఎస్ పేరుతో...

# రూ.50 వేల కోట్ల దోపిడీ

**- బండి సంజయ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి 21:** తెలంగాణ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి వైపే ఉన్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మొదటి ప్రాధాన్యతా ఓటుతోనే మూడు ఎంఎల్ సి సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. పెద్దపల్లిలో బండి మీడియాతో మాట్లాడారు. కులగణన విషయంలో కొరివితో కాంగ్రెస్ తలగోక్కుంటుందని ఎద్దేవా చేశారు. బిసిల్లో ముస్లింలను ఎందుకు కలిపారని బండి ప్రశ్నించారు. ముస్లింలను తీసి బిసిలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముస్లింలను తొలగిస్తేనే బిసి రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని స్పష్టం చేశారు.ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రభుత్వం కొత్త దుకాణం పెట్టిందని దుయ్యబట్టారు. ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి రేవంత్ ప్రభుత్వం ప్లాన్ చేసిందని ధ్వజమెత్తారు. టీచర్ల కోసం లాఠీ దెబ్బలు తగులుతున్నా తగ్గకుండా ఛాతీ ఎత్తి పోరాడామన్నారు. ఆంక్షలు, అడ్డంకులు సృష్టించినా అడుగేసి గురువుల కోసం గొంతెత్తామన్నారు. చావుకు ఎదురొడ్డి కొట్లాడి చదువులు చెప్పే ఉపాధ్యాయులకు అండగా నిలిచామని, అధికారం లేకుండానే టీచర్ల కోసం నిలబడ్డ తెగువ మాదని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు

ఘోర రోడ్డు ప్రమాదం

# ఏడుగురు దుర్మరణం



గుజరాత్,ఫిబ్రవరి 21: రోడ్డు ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన గుజరాత్ రాష్ట్రం లోని కచ్ జిల్లాలో ఇవాళ మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సును ఎదురుగా వస్తున్న ట్రక్కు బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బస్సులో ఉన్న 40 మందికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరకున్న పోలీసులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్ట్మార్టం నిమిత్తం సమీప ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు వెల్లడించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఢిల్లీ ఎన్నికల్లో బిజెపికి బి టీమ్లా

# కాంగ్రెస్

**రాహుల్కు గట్టిగా కౌంటర్ ఇచ్చిన మాయావతి**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి21 : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఎస్పీ నేత మాయావతి గట్టి కౌంటర్ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్లా కాంగ్రెస్ వ్యవహరించిందని, దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచినట్లు మాయావతి పేర్కొన్నారు. అయితే ఎ న్నికల సమయంలో.. ఇండియా కూటమికి బీఎస్పీ మద్దతు ఇవ్వలేదని, ఇది నిరుత్సాహానికి గురిచేసినట్లు ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బెహన్జీ తమతో కలిసి పనిచేస్తే, బీజేపీ నెగ్గేది కాదన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలకు ఇవాళ మాయావతి కౌంటర్ ఇచ్చారు. తన ఎక్స్ అకౌంట్లో ఆమె పోస్టు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్లా కాంగ్రెస్ పనిచేసిందన్న విషయం అందరికీ తెలుసు అని, దాని వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరిస్థితిలో ఉందని, కనీసం ఆ పార్టీ అభ్యర్థులకు చాలా చోట్ల డిపాజిట్ కూడా దక్కలేదని ఆమె తెలిపారు. ఇతరుల పట్ల వేలు పెట్టిచూపే ముందు, తన స్వంత వ్యవహారాల గురించి సమీక్ష చేసుకోవాలనికాంగ్రెస్ నేతకు మాయావతి సూచన చేశారు. ఢిల్లీలోఏర్పడిన బీజేపీ సర్కారుకుఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం పెను సవాల్గా మారనున్నట్లు మాయావతి ఆరోపించారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు,కార్పొరేటర్ బన్నాల

## చిల్కానగర్ కు స్టాండింగ్ కమిటీలో 6 కోట్ల నిధులు మంజూరు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక ):చిల్కానగర్ డివిజన్ కు 6 కోట్ల నిధులు మంజూరు చేసిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల,ఈసారి ఒకటో రెండో కోట్లు కాదు ఏకంగా 6 కోట్ల నిధులు మంజూరయ్యాయని , చిల్కానగర్ చౌరస్తా వివేకానంద విగ్రహం నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ కొరకు 6 కోట్ల రూపాయల నిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్టాండింగ్ కమిటీలో ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు శాంక్షన్ చేయించడం జరిగింది. చిల్కానగర్ డివిజన్ ప్రధాన రహదారి వివేకానంద స్టాచ్యూ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ బాగా దెబ్బతిన్నదని నూతన స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ ఏర్పాటు చేయాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కోరిన వెంటనే లక్ష్మారెడ్డి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో చిల్కానగర్ డివిజన్ కి స్ట్రాం వాటర్ పైప్ లైన్ కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో చిల్కానగర్ డివిజన్ ప్రధాన రహదారి స్ట్రామ్ వాటర్ డ్రైన్పైప్ లైన్ కొరకు 6 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అనునిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వారు పెట్టిన ప్రతిపాదనను వెంటనే సాంక్షన్ చేస్తానని చెప్పి సాంక్షన్ చేశారు . మాట నిలబెట్టుకున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గతంలో వైకుంఠ ధామం 3 కోట్ల రూపాయలు నిధులు శాంక్షన్ చేశారని ఈసారి 6 కోట్ల రూపాయలు చిల్కానగర్ డివిజన్ కి శాంక్షన్ చేసినందుకు వారికి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు ,అలాగే చిల్కా నగర్ డివిజన్కి నిధుల సాంక్షన్ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుం టున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున మా తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తెలిపారు.

# ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో ఎన్నో అక్రమ నిర్మాణాలు

## - ముత్తు లింగం కాలనీలో అక్రమ నిర్మాణాలు, చోద్యం చూస్తున్న అధికారులు-చేతులు తడి పితే ఏ నిర్మాణమైన చేసుకోవచ్చు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో. అక్రమ నిర్మాణాలకు నెలలు అయింది హద్దులు దాటి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా గాని అధికారులు చోద్యం చూస్తూ అక్రమదారులకు వత్తాసు పలుకుతూ కాసులకు కక్కుర్తి పడి, అడ్డుకునే పరిస్థితి లేదు, ఇకనైనా రెవిన్యూ డిపార్ట్మెంట్ చొరవ తీసుకొని, ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న దళారులకు, జరీ మన విధించి, ఇలాంటి పునరావతం కాకుండా, చర్యలు తీసుకోవాలని,ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు, ఇకనైనా చర్యలు తీసుకోకపోతే, సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కి తెలియ చేస్తామని, వారు హెచ్చరిస్తున్నారు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే కాక ఆ ఇంటి యాజమాన్లకు నోటీసులు ఇవ్వాలని, అక్కడ గ్రామపంచాయతీ సిబ్బంది పెట్టి పనులు జరగకుండా చూడాలని, అధికారుల అండ దండలతో, మాజీ ప్రధాని ప్రతినిధి అడుగుజాడల్లో నడుస్తున్న పాలకులు, ఇలాంటి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను

# ఆర్మీ డిఫెన్స్ కాలేజీ విద్యార్థుల ఇబ్బందులు తీర్చండి...

## మంత్రి పొంగులేటిని కోరిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 21( తెలంగాణ పత్రిక)ఆర్మీ డిఫెన్స్ కాలేజీ భోనగిరి లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో కలిసి మంత్రి పొంగులేటి కి విద్యార్థుల తల్లితండ్రుల వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆర్మీ డిఫెన్స్ కాలేజీ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటే విని పిల్లల్ని ఆ కళాశాలలో జాయిన్ చేశారని, రాష్ట్రంలోనే ఆదర్శంగా నడిపి ఇప్పుడు ఆకస్మికంగా కనీస మెనూ డైట్ కూడ అమలు చేయకుండా యూపీఎ క్లాసులు జరగక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మూడు కాలేజీలను ఒకచోట నడుపుతున్నందున పిల్లలు తీవ్ర ఇబ్బందులకు, మనస్థాపానికి గురై చివరికి బలవన్మరణం చేసుకొనే పరిస్థితి వచ్చింది. కావున దయచేసి పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డిఫెన్స్ కాలేజీని మార్చాలని మంత్రి పొంగులేటి ని కలిసి విద్యార్థుల తల్లితండ్రులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

## ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు అధికారులు నిత్యం వారికి అందుబాటులో ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక): ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఇల్లందు సబ్ డివిజన్లోని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను అక్కడ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు.సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదిలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,టేకులపల్లి సీఐ సురేష్,ఎస్సై రతీష్ మరియు టిఎస్ఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో గుప్త నిధుల తవ్వకాలు కలకలం రేపాయి

## - గుప్త నిధులు తవ్వుతున్న ముగ్గురిని పట్టుకున్న గ్రామస్తులు..- ముగ్గురిని చితకబాది పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు..- ఒక కారు స్వాధీనం ..







వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి21 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లాలో గుప్త నిధుల తవ్వకాలు కలకలం రేపాయి మనోరాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామ శివారులో గల త్రిపుర వెంచర్లో గురువారం రాత్రి గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్న ముగ్గురు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకొని చితకబాధి పోలీసులకు అప్పగించారు. మరో ఇద్దరు వ్యక్తులు పారిపోయారు.

హైదరాబాద్ చాంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన నలుగురు , బోయిన్పల్లికి చెందిన ఒక వ్యక్తి కలిసి గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతుండగా గమనించిన గ్రామానికి చెందిన వీరస్వామి గౌడ్ చూసి వారిని ఇక్కడ ఏమి చేస్తున్నారని అడిగాడు. అతన్ని చూసి తవ్వకాలు జరపడానికి వచ్చిన వ్యక్తులు అతనిపై దాడి చేయడానికి ప్రయత్నించగా తప్పించుకొని వెళ్లి గ్రామస్తులకు సమాచారం అందించారు. దీనితో గ్రామస్తులు కొందరు అక్కడకు చేరుకొని గుప్త నిధులు తవ్వడానికి వచ్చిన వ్యక్తులను పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తవ్వకాలకు ఉపయోగించిన పారలు, గడ్డపారలు, తట్టలు, తవ్వకాల దగ్గర క్షుద్ర పూజలు చేయడానికి ఉపయోగించే సామాగ్రిని మరియు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులు తప్పించుకొని పారి పోయారు.

# ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు

## "రూ.1.95 కోట్లతో నాలాకు రిటర్నింగ్ వాల్ ఏర్పాటు"

## రూ.1.55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం - కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్, మల్లిఖార్జున నగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ. 1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. డివిజన్ లోని శేషసాయి నగర్ ,మల్లికార్జున్ నగర్ కాలనీలలో సీసీ రోడ్లలకు రూ. 1.55 కోట్ల నిధులు మంజూరు చేయించి ఈ పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి మల్లికార్జున్ నగర్ ,శేషసాయి నగర్ కాలనీవాసులకు అంద చేశారు. కార్యక్రమంలో నర్సయ్య,సత్తి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బీమా నాయక్ అంబటీ ప్రభాకర్ ,సురేష్ ,ఆనంద్ ప్రభు సల్ల ప్రభాకర్ రెడ్డి , గాలయ్య , ఓబుల్ రెడ్డి ,గోపి నాయక్ ,నాగేశ్వర్ రావు ,దీపక్ ,శ్రీనివాస్ ,విజయ్ పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

## "తెలుగుతో అపార ఉపాధి అవకాశాలు"

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక ) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుమారి గాత్రిని మాతృభాష గొప్పదనంపై గీతాన్ని ఆలపించడంతో సభారంభం జరిగింది. ప్రిన్సిపాల్, డాక్టర్ కె విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, తెలుగు సహాయాచార్యులు, జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి తెలుగు సహా ఆచార్యులు డాక్టర్ పి విజయ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "మాతృభాషతో ఉపాధి అవకాశాలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. బోధన, పత్రికలు, ప్రసార రంగం, సృజన రంగం, అనువాదం, ప్రచారం, ప్రజా సంబంధాలు, ప్రభుత్వపాలన, వ్యాపార, దౌత్య, పర్యాటక రంగాలలో భాషా నైపుణ్యాలు గల వారికి విస్తృత ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. నివేదికా రచన, వ్యాసరచన, లేఖా రచన, గీత,కవిత్వ రచన, అంతర్జాల బ్లాగుల రచన చేయగలవారికి అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భాష మన వ్యక్తిత్వానికి చిరునామా అనీ, భాష మన సాంస్కృతిక వాహిక అనీ బహుభాషల అధ్యయనంతోనే భవిష్యత్తు అన్నారు. ఆంగ్ల సహా ఆచార్యులు డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ భాష మన అస్తిత్వ పత్రీక అనీ, భాష కోసం జరిపిన ఆత్మగౌరవ పోరాటాలను చరిత్ర మరవవదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా. సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.ఎస్ యమున, డా.వి.చంద్రకళ, మమత తదితరులు హాజరవ్వగా, తెలుగు అధ్యాపకులు పి.ధనలక్ష్మి వందన సమర్పణ చేశారు.



# రేవంత్ రెడ్డిని కలవడానికి ఇప్పటికి నాలుగు సార్లు ప్రయత్నం చేశాను.

## సెక్రటేరియట్ కి వెళ్తే రానివ్వరు, ఇంటికి వెళ్తే రానివ్వరు:గుమ్మడి నర్సయ్య

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నా నియోజకవర్గ సమస్యలపై రైతులకు రుణమాఫీ కొంత వరకే అయిందని, రైతు భరోసా కూడా కొంతవరకే అందిందని వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుంటే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వటం లేదు – మాజీ సీనియర్ ఎమ్మెల్యే, సీపీఐ(ఎంఎల్) పార్టీ నాయకుడు గుమ్మడి నర్సయ్యగతంలో సీఎంగా కేసీఆర్ ఉన్నపుడు ప్రగతి భవన్లో కేసీఆర్ లేని సమయంలో ముందస్తు సమాచారం లేకుండా వచ్చిన గద్దర్ విషయంలో నానా యాగీ చేసిన ప్రజా సంఘాలు ఇప్పుడేం అంటాయో మరి...



# బి ఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుల రేగా కాంతారావుని కలిసిన సుజాతనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు రేగా కాంతారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీసుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ సింగభూపాలెం మాజీ సర్పంచ్ బూరుగు నాగ చైతన్య ,బూరుగు ఇస్తరయ్ టిఆర్ఎస్ పార్టీ సర్వారం గ్రామ అధ్యక్షులు మాలోతు భీముడు రైతు సంఘం సుజాతనగర్ మండల కార్యదర్శి మాలోత్ రాందాస్ నాయక్ యువజన నాయకులు మాలోత్ కుమార్ కోమటిపల్లి మాజీ ఉప సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి బి ఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండలంలో బి ఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం చర్చించడం జరిగింది.



# సంపాదకీయం

## పాకిస్థాన్‌ను ముంచిన మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెను కబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమ వుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహెబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళు గా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు! 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థా న్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది. విద్య, మౌలిక వసతుల అభివృద్ధిలోనే కాదు అన్నింటా దేశ పురోగతి క్రమేణా కుంటుపడిపోయింది. విద్యార్థులకు నవీన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే అంశాల కంటే మధ్య యుగం నాటి ముస్లిం రాజుల యుద్ధాలు వగైరా గూర్చి ఎక్కువగా బోధిస్తారు. నాణ్యమైన విద్యాలేమి కారణాన అక్కడి యువత విదేశీ ఉద్యోగ విపణిలో అవకాశాలను అందుకోలేకపోతోంది. పాకిస్థానీ ప్రవాసుల సంఖ్య 80 లక్షలు కాగా, అదే భారతీయ ప్రవాసుల సంఖ్య ఒక కోటీ 80 లక్షలు (విదేశాలలో పౌరసత్వం కలిగి ఉన్నవారి సంఖ్య దీనికి అదనం). విదేశాలలో భారతీయులు అన్ని రంగాలలో నిపుణులుగా ఉండగా పాకిస్థానీయులు నిమిత్తమాత్ర కార్మికులుగా ఉన్నారు, లేదా చిన్నాచితకా ఉద్యోగాలు చేస్తున్నారు. అవిభక్త భారత్ విభజన అనంతరం భారతదేశం అనతికాలంలోనే శరవేగంగా పురోగమనం వైపు పయనించగా పాకిస్థాన్ మాత్రం మతమౌఢ్యంలోకి జారిపోయింది. ఈ వాస్తవాన్ని గ్రహించే సరికి పాకిస్థాన్‌కు పుణ్యకాలం దాటిపోయింది. దేశం పూర్తిగా దివాలా తీసి ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి పాకిస్థాన్ దిగజారిపోయింది. తాము 75 ఏళ్ళుగా బిచ్చమడుక్కుంటున్నామన్న ప్రధానమంత్రి షహెబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలో వాస్తవం ఉంది.అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది. పాకిస్థాన్‌కు 200 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం చేయడానికి ఖతర్ ముందుకు వచ్చింది. సౌదీ అరేబియా, కువైత్ దేశాలు కూడ పాక్‌ను అన్ని విధాల ఆదుకోవడానికి ముందుకు వస్తున్నాయి. ఇస్లాం అధికారిక మతమైన గల్ఫ్ దేశాలు వివేకంతో మతానికి, పరిపాలన మధ్య స్పష్టమైన విభజన రేఖ గీయడం వలన అన్ని రంగాలలో పురోగమిస్తున్నాయి. సామరస్యం, సహన శీలత భారత పుణ్యభూమిలో స్వతస్సిద్ధంగా ఉంది. ఇది ఒక పార్టీ లేదా ప్రభుత్వం చట్టం చేయడంతో వచ్చింది కాదు. వసుధైక కుటుంబంగా తరతరాలుగా అన్ని సమూహాలను మమేకం చేసుకుని ప్రగతిశీలంగా ముందుకు సాగుతోంది. అలాంటి మనం ఇప్పుడు ధార్మిక భావోద్వేగాలను కేంద్రంగా చేసుకోని రాజకీయాలు నడప డం, పాలన చేయాలనుకోవడం నిస్సందేహంగా తిరోగమనమే..

## పెద్దూరులో కొలువైన రెక్కల రామక్క వనదేవత కు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కు తీర్చుకున్న భద్రాద్రి జిల్లా ఎస్పి




(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి. 21:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో శ్రీ రెక్కల రామక్క వనదేవత ను దర్శించుకున్న భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, టేకులపల్లి సీఐ సురేష్,ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఎస్పీరోహిత్ రాజు,మాట్లాడుతూ మూడు రోజులు గా జరుగుతున్న రెక్కల రామక్క జాతర కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇల్లందు డిఎస్పి చంద్రబాను టేకులపల్లి సిఐ సురేష్ ఆళ్లపల్లి ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కొమరం వారి వంశీయుల రెక్కల రామక్క జాతర కి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆళ్లపల్లి ప్రభుత్వ డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఏ సమస్య వచ్చినా మెడిసిన్ అందుబాటులో ఉంచి హాస్పటల్ సిబ్బంది ఆశా వర్కర్ల తో పర్యవేక్షిస్తున్నారని తెలియజేశారు గుడి దగ్గర క్రీడా పోటీలు పెట్టించి యువతను చెడు దారిలో నడవకుండా మంచి ఆలోచనతో రెక్కల రామక్క గుడి కమిటీ సభ్యులు పెద్దలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు విజయవంతం చేశారని అభినందించారు పోలీస్ వారికి సహకరించుకుంటూ ముందుకు పోవాలని తెలిపారు జాతర ముగిసే వరకు పోలీస్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి,హెచ్ సి కృష్ణమూర్తి,పీసీ ఉపేందర్,పోలీస్ సిబ్బంది,ఎడాప్టర్ రమాదేవి,హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు,కొమరం రాంబాబు,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంత రావు,కొమరం సత్యనారాయణ,కొమరం ముత్తేష్, కొమరం వెంకటేశ్వర్లు,పాయం నరసింహారావు,కొమరం బన్నీ,కొమరం రవి,కొమరం శంకర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గౌరారం ఎస్సై కర్ణాకర్ రెడ్డి



వర్గల్, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక): సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గౌరారం ఎస్సై కర్ణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్సై గౌరారంలో గ్రామస్తులతో మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరు కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు.ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దన్నారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హైల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## విధి నిర్వహణలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

### -జిల్లా సిపి సునీల్ దత్



తెలంగాణ పత్రిక ఖమ్మం/ కొనిజర్ల ఫిబ్రవరి 21 ఖమ్మం జిల్లా కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఇ లోకేశ్, అదేవిధంగా అనారోగ్యంతో మరణించినఏఆర్ కానిస్టేబుల్ ఐ.బాలరాజు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు పునః ప్రారంభం

### వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము జమ్మికుంట



హుజురాబాద్ ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)శుక్రవారం రోజున సీసీఐ పత్తి కొనుగోళ్ళు పునః ప్రారంభం ఐనందున జమ్మికుంట పరిధిలో గల ఉన్న సీసీఐ కి కేటాయించబడిన సీతారామ కాటన్ ఇండస్ట్రీస్ , సరిత కాటన్ ఇండస్ట్రీస్, రాజశ్రీ కాటన్ ఇండస్ట్రీస్ ( 03 ) జిన్నింగ్ మిల్లులను పరిశీలించిన జమ్మికుంట మార్కెట్ ఛైర్ పర్సన్ శ్రీమతి పుల్లూరి స్వప్న - సదానందం దీని అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ మీరు పండించిన పత్తిని ఆరబెట్టి, శుభ్రపరిచన పత్తి ని తీసుకవస్తే సీసీఐ వారు కోనుగోలు చేయుదురు. నీళ్లు చల్లిన పత్తిని సీసీఐ వారు కొనుగోలు చేయరు. కావున రైతు సోదరులు గమనించి పుచ్చు, కౌడి పత్తిని తీసుకరాకుండా మంచి పత్తిని తీసుక వచ్చి అధిక ధరలను పొందగలరని తెలిపినారు.మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, సీసీఐ సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది మరియు పత్తి వ్యాపారస్థులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి అండగా పానుగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం పరిధి లోని, పొనుగోడు గ్రామానికి చెందిన, సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, గుండె ధైర్యాన్నిచ్చి , 50 కేజీల బియ్యంతో పాటుగా, 5000 వేల రూపాయలు నగదును అందించి అండగా నిలిచిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్రె యాకయ్య, ఉపాధ్యక్షుడు నీల రమేష్, కోరే కుమారస్వామి, నలమాస శ్రీను, బొల్లికొండ సుధాకర్, ముదురు పురుషోత్తం, కోరే పోశాలు, కాలే శ్రీశైలం, కర్రె సాయిలు, శ్రీరాముల కొండయ్య, ఎండి. పాషా, మేరుగు యాకయ్య, కుండే మల్లయ్య, ఊర్లుగొండ అశోక్, కాలే వేణు, కర్రె మల్లేష్, మేడి బిక్షం, ఎండి. ఉస్మాన్, మేరుగు వెంకన్న, మేరుగు కనకయ్య, చెరుకు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బండారి ని కలిసిన

## సోనియా గాంధీ ఫేస్ 3 నూతన కార్యవర్గం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిసిన సోనియా గాంధీ ఫేస్ 3 నూతన కార్యవర్గం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నూతన అధ్యక్షులు నల్లోల కనకయ్య కార్యదర్శి మాదాసు చంద్రం కోశాధికారి చరక వెంకటేష్ ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్ సంయుక్త కార్యదర్శి వి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు వసతి గృహాల సందర్శన..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 21: జిల్లా పాలనాధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండల అధికారులైన స్పెషలాఫీసర్ జినుగు మరియన్న,తహసిల్దార్ కోనిచింతల రాజు, ఎంపీడీవో బాలరాజు శుక్రవారం మండల కేంద్రంలోని వసతి గృహాలను సందర్శించారు.విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సంబంధిత బాధ్యులకు తెలిపారు.వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని కోరారు.ముఖ్యం గా టెన్త్ లో 100% ఉత్తీర్ణత సాధించే చర్యలు చేపట్టాలని తెలిపారు.మోడల్ స్కూల్ లో ధనియాలు, మెంతులు,గోంగూర విత్తనాలను సిబ్బందితో కలిసి విత్తారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సుమలత, ఉపేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్దుర్తి కేజీబీవీ లో ఫిజిక్స్ గెస్ట్ టీచర్ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల :ప్రిన్సిపల్ ఫాతిమా బేగం వెల్లడి




వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి21 తెలంగాణ పత్రిక వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఫిజిక్స్ లెక్చరర్ పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ ఫాతిమా బేగం తెలిపారు. గెస్ట్ ఉపాధ్యాయుల నియామకంలో భాగంగా పూర్తి చేసిన పట్టభద్రులు, ఫిజిక్స్ బోధించడం కోసం ఒక సంవత్సరం అనుభవం కలిగిన అభ్యర్థులు ఈనెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఫాతిమా బేగం సూచించారు.

## నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన.-పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో, రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. త్రీ ఇంక్లైన్, లక్ష్మిదేవిపల్లి లో పలువురికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పాల్వంచ మండల అధ్యక్షులు నూకల రంగారావు, కేసుపాక ప్రసాద్, కుటుంబాలను పరమార్శించి వారికి తమ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో పాటుగా మాజీ జెడ్పి చైర్మన్ చంద్రశేఖర్, డీసీఎంఎస్ కొత్వాల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, యువజన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ , ఐ ఎన్ టి యు సి, ఉపాధ్యక్షులు రజాక్ మరియు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 21.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో. శ్రీ శ్రీ ముత్యాలమ్మ నా బీసీల, కట్ట మైసమ్మ బోనాల మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరైనారు. బొడ్రాయి నాభి శిలకు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారు.గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు.. వచ్చిన మండల నాయకులు భీమ్లా నాయక్ గరిస రవి బద్దం సంజీవరెడ్డి పలుసం సతీష్ గౌడ్ కసుల వెంకన్న చెరుకు శివయ్య గౌడ్ ను శాలువాతో సన్మానం చేసినారు. ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామ ప్రజలు చాలా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పినారు. ఈ పండుగ వేడుకల్లో మాజీ సర్పంచులు జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ దైవదినం. పొడిచెర్ల మల్లేశం, కోతల యాదయ్య, మైలారం అంజయ్య మంగళవారం వెంకటరెడ్డి గంగపురం సతీష్ గౌడ్ హరి శంకర్ గౌడ్ చిన్నంశెట్టి మధు గూడూరు శ్రీధర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం రాంబాబు, గంగపురం వెంకటేష్, సురవి సురేష్ ప్రవీణ్ బాలరాజు నరేష్ రాంబాబు శ్రీకాంత్ గిరిబాబు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కిన పది వసంతాలు పదేళ్ల ప్రస్థానంలో ఎన్నో అద్భుతాలు

**-10 ఏళ్ల చిరు ప్రయాణంలో 20 వెంచర్లు చేసిన గ్రేటర్ ఇన్ఫ్రా**
**- కస్టమర్ల ఆదరణ, మార్కెటింగ్ మిత్రుల అండదండలతో అగ్రగామి సంస్థగా గ్రేటర్ ఇన్ఫ్రా**
**- అట్టడుగు స్థాయి నుంచి అగ్రగామి సంస్థగా ఎదిగిన గ్రేటర్ ఇన్ఫ్రా**
**- నమ్మకానికి, భద్రతకు, భరోసా కు చిరునామా గ్రేటర్ ఇన్ఫ్రా**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక ) "నమ్మకా" నికి పెట్టింది పేరు గ్రేటర్ ఇన్ఫ్రా.. పెట్టిన పెట్టుబడికి "భద్రత'ను ఇస్తుంది గ్రేటర్ ఇన్ఫ్రా... సంస్థలో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లకు "భరోసా"నిస్తుంది గ్రేటర్ ఇన్ఫ్రా... నమ్మకం -భద్రత- భరోసా అనే మూడు పదాలతో ముందుకు సాగుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఓ సంచలనం సృష్టించిన గ్రేటర్ ఇన్ఫ్రా సంస్థ పది వసంతాలను పూర్తిచేసుకుని 11 వ వసంతంలో కి అడుగు పెడుతున్నది. సంస్థ ఎదుగుదలకు సహకరించిన కస్టమర్లకు, పది సంవత్సరాల కాలంలో తమతో పాటు కలిసి పనిచేసిన మార్కెటింగ్ అసోసియేట్స్ కు, ఛానల్ పార్టనర్స్ కు, ఇన్వెస్టర్లకు కృతజ్ఞతలు.

– పదేళ్లలో 20 వెంచర్లు

గ్రేటర్ ఇన్ఫ్రా ఆవిర్భవించి పదేళ్ల కాలమే అయినప్పటికీ అనతి కాలంలోనే గ్రేటర్ హైదరాబాదులో అగ్ర గ్రామ సంస్థగా ఎదిగి 20 వెంచర్లను పూర్తిచేసుకుని 21వ వెంచర్ ఇటీవలనే లాంచ్ చేసుకోవడం జరిగింది. 2015 మార్చి 8న ఆవిర్భవించిన గ్రేటర్ ఇన్ఫ్రా సయ్యద్ ఇమామ్ మేనే జింగ్ డైరెక్టర్ గా ఇమామ్ మిత్రులు ఎం నరసయ్య, సిహెచ్ వీరారెడ్డి ల భాగస్వామ్యంతో పురుడు పోసుకుంది. .యాదాద్రి సన్నిధిలో గ్రీన్ హిల్ ఫార్మ్స్ పేరుతో తన మొట్టమొదటి ప్రాజెక్టును ప్రారంభించింది. ఇక అక్కడి నుంచి తిరిగి వెనుకడుగు వేయకుండా ఇంతింతై వటుడింతైన సందంగా నగరం నలువైపుల తన ప్రాజెక్టులను విస్తరించింది . హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కు గుండెకాయ లాంటి వెస్ట్ ప్రాంతంలో గ్లోబల్ సిటీ పేరుతో ప్రారంభించిన రుద్రారం ముంబై హైవే వెంచర్ గ్రేటర్ ఇన్ఫ్రా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది.. వెస్ట్ హైదరాబాదులో ఓ సంచలనానికి నాంది పలికిన గ్రేటర్ ఇన్ఫ్రా అతి తక్కువ సమయంలోనే తన వ్యాపారాన్ని విస్తరించింది. ఈస్ట్ హైదరాబాద్ వైపు రాంపల్లి లో ఫామ్ మేడోస్ పేరుతో హెచ్ఎండిఏ లేఔట్ ను చేసి అద్భుత విజయాలకు వేదిక అయింది... విజయ పరంపర కొనసాగిస్తున్న గ్రేటర్ ఇన్ఫ్రా సంస్థ వరంగల్ హైవేలో ఎస్వీ హైవే సిటీ ప్రారంభించి అనంతరం ట్రూ ఫైడ్, గ్లోబల్ సిటీ టు, త్రీ, ఫోర్ వెంచర్లను పూర్తిచేసుకుని గ్లోబల్ సిటీ వి కు శ్రీకారం చుట్టింది. వీటితోపాటు కొంపెల్లి కౌంటి,1,2,3, రాంపల్లి కౌంటి, కీసర కౌంటి, ఆర్ ఆర్ ఆర్ , హైవే సిటీ , గ్లోబల్ విల్లజ్ వంటి ప్రతిష్టాత్మక వెంచర్లను కస్టమర్లకు అందించడం జరిగింది.. మొత్తం ఈ పదేళ్ల కాలంలో 20 వెంచర్లు పూర్తిచేసి 21వ వెంచర్ గ్లోబల్ సిటీ సిక్స్ వెంచర్ రుద్రారం లో ప్రారంభించి కేవలం 45 రోజుల్లో 22 ఎకరాల మెగా వెంచర్ను పూర్తి చేయడం జరిగింది. ఇంత అద్భుత విజయం సాధించడానికి కస్టమర్ల ప్రోత్సాహం వారి అందిస్తున్న సహకారంతోపాటు గ్రేటర్ ఇన్ఫ్రాలో పనిచేసే ప్రతి మార్కెటింగ్ పర్సన్, ఛానల్ పార్టనర్స్, ఇన్వెస్టర్ల కృషి పట్టుదల మూలంగానే సాధ్యమైందని విశ్వసిస్తున్నాం.. భావిస్తున్నాం.

–అద్భుత విజయాల సృష్టికర్త సయ్యద్ ఇమామ్

ఇమామ్ అంటే ఒక వైబ్రేషన్.. ఇమామ్ అంటే ఒక వెలుగు.. ఇమామ్ అంటే ఒక అద్భుతం... ఇమామ్ అంటే ఒక సక్సెస్... ఇమామ్ అంటే ఒక దిక్సూచి.. ఇమామ్ అంటే స్ఫూర్తి.. హిమామ్ అంటే ఆదర్శం.... ఇమామ్ అంటే చేయూత... ఇమామ్ అంటే సేవ... ఇమామ్ అంటే అండ.. ఇమామ్ అంటే ఆప్యాయత.. ఇమామ్ అంటే భద్రత... ఇమామ్ అంటే భరోసా... ఆయనే గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ వ్యవస్థాపక చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్. ఒక మారుమూలకు గ్రామం నుంచి అతి సామాన్య కుటుంబ నేపథ్యంతో ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ హైదరాబాదు నగరంలో అడుగు పెట్టారు సయ్యద్ ఇమామ్ . సయ్యద్ ఇమామ్ అనతి కాలంలోనే వందలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగడం సంతోషకరం. డిప్లమో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టాలను పొందిన ఇమామ్1996 నుంచి 2002 వరకు ఓ ప్రైవేట్ కంపెనీలో మేనేజర్ స్థాయి వరకు ఉద్యోగం చేసి అనంతరం హెూటల్ వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత 2005 నుంచి రియల్ ఎస్టేట్ అనే కొత్త వ్యాపారానికి శ్రీకారం చుట్టడానికి నాంది పలికారు. శ్రీ మిత్ర సంస్థలో కస్టమర్ గా ప్లాటు కొనుగోలు చేసి అనంతరం మార్కెటింగ్ అసోసియేట్ గా మారి తక్కువ సమయంలోనే రికార్డు సృష్టించారు. సయ్యద్ ఇమామ్ 2015వరకు హైదరాబాద్ నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల లో తన ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదిగి వందలాది కస్టమర్లను, మార్కెటింగ్ మిత్రులను తన మిత్ర బృందంలో చేర్చుకున్నారు. 2015 కంపెనీ ప్రారంభం నాటి నుంచి నేటి వరకు ఇక ఇమామ్ విజయ యాత్ర కొనసాగుతూనే తాను పట్టిందల్లా బంగారం అవుతూ పదిమందికి ఉపాధి కల్పిస్తూ తాను ఉన్నత స్థాయికి చేరుకున్నాడు.

– అభాగ్యులకు అండగా–

సయ్యద్ ఇమామ్ తాను వచ్చిన నేపథ్యాన్ని మరవక ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ అభాగ్యులకు అండగా ఉంటున్నారు. స్వర్గీయ తన తండ్రి మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ పేరా విద్య.. వైద్యం తదితర అంశాలలో సేవలందిస్తూ తన సంపాదనలో కొంత భాగాన్ని కేటాయిస్తున్నారు. కరోనా సమయంలో తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు అండగా ఉ ఒడటమే కాకుండా హైదరాబాద్, ఖమ్మం తదితర ప్రాంతాలలో సేవలందించారు. రంజాన్ మాసంలో రంజాన్ కిట్లను అందించడం, వరదల సమయంలో బాధితులకు అండగా ఉండటం, పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందించడం, పేద బాలికల వివాహాలకు సాయం అందించడం వంటి సేవా కార్యక్రమాలను చేస్తూ సేవా రంగంలోనూ తనకంటూ ఓ



పాత్రను సయ్యద్ ఇమామ్ పోషిస్తున్నారు.

-గ్రేటర్ ఇన్ఫ్రా ను గ్రేట్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం

రియల్ ఎస్టేట్ రంగం అంటేనే భయపడే ప్రస్తుత సమయంలో గ్రేటర్ ఇన్ఫ్రాను గ్రేట్ గా తీర్చిదిద్ది సమస్యలు లేని, అప్రిషియేషన్ వచ్చే వెంచర్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం. గ్రేటర్ ఇన్ఫ్రా కంపెనీలో ప్లాటు కొనుగోలు చేస్తే నిర్భయంగా, ధైర్యంగా ఉండవచ్చుననే నమ్మకాన్ని కలిగించడమే తమ లక్ష్యం. వివాదాలు లేని, లీగల్ గా 100% కరెక్ట్ గా ఉన్న వెంచర్లను చేస్తూ మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటను వేసే విధంగా కస్టమర్లకు నమ్మకమైన ప్రాజెక్టును అందిస్తూ మీ ఆదర అభిమానాలను పొందే సంస్థగా తీర్చిదిద్దడమే తమ ముందున్న గురుతర బాధ్యతని తెలియజేస్తున్నాం... మీరు ఇస్తున్న ఆధరాభిమానాలు మునుముందు కూడా ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం...

10 వసంతాల కాలం పాటు తమతోపాటు కలిసి పనిచేసిన మార్కెటింగ్ అసోసియేట్స్ అందరూ మునుముందు కూడా అడుగులో అడుగు వేసి మాతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నాం సంస్థ ఎదుగుదల తో పాటు మీ ఆర్థిక అభివృద్ధికి గ్రేటర్ ఇన్ఫ్రాను వేదికగా సద్వినియోగం చేసుకుంటారని మనస్ఫూర్తిగా వేడుకుంటూ సెలవు.

–ఎం నరసయ్య
గ్రేటర్ ఇన్ఫ్రా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

## జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 21( తెలంగాణ పత్రిక ) జలమండలి ప్రధాన కార్యాలయం లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పరిష్కారించవలసిన డ్రైనేజీ వ్యవస్థ వాటర్ వర్క్ పలు సమస్యలపై చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల కొరకై నిధుల మంజూరి గూర్చి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, భైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతరకు రావాలని జగిత్యాల కలెక్టర్కు ఆహ్వానం



సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక)ఫిబ్రవరి 21జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 24 నుండి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను కలిసి జాతర ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవాలయ క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అనుష, జూనియర్ అసిస్టెంట్ రజినీకాంత్ లు పాల్గొన్నారు.

## కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు మంత్రికి పిసిసి అధ్యక్షులకు ఆహ్వానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక ) శివరాత్రి సందర్భంగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వారి నివాసంలో కలిసి ఆహ్వానించారు. మంత్రి, పిసిసి అధ్యక్షులను కలిసిన వారిలో కీసర గుట్ట చైర్మన్ తాటకం నారాయణ శర్మ, టెంపుల్ డైరెక్టర్లు ఉన్నారు.

## మిషన్ భగీరథ నీటి సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్.



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 18005994 007 టోల్ ఫ్రీ నంబర్ను అందుబాటు లోకి తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన కాల్ సెంటర్ హైదరాబాద్ మిషన్ భగీరథ హెడ్ ఆఫీసులో ఈ టోల్ ఫ్రీ నంబర్ 24/7 పనిచేస్తుంది. ఫిర్యాదు స్వీకరించిన 24 గంటల్లో సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులున్నా ఈ నెంబర్కు కాల్ చేయండి.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టీజీ ఎస్ఎస్సిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 21)జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలం రేజింతల్ గ్రామంలోని శ్రీ సిద్ధివినాయక మనిదిరంలో ఈ రోజు జరిగిన న్యాల్ కల్ మండలం హుమ్నాపూర్ గ్రామం మాజీ ఎంపీటీసీ బీరదార్ చంద్రన్న కుమారుని వివాహానికి టీజీఎస్సీడీసీ మాజీ చెర్మెన్ వై నరోత్తం హాజరు అయి నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వేడుకల్లో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి అశోక్ పాటిల్ యం డి మారుఫ్ చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు



## మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధం ( నార్కోటిక్ డ్రగ్స్ )పై సంబంధిత అధికారులతొ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టలని అన్నారు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు



నిర్వహించాలన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇక ముందు జరిగే యాంటి నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారుచేసి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డి సి ఆర్ బీ డిఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, డిఇఓ వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది


**- అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఒరగబెట్టిందేమీ లేదు - రానున్నది బీజేపీ ప్రభంజనమే..!- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి- కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**

వెల్దుర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21, (తెలంగాణ పత్రిక): ప్రజల్లో కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత ఉందనీ, ఈ రాష్ట్రం కేసీఆర్ పాలనలో అప్పుల ఊబిలో కురుకు పోయిందని కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్, బిఆర్ఎస్ లపై దుయ్యబట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షతన ఓటర్ల సమావేశం జరుగగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఈ నెల 27 జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణ దిశ నిర్దేశం తెలుపు తుందన్నారు. ఆరు గ్యారెంటీలు, అబద్ధపు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ విషయం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగులకు జీతాలు, ఐదు డియేలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. ధనిక రాష్ట్రం అని చెప్పుకొనే మన రాష్ట్రాన్ని అప్పులరాష్ట్రణగా చేసింది బిఆర్ఎస్ అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పిన కేసీఆర్ వారి కుటుంబమే బంగారు కుటుంబమైందన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మారిందు కానీ పరిపాలన తీరు మారలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రకటనలో ఫ్రంట్ పేజీలో ఉన్నాయి, కానీ అమలులో వెంకంకంజ అన్నారు. దేశంలో ఎక్కడ డబల్ ఇంజన్ సర్కార్ ఉందో అక్కడ అభివృద్ధి వేగంగా కొనసాగు తుందని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో కరెంటు బిల్లులు చెల్లించలేని దశలో కాంగ్రెస్ ఉందనీ ఎద్దేవా చేశారు. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలంటే బీజేపీ రావాలన్నారు. శాసన మండలి ఎన్నికల అనంతరం బీజేపీ ఉద్యమ బాట పడ్తుందనీ తెలిపారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్తులతో



పోటీపడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారంలో కనిపించడం లేదన్నారు. ప్రచారంకు వెళ్తున్న మాకు గెలుపు తత్యంఅని అర్థమైందన్నారు. మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్ దాస్ రాధామల్లేష్ గౌడ్, మురళీధర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బెండవీణ, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'రామచంద్ర మిషన్' వారి అధ్వర్యంలో "ధ్యానోత్సవం"-ధ్యానంతో మానసిక ప్రశాంతత...బండిరాజుల శంకర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21: శ్రీ రామకృష్ణ విద్యాలయం, అలేరు లో ఈ నెల 22, 23 (శనివారం,ఆదివారం) తేదీలలో రెండు రోజులు 'రామచంద్ర మిషన్' వారి అధ్వర్యంలో "ధ్యానోత్సవం" ఉచితంగా ధ్యానం నిర్వహించ పడుతుందని ఎస్ ఆర్ కె వి ప్రధానచార్యులు బండి రాజుల శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితులలో ఈ హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని,మానసిక ప్రశాంతతను కల్గిస్తుందని వారు తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ధ్యానం చేయొచ్చని, ఈ సదా అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కర్టసి డే శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్



నర్సంపేట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) నర్సంపేట డిపో బస్టాండ్ ఆవరణలో కర్టసి డే (మర్యాదపూర్వకమైన )రోజు సందర్బంగా ప్రయానికులకు గులాబీ పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ అనంతరం డిపో యందు గేట్ మీటింగ్ కార్యక్రమంలో ఉద్యోగులకు పలు సూచనలు చేసారు ముఖ్యంగా బస్సులో ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉంటూ చిరునవ్వు తో పలకరించే విదంగా డ్యూటీ చేయాలనీ కోరారు. బస్సులో ప్రయాణికులకు డిపో సిబ్బంది తేజశ్విని, ఉమాదేవి, రాంబాబు, నరేందర్ తో కలిసి గులాబీ పుష్పాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరు.

**- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి21(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరైయ్యారు. ఎనగుర్తి గ్రామ ముదిరాజ్ కులస్తులు ఛైర్మెన్ నీ సన్మానించారు. పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం లో వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధిలో ముం దుకు సాగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషా లతో జీవించాలని అమ్మవారి చూపులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని అమ్మవారికి మొక్కులు, చెల్లింకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ కైలాసం, చింతల కృష్ణ, పంజాల శ్రీను, ముదిరాజ్ కుల పెద్దలు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు

# తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

**పీఓలు, ఏపీఓ, ల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉ ంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్



విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. రాజ్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, పర్యవేక్షకులు సలీమ్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

## మాత శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు

**తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్ధం ఉజ్వల్ రెడ్డి**



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 21)జహీరాబాద్ టౌన్ నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాత శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రి నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్ధం ఉ జ్వల్ రెడ్డి పరిశీలించారు ఇదిలా ఉండగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీధర్ కిరణ్మాయి గారు వారిని మాత శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరుకు కృషి చెయ్యాలని కోరగా వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి వర్యులు 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు చేశారు దీంతో స్థానిక వైద్యులు హర్షవ్యక్తం చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా ఉజ్వల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## శివ శక్తీ అనే మతతత్వ సంస్థని వీడిన జ్యోతి పండాల్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 21) ఈ రోజు శివ శక్తి అనే కుల మతాలను రెచ్చగొట్టే మతతత్వ సంస్థకు నాకు ఎలాంటి సంబంధం లేదు అని అధికారికంగా ఆ సంస్థ మహిళా అధ్యక్షురాలు జ్యోతి పండాల్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు నేను కులమతాలకంటే మానవత్వం గొప్పదని నమ్ముతాను నేను మానవత్వంతో పది మందికి కూడా అన్నం పెట్టనివ్వని ఈ మతతత్వ సంస్థలు గానీ ఈ పదవులు గానీ నాకు చాలా చాలా తుచ్ఛమైనవి మరియు ఇలాంటి సంస్థకి పని చేయలేను కాబట్టి ఆ సంస్థకు నేను ఈ రోజు నుండి పని చేయకూడదు అని నిర్ణయించుకున్నాను కావున ఆ సంస్థని వీడుతున్నాను. ఇంతగా దిగజారి పని చేస్తున్న సంస్థకు మరియు ఇక్కడ జహీరాబాద్ లో పని చేస్తున్న వ్యక్తులతో పని చేయాల్సిన అవసరం నాకు ఎంత గాను లేదు. నా తల్లి నాకు సంస్కారం మరియు దేవుడి పైన భక్తి నేర్పారు కావున నేను దర్గాకి వెళ్ళినప్పుడు భక్తితో చాదర్ నీ దేవుడికి సమర్పించడం జరిగింది కానీ శివ శక్తి వాళ్ళు దర్గాకి వెళ్ళితే వెళ్ళు కానీ చాదర్ని ఎందుకు సమర్పించావు అని ప్రశ్నించడం వారి మత పిచ్చి,

మూర?త్వపు ధోరణి మరియు వారి సంస్కారం ఎంటో చాలా చాలా స్పష్టంగా అర్థ మవుతుంది మరియువిడ్డూరంగా అనిపిస్తుంది నేను ప్రజలకి సేవ చేయడంలో నన్ను ఎవ్వరు కూడా ఆపలేరు అని మీడియా ముఖంగా చాలా చాలా స్పష్టం చేస్తున్నాను. ముందు నేను చేసే పనిలో ఇలా కుల మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేస్తే పోలీసు కంప్లైంట్ ఇవ్వబడును అని స్పష్టం చేస్తున్నాను

## అత్యాచారా నిందితులను కఠినంగా శిక్షించాలి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 21)సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలో చిన్నారిపై అత్యాచారం చేసినవారినికఠినంగా శిక్షించాలి. చిన్నారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి. నేడుభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలోఅత్యాచారం గురైనటువంటి చిన్నారిని సఖి సెంటర్లో సిపిఐ జిల్లా బృందం. పరామర్శించడం జరిగింది. అనంతరం జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎండి మహబూబ్ ఖాన్, వినోద లు మాట్లాడుతూ 8 సంవత్సరాల పసికందుపై నిర్దాక్షిణ్యంగా అత్యాచారానికి పాల్పడినటువంటి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని జిల్లా కేంద్ర హాస్పిటల్స్ సూపర్డెంట్ అనిల్ కుమార్ గారిని భరోసా సెంటర్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులను గారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఆడుకుంటున్నటువంటి చిన్నారిని చాక్లెట్ ఇప్పిస్తామని ముండ్ల పొదల్లోకి తీసుకెళ్లి తాగిన మైకంలో అత్యాచారానికి పాల్పడ్డారు. చిన్నారి కేకలు వేయడంతో ఇరిగు పొరుగువారు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. గౌస్ పాషా నజ్మాబేగం దంపతులకు చెందిన ఏకైక కూతురిపై పాశవికంగా అత్యాచారం చేయడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. వెంటనే అత్యాచారానికి





పాల్పడినటువంటి వారిని గతంలో ప్రియాంక రెడ్డి అత్యాచారం చేసి హత్య చేసినటువంటి నిందితులకు ఏ విధంగా అయితే ఎన్కౌంటర్ చేశారో అదేవిధంగాచిన్నారిపై అత్యాచారానికి పాల్పడినటువంటి నిందితులను కూడా ఎన్కౌంటర్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంగారెడ్డి జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది లేనియెడల పార్టీ మహిళా సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు అనురాధ, కాశీనాథ్,నాయకులు పూలమ్మ, బిపాషా, చిన్నారి కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన మొక్కజొన్న రైతులు..

**- రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..-బాండ్ మొక్కజొన్న రైతులను పేరుతో దగా చేసిన కంపెనీల డీలర్లు..**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21:కార్పొరేట్ కంపెనీల డీలర్ల చేత దారుణంగా మోసపోయిన మొక్కజొన్న రైతులను కాడాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ములుగు జిల్లా జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ ని కోరినారు. శుక్రవారం నర్సింహా మూర్తి రైతులతో పాటు కలిశారు. సింజెంట, హై టెక్, మోన్ సెంట వంటి మొక్కజొన్న విత్తనాలు వేసి వెంకటాపురం, వాజేడు, మండలాల రైతులు నష్టపోయారని తెలిపారు. బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలను అడ్డుపెట్టుకొని కొంతమంది దళారుల అవతారం ఎత్తి రైతులను దగా చేస్తున్నారని అన్నారు. విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలను అనుమతులు లేకుండా గత కొన్నేళ్లుగా మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని వివరించారు. సింజెంట మొక్కజొన్న 4000 ఎకరాలు, హై టెక్ మొక్కజొన్న ఐదు వేల ఎకరాలు, మొన్సెంట్ వెయ్యి ఎకరాల్లో రైతుల చేత వ్యవసాయం చేపిస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాట చెప్పి కంపెనీ తో ఆర్గనైజర్లు ఒప్పందం చేసుకొని రైతులకు రావలసిన ప్రయోజనాలను ఆర్గనైజర్లు తన్నుకు పోతున్నారని అన్నారు. సింజెంట మొక్కజొన్న విత్తనం ఎకరానికి మూడు టన్నులు వస్తుందని, హై టెక్ మొక్కజొన్న నాలుగు టన్నులు వస్తుందని, టన్నుకు ఇరవై ఎనిమిది వేలు ధర ఇస్తామని నమ్మబలికి నట్లు వివరించారు. పంట చేతికి వచ్చే సమయానికి మొక్కజొన్న కండెలు తప్ప గింజ ఎక్కలేదని, దిగుబడి ఎకరానికి ఒక టన్ను మాత్రమే వచ్చినట్లు రైతులు కలెక్టర్ ముందు వాపోయారని తెలిపారు. దిగుబడి తగ్గి నష్టపోయామని కంపెనీ ల ఆర్గనైజర్లను అడిగితె మొఖం చేటేస్తున్నారని అన్నారు. నష్టపరిహారం ఇవ్వం పొమ్మని అంటున్నారని కలెక్టర్ కు తమ సమస్య ను వివరించినట్లు ఆయన తెలిపారు. సింజెంట, హై టెక్, మొన్సెంట మొక్కజొన్న పంటలు వేసి దిగుబడి రాక నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కలెక్టర్ ని కోరినారు. కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ కంపెనీ ఆర్గనైజర్లు, రైతులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుసు కొని రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు..

## కల్తీ ఆహార ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రెస్టారెంట్లు షాపులపై తనిఖీలు నిర్వహించాలి

**ఫుడ్ సేఫ్టీ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 21:హెూటల్లు, రెస్టారెంట్లు, మాల్స్, చిన్న చిన్న బడ్డీ కోట్లు తదితర ప్రదేశాలలో కల్తీ ఆహార పదార్థాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శు క్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చికెన్ విషయంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగా పనిచేయాలని అన్నారు.ఎక్కడైనా రెస్టారెంట్లు, హెూటల్లు బడ్డీ కోట్లు, తోపుడు బండ్లు వారు వాడిన నూనెలను తిరిగి వాడడం ,అలాగే కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలను వాడటం వంటివి చేయకుండా తరచూ దాడులు నిర్వహించాలని, ఎవరైనా అలాంటి వాటికి పాల్పడితే సీజ్ చేయడమే కాకుండా, కేసులు నమోదు చేయాలని చెప్పారు. ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ జోనల్ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ ఇప్పటివరకు అభద్రత ఆహార పదార్థాలను వినియోగించినందుకుగాను నల్గొండ జిల్లాలో 16 కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.జిల్లాలో కేజీబీవీలు, అంగన్వాడీలు జిజిహెచ్ తదితర సంస్థల్లో పెద్ద ఎత్తున విద్యార్థులకు, పేషెంట్లకు భోజనం సరఫరా చేస్తున్నారని అప్పుడప్పుడు వీటన్నిటిని తనిఖీ చేయాలని, అలాగే హాస్టల్లు ఇతర భోజనం సరఫరా చేసే అన్ని చోట్ల తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు .ఇకపై తరచు ఫుడ్ సేఫ్టీ మీటింగ్ లు నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఎవరైనా కల్తీ ఆహార సరుకులు , ఆహారాన్ని అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలలో అలాంటి వస్తువులు వాడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, మరొకరు అలాంటి వాటికి పాల్పడకుండా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ఆమె ఆదేశించారు.జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, డిఈఓ బిక్షపతి, ఎస్బి డీఎస్పీ రమేష్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




## అనుమతుల్లేని రెడిమిక్స్ కంపెనీలపై సిపిఐ పార్టీ పోరాటం

## రెడిమిక్స్ కంపెనీలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**.సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్ర గిరి, మండల కార్యదర్శి యాదగిరి**

తెలంగాణ పత్రిక/రంగారెడ్డి జిల్లా బ్యూరో :రంగారెడ్డి జిల్లా, కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్ పక్కన ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న రెడిమిక్స్ కంపెనీలపై సిపిఐ పార్టీ తక్షణ చర్యలు కోరుతోంది.సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్య గిరి, మండల కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న జిల్లా కలెక్టర్ కి అధికారిక వినతిపత్రం అందజేయడం జరిగింది.వినతిపత్రం అనంతరం, వారం పది రోజులకు స్థానిక ఎమ్మార్వో తమ సిబ్బందిని పంపించి రెడిమిక్స్ కంపెనీలను ఫిల్ చేయించినప్పటికీ, యజమాన్యం ప్రభుత్వ అధికారులకు తెలియకుండా, గుట్టు తప్పుడు కాకుండా, కాలుష్యంతో కూడుకున్న కంపెనీలను యధావిధిగా నడిపిస్తున్నారు. మళ్లీ స్థానిక ఎమ్మార్వో కు సిపిఐ పార్టీ పక్షాన ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై సత్వర చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోంది. యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు



చేపట్టాలి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న కంపెనీలను వెంటనే నిలిపివేయాలి.పోరాటం కొనసాగింపు: ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# నేడు ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో ఉంది దానికి పెట్టుబడిదారీ వ్యవస్థే కారణం

## - దీనికి పరిష్కారం కమ్యూనిస్టు ప్రణాలికనే రెడ్ బుక్ డే సందర్భంగా నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన సభలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



నర్సంపేట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) కమ్యూనిస్టు ప్రణాలిక 1848 ఫిబ్రవరి 21 రోజున విడుదల రోజు ను ప్రపంచ వ్యాప్తంగా నేడు రెడ్ బుక్ డే గా నిర్వహిస్తున్న సందర్భంగా యంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కార్యాలయంలో ఓంకార్ భవన్ లో డివిజన్ కార్యదర్శి ఎండి.రాజ సాహెబ్ అధ్యక్షతన స్టడీ సర్కిల్ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ నేడు సామ్రాజ్య వాదం, పెట్టుబడి దారీ విధానం పెద్ద సంక్షోభం లో కొట్టుమిట్టాడుతున్న తీరు నేడు అమెరికా అనుసరిస్తున్న విధానం ద్వారా బట్టబయలు అవుతుంది అని, కార్పోరేట్ ఆర్ధిక విదానాలు అనుసరించిన శ్రీలంక లో ఆర్ధిక సంక్షోభం ఏర్పడి నేడు అక్కడ వామపక్ష ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, అనేక పెట్టుబడి దారీ దేశాలు ఋణగ్రస్త దేశాలుగా మారుతున్న తీరు, ఇండియా లో కూడా పైకి బిజెపి నరేంద్ర మోదీ కనిపిస్తున్న వెనుకాల కార్పోరేట్ అధిపతులు శాసిస్తున్న తీరు 78 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనంతగా నేడు ఇండియా అప్పుల ఊబిలోకి కూరుకుపోయిన విధానం పరిశీలిస్తే కమ్యూనిస్టు ప్రణిళిక లో చెప్పినట్లు ప్రపంచంలో పెట్టుబడి దారీ వ్యవస్థ అంతిమ దశలో ఉన్నది అని రానున్నది సోషలిస్టు విప్లవ వ్యవస్థే అని చరిత్ర ఋజువు కనిపిస్తుంది అని చీటికి మాటికి రంకెలు వేసే అమెరికా ద్వంద్వ విధానాలు ప్రపంచ మానవాళి మనుగడకు పెను ముప్పు అని అమెరికా నుంచి భారతీయ విద్యార్థులను పాశవికంగా బేడీలు వేసి తరలిస్తున్న మోదీ అమెరికా వెళ్లి వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దూకుడు తగ్గక పోవడం భారత దేశ ఆత్మగౌరవం, స్వావలంబన కు పెద్ద దెబ్బ కార్పోరేట్ లకు గులాం గిరీ చేస్తున్న భారత పాలకుల చాతగాని విధానం స్పష్టం చేస్తుంది అని అన్నారు. కామ్రేడ్ మార్క్స్ చెప్పినట్లుగా భారత దేశంలో ఉన్న పరిస్థితుల్ని అధ్యనం చేయడంలో ఆచరించటం లో కమ్యూనిస్టు పార్టీ లు వెనుక బడ్డ విధానం గుర్తించాలని దేశంలో ఉన్న కుల,మత సమస్యలను బిజెపి ఉపయోగించి ఫాసిస్టు మనువాద పాలనకు తగిన చట్టబద్దత ను సృష్టించాలని చూస్తుంది అని, అయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపోందించిన రాజ్యాంగ విధ్వంసం నకు పూనుకోవడం జరుగుతున్న తీరు గమనించి కమ్యూనిస్టు లు అంబేద్కర్ వాదులు ఏకం కావాలి అని యంసిపిఐ(యు) పిలుపునిచ్చి కలిసి వస్తున్న వారితో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తో ముందుకు వెలుతున్న ది అని మార్క్సిజం శాస్త్రీయ సిద్దాంతం తప్ప పిడివాద సిద్దాంతం కాదని దేశంలో ఉన్న కుల సమస్యను అవగాహన చేసుకొని కమ్యూనిస్టు లు దేశం లో తగిన కార్యాచరణ ను కమ్యూనిస్టు ప్రణాళిక వెలుగులో ఆచరించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నిబందనావలి పై స్టడీ సర్కిల్ జరిగింది. ఈ కార్యక్రమం లో యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ములుగు జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, వరంగల్ జిల్లా సహయ కార్యదర్శి నర్రా ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు బాపురావు,వంగల రాగసుద, నాగెల్లి కొమురయ్య మండల కార్యదర్శులు సింగతి.మల్లికార్జున్. కలకోట్ల యాదగిరి. గాజుల వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): ఈనెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ నియోజకవర్గం మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ ఏర్పాట్లపై ఆయా జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరె న్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈనెల 25వ తేదీలోగా ఓటర్లకు పోలింగ్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌలభ్యం కోసం త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర కనీస వసతులను కల్పించాలని అన్నారు. జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు పాటించాల్సిన నియమాలు వివరాలు ఏర్పాటు చేయాలని, ఓటింగ్ వివరాలను సమయానికి ఎప్పటికప్పుడు రిపోర్టు రూపంలో అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ స్లిప్పులు పంపిణి ఈనెల 25 వరకు పూర్తి చేస్తామని అన్నారు. సిబ్బందికి మొదటి విడత శిక్షణ నిర్వహించామని, రెండో విడత శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్,డిఆర్ఓ నాగరాజమ్మ , ఆర్డీవోలు సదానందం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.


# తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21 వేసవికాలం సమీపిస్తున్నందున అన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆలేరు మండల కమిటీ డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున అధ్యక్షులు చౌడబోయిన కనకయ్య మండల కార్యదర్శి అధ్యక్షత సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూఆలేరు మండలంలో అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ వాటర్ ఎండాకాలం అవుతుంది వాటర్ రావడం లేదు తక్షణమే అధికారులు తాగునీరుపైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేశారు.మేజర్ గ్రామాలలో వాటర్ రాకపోవడం వల్ల కొలనుపాక గ్రామాల వాటర్ అందుబాటులో ఉండాలని అదేవిధంగా ట్యాంకర్ల ద్వారా వాటర్ అందియాలని సిపిఐ పార్టీ అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే ఆలేరు ప్రైవేటు వాటర్ ప్లాంట్ లు వాటర్ ను పరిశీలన చేయాలని కొన్ని ప్లాంట్ల ద్వారా వాటరు రకరకాలుగా వస్తుందని ప్రజలు చెప్తా ఉ న్నారు ఏ ప్లాంట్ దగ్గరైతే వాటరు కల్తీ వస్తే దాంట్లో పైన ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో సిపిఐ కొలనుపాక గ్రామ శాఖ కార్యదర్శి పున్నబోయిన రవి అదేవిధంగా సివిల్ సప్లై జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్టిపి కేంద్రాన్ని పరిశీలించి న మున్సిపల్ కమిషనర్



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి21(తెలంగాణ పత్రిక):దుబ్బాక పట్టణ శివారులో నూతనంగా రూపాయలు 73 లక్షలతో నిర్మించి, ప్రారంభించిన ఎఫ్ఎస్టిపి కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే మానవ ఘన వ్యర్థాలను శుద్ధిచేసి, ఎరువుగా మార్చి, వాటిని ఉపయోగించుకునేందుకే మున్సిపల్ లో ఎఫ్ఎస్టిపి (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్) మానవ ఘన వ్యర్థాల శుద్ధికరణ కేంద్రం) ను ప్రారంభించా మన్నారు.కేంద్రంలోని శుద్ధికరణ యంత్రాల పనితీరు, ఎరువుల తయారీ నిర్వహణను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.నివాస గృహాలలోని, సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించిన మానవ విసర్జితాలను ఊరి చివరన, చెరువుల చివరన ఎక్కడ పడితే అక్కడ పడేస్తుండడంతో పర్యావరణానికి తీవ్ర హాని కలగడం ఆప్రాంతాలు తీవ్ర దుర్వాసనతో, నిండిపోతున్నాయన్నారు.ఈ సమస్య లేకుండా చేసేందుకు మానవ ఘన వ్యర్థాలను ట్యాంకుల ద్వారా తీసుకువచ్చి, ఎఫ్ఎస్టిపి కేంద్రంలో ఎరువులుగా మార్చే ప్రక్రియను చేపడుతున్నామన్నారు. ఈ ఎరువులను మొక్కల పెంపకానికి, పంట పొలాల్లో వ్యవసాయ ఉత్పత్తుల అధిక దిగుబడి పెంచేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు.దుబ్బాక, చుట్టుపక్కల ప్రాంతాలలో సేకరించిన ఘన వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ యజమానులు వారి వాహనాల్లో ఎఫ్ఎస్టిపి కేంద్రానికే తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పిస్తామన్నారు.అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించి, మొక్కలకు నీరు పోసి నర్సరీలో పూర్తిగా ఎండిపోయిన మొక్కలను తొలగించాలని, మొక్కలు ఎండి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు నరేందర్ రెడ్డిని గెలిపించాలి



చొప్పదండి,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 21. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గడమల్ల గంగారం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆర్నకొండ గ్రామంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఉట్కూరి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి పోలింగ్ స్లిప్పులు అందించారు. ఈ కార్యక్రమంలో మచ్చ రమేష్. చిలుముల స్వప్న.గడ్డం తిరుపతిరెడ్డి . సోమిడి శ్రీనివాస్. ఎల్లల సంతోష్ రెడ్డి. దొంత శ్రీధర్.గర్శకుర్తి సునీత. పిట్ట పరశురాం. బూస అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జాతర



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు దేవాలయము ఆవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణానికి ఏర్పాటు చేశారు ఉదయం వేళ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణం జరిపించారు ఈ ఉత్సవాలకు హాజరు అయిన భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక.. రక రకాల వంటకాలను నోరూరించే విధంగా తయారుచేసి ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఆధునిక సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. నేటి యువత జంక్ ఫుడ్ లతో పోషకాలు ఉన్న వంటకాలను,సాంప్రదాయ వంటకాలను, మర్చిపోతున్న తరుణంలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ రేఖ గణేష్ గుప్తా , మాజీ ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మండల పార్టీ ప్రెసిడెంట్, కాలేజ్ ప్రిన్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుండి మదీనా కు నూతన విమానయాన సర్వీసుల ప్రారంభం




రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక..హైదరాబాద్ (శంషాబాద్) రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం నాడు ఇండిగో ఎయిర్లైన్స్ శంషాబాద్ నుండి మదీనాకు కొత్త విమాన సేవలను ప్రారంభించింది. తొలి విమానం ఆనంద ఉత్సవాల మధ్య సీనియర్ అధికారుల సమక్షంలో బయలుదేరి వెళ్ళింది. ఈ సేవలు ప్రతి సోమవారం,గురువారం, శనివారం,అందుబాటులో ఉంటుందని, ప్రయాణ సమయం సుమారు 5 గంటల 47 నిమిషాలు పడుతుందని తెలియజేశారు.ఈ కొత్త సేవతో అంతర్జాతీయ కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్ సీఈవో ప్రదీప్ ఫణికర్ మాట్లాడుతూ మదినాకు ఇండిగో తొలి విమానాన్ని స్వాగతించడం ఎంతో సంతోషకరమైనటువంటి విషయం అని తెలిపారు. ఈ క్రొత్త మార్గం మా అంతర్జాతీయ నెట్వర్క్ ను విస్తరించడమే కాకుండా హైదరాబాద్ ను ప్రపంచంలోని అత్యంత ప్రముఖమైన ఆధ్యాత్మిక నగరాలలో ఒకటైన మదీనాతో అనుసంధానించే ప్రత్యేక ప్రయాణ అనుభవాన్ని ప్రయాణికులకు అందిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ కనెక్టివిటీ మెరుగుపరచడం ఎయిర్లైన్స్ కార్యకలాపాల విస్తరణకు మద్దతు ఇవ్వడం మా విలువైన ప్రయాణికులకు సులభమైన ప్రయాణం అని అన్నారు. దక్షిణాసియా,అగ్నేయాసియాలోని ప్రయాణికులకు ఇప్పుడు హైదరాబాద్ లో అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ హబ్ ద్వారా మరిన్ని ప్రయాణ ఎంపికలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇండిగో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలిసంగీత లక్ష్మి



ఫిబ్రవరి, 21 గద్వాల్/మల్దకల్ తెలంగాణ పత్రిక :నేడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు మల్దకల్ మండల ప్రత్యేక అధికారిసంగీత లక్ష్మి మండల అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఇందులో భాగంగా పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఏవిధంగా పరీక్షలకు సిద్ధమవుతున్నారో తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భయం లేకుండా అన్ని పరీక్షలను మంచిగా రాయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.అనంతరం సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు మరియు మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖాధికారి జి సురేష్ పాల్గొన్నారు..

## ఏ ఎస్ ఐ బిచ్చా నాయక్ కు సన్మానం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల పోలీస్ స్టేషన్ కు చెందిన, బిచ్చా నాయక్ ఏఎస్ఐగా పదోన్నతి పొంది. బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో వారికి కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సన్మానించిన నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీతానగరం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాసాడి మల్లేశం, మైదం పరమేష్, బాధావత్ బాలు, జాటోత్ వ్యాగ్య నాయక్, బోడ సిరియా, మంగీలాల్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## హార్వేస్టర్ల యజమానులకు అవగాహన



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో శుక్రవారం రైతులకు, కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు, హార్వెస్టర్ యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాసంగి పంటల కోత చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వరి కోత్ల చేసేటప్పుడు హార్వెస్టర్ ఆర్పిఎం 1800 నుండి 2100 ఉండాలని, రైతులు వరి ధాన్యాన్ని కల్లాల దగ్గర పోసుకొని ఆరబెట్టుకోవాలని, కొనుగోలు కేంద్రాలకు దాన్యం తరలించే సమయంలో ఫేమస్ శాతం 17 కన్నా తక్కువ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో రామ్ శివరావ్, ఏఈఓ రజిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో శుక్రవారం వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి పర్యటించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో వరి పంటలను ఆమె పరిశీలించారు. వరి పంటలో అగ్గి తెగుళ్లు, కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులకు యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రామశివరావు, ఏఈఓ రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మండలం ఉప్పల గ్రామంలోని స్కూల్ పిల్లలకు సైకిలు లు పంపిణీ చేసిన ఎస్ఐ

ఫిబ్రవరి, 21 గద్వాల్/ఐజా తెలంగాణ పత్రిక ఐజ మండలం ఉప్పల గ్రామంలో ఈరోజు జడ్.పి. హెచ్.ఎస్ లో సిందనూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మూలగుండం రామకృష్ణ అయ్యగారు ఉప్పల క్యాంపు నుండి ఉప్పల గ్రామానికి రోజు స్కూల్ కి నడుచుకుంటూ వెళుతున్న స్కూలు పిల్లలను చూసి మానవతా దృక్పథంతో 16 మందికి స్కూల్ పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐజ ఎస్సైఐజ మండలం ఎంఈఓ డి. రాములు ఉప్పల్ జెహెచ్ఎంసి హెడ్మాస్టర్ బలరాం సిందనూరు మాజీ సర్పంచ్ నరసింహులు సత్య రెడ్డి సోమశేఖర్ రెడ్డి భీమన్న అంజన్న వెంకటేశు బాబు ఏ క్లాస్ పురం మాజీ సర్పంచ్ ఆంజనేయులు మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మరియు లక్ష్మన్న తిమ్మారెడ్డి మాజీ ఎంపీటీసీ కర్రన్న మాజీ ఎంపీటీసీ కృపానందం ముఖ్య లాల్ గౌడ్ మహేష్ నరసిములు వీరబాబు అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది వారితోపాటు



# శిశు మరణాలను అరికట్టడంలో అంగన్వాడీ,ఆశలు కీలక పాత్ర పోషించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 21:మాతా, శిశు మారణాలను తగ్గిం చడంలో భాగంగా మాతా, శిశు మరణాలు సంభవించడానికి గల కారణాలను విశ్లేషించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో నల్గొండ జిల్లా డివిజన్‌కు సంబంధించి మాతా, శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవిస్తే ఈ విషయాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మాత ,శిశు మరణాలను అరికట్టడంలో అంగన్వాడి, ఆశాలది కీలకపాత్ర అని చెప్పారు. అనారోగ్యం కారణంగా మరణాలు సంభవించినప్పుడు వైద్యులు,నర్సులు, మెడికల్ సహాయం అవసరం అవుతుందని,అయితే అవగాహన లోపం ,పౌష్టికాహార లోపం, నిర్లక్ష్యం వంటి కారణాలవల్ల మాత , శిశు మరణాలు సంభవిస్తే సరైన విధంగా వారికి అవగాహన కల్పించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయని అర్థం వస్తుందని తెలిపారు.ఈ విషయంలో అంగన్వాడీ,ఆశలు కీలక పాత్ర పోషించాలని కోరారు. దేవరకొండ ప్రాజెక్టుపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, సిడిపివోలు ప్రతినెల ఆశా ,అంగన్వాడీలతో సమావేశాలు నిర్వహించి గర్భిణీ స్త్రీలకు అన్ని విషయాల పట్ల కౌన్సిలింగ్ ఇవ్వాలని, ప్రత్యేకించి వైద్య పరీక్షలు, పౌష్టికాహారం, తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలపై తెలియజేయాలని, మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు, అలాగే ప్రసవం అయిన తర్వాత బిడ్డకు పాలు పట్టడం వరకు ఏం చేయాలో స్పష్టంగా తెలియజేయాలి అన్నారు. ఇకపై ఎక్కడైనా మాత శిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,అందువల్ల అంగన్వాడీలు, ఆశలు,డాక్టర్లు అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.మాత ,శిశు మరణాల కారణాలపై విశ్లేషణ చేయాలని, మహిళలు గర్భం దాల్చిన వెంటనే ఆశాలు ప్రతిరోజు వారి ఇంటికి వెళ్లి గమనించాలని తెలిపారు .కొన్ని మరణాలు మేనరికం, మూఢనమ్మకాలు,పౌష్టికాహారం తీసుకోకపోవడం వంటి కారణాలవల్ల జరుగుతున్నాయని, ఇలాంటి విషయాలలో తల్లిదండ్రులకు, గర్భిణీ స్త్రీలకు పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ చేయాల్సిన బాధ్యత అంగన్వాడీ, ఆశాలతో ఆశాలపై ఉందని అన్నారు. ఎక్కడైనా మాతా, శిశు మరణాలు సంభవించిన చోట చనిపోవడానికి గల కారణాలను విశ్లేషిస్తే ఒకవేళ సరైన విధంగా వైద్యం అందించి సకాలంలో వారికి కౌన్సిలింగ్ చేసినట్లయితే బతికేందుకు గల అవకాశాలను బేరిజు వేసుకొని ఇకపై మాత, శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.కౌన్సెలింగ్ ద్వారా 80% మరణాలను అరికట్టవచ్చని చెప్పారు.పౌష్టికాహారం లోపం లేకుండా అవగాహన కల్పించాలని,మహిళా గర్భం దాల్చక ముందు నుండే మల్టీ విటమిన్ టాబ్లెట్లు వినియోగించే విధంగా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కట్టంగూరు, లైన్ వాడ ,కేతేపల్లి, చిట్యాల, కనగల్ ,రాములబండ, మాన్యం చెలుక ,తదితర ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు సంభవించిన మరణాలపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషిచేసి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ వందన ,డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ కల్యాణ చక్రవర్తి ,వైద్యాధికారులు, సిడిపిఓలు,ఆశ, అంగన్వాడీ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





## వంద పడకల ఆసుపత్రిని పనులు పరిశీలించిన ఎమ్మెల్యే మాలోత్



తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 21 వైరా నియోజకవర్గ కేంద్రంలో ప్రజల చిరకాల కోరిక వంద పడకల ఆసుపత్రిని ప్రభుత్వ సామాజిక శుక్రవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజల్లోకి తీసుకురావాలని సూచించారు.యుద్ధ ప్రాతిపదికన వంద పడకల ఆసుపత్రి వేగవంత ఆసుపత్రి పనులు చేయాలన్నారు మండల ప్రజలకు మరియు పరిసర మండల ప్రజలకు అందరికీ మెరుగైన నాణ్యమైన. వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, వైరా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, ధరావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వదూ వరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో వేముల అనిత -వేణు గౌడ్-దంపతుల కుమారుడు సౌమ్య -నితిన్ గౌడ్ వివాహ రిసెప్షన్ ఫంక్షన్ శుక్రవారం జరిగింది. వివాహ మహోత్సవానికి హాజరైన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, మోకుదెబ్బ నర్సంపేట మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, గోడిశాల శ్రీనివాస్ గౌడ్, మూల ప్రసాద్ గౌడ్, మచ్చిక రవి గౌడ్, మండ వీరాస్వామి గౌడ్, మంచిక కుమారస్వామి గౌడ్, వేముల వీరాస్వామి గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, కక్కేర్ల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళ సాధికారత కేంద్రం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 గురించి టీఎన్జీవోస్ భవనంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జ్ స్వాతి రెడ్డి మరియు జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ హాజరై చట్టం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అంతర్గత కమిటీ మెంబర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు , వివిధ స్థాయిల మహిళ సమైక్య సభ్యులు నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రూ.70 వేల విలువ బెల్లం పటిక పట్టివేత.. ఎస్సై రమేష్ బాబు

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 21: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు సారాయికి ఉపయోగించే నల్ల బెల్లం పటిక శుక్రవారం పట్టుకున్నారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని రావిరాల వద్ద కారును పట్టుకొని పరిశీలించగా 10 బస్తాల నల్ల బెల్లం, 2 బస్తాల పటిక లభ్యమైంది. దీనిని రాయపర్తి మండలం గుప్పడి తండాకు చెందిన గుగులోతు జాను, మల్లంపల్లి గుర్తూరు తండకు చెందిన గుగులోతు పవన్ లు మండలంలోని జామ తాండకు చెందిన గుగులోతు నగేష్, వస్రాం తండాకు చెందిన గుగులోతు రవి లు తమ తమ ఇళ్ళలోకి తీసుకురావాలని కోరడంతో వారు తరలిస్తున్నారు. కాగా బెల్లం పటిక విలువ రూ. 70,000 ఉంటుందని ఎస్సై వెల్లడించారు.




## నూతన మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా బదినేని వెంకటేశ్



సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఫిబ్రవరి 21: మున్నూరు కాపు సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా బాదినేని వెంకటేశ్ (పెంబట్ల) ఎన్నికయ్యారు.వెంకటేష్ మాట్లాడుతూ మున్నూరుకాపుల అభివృద్ధికై ఎల్లపుడూ ఎల్లవేళలా కృషిచేస్తానని తనని ఎన్నిక చేసిన సభ్యులకి మున్నూరుకాపు కుల బంధువులకి ధన్యవాదాలు తెలిపారు.తదుపరి సారంగాపూర్ మండల పెంబట్ల గ్రామంలోని శ్రీ దుబ్బ రాజన్న జాతర ఫిబ్రవరి 24 నుండి 28 వరకు భక్తులకు మున్నూరుకాపు సంఘం సభ్యులు ముందుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటాము అని ఆయన పేర్కొన్నారు.గురు వారం మండల మున్నూరుకాపుల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షు లుగా అత్తినేని శ్రావణ్కుమార్(లచ్చక్కపేట), అత్తినేని నరేశ్(పోచంపేట), ప్రధాన కార్యదర్శిగా బాస నాగేందర్(రేచపల్లి), కోశాధికారిగా రామగిరి రాజిరెడ్డి(కోనాపూర్), సంయుక్త కార్యదర్శిగా అయిత ప్రవీణ్ కుమార్(పోతారం), కార్యవర్గ సభ్యులు కొక్కు గంగారాం(సారంగాపూర్), గోపు మహేశ్(లక్ష్మీదేవిపల్లి), సభ్యులుగా బాదినేని శేఖర్(పెంబట్ల), బుకరవి (అర్పపల్లి) గౌరవ అధ్యక్షులుగా కోల శ్రీనివాస్, తేలు రాజు ఎన్నికయ్యారు. తొమ్మిది మంది ముఖ్య సలహా దారులుగా నియమితులయ్యారు.

## హైటెక్ వ్యభిచారం గుట్టురట్టు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21 జిల్లా కేంద్రంలోని లక్ష్మీ ప్రియ నగర్ లో వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్సై అంజయ్య తెలిపారు. నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ, ఆదేశాలతొ టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందం దాడులు నిర్వహించారు. పోలీసుల దాడితో లక్ష్మీ ప్రియ నగర్లో గత కొంతకాలంగా సాగుతున్న వ్యభిచార గుర్తు రట్టయింది. ఈ దాడిలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న మహిళతోపాటు మరో ఇద్దరు మహిళలను, ఇద్దరు విటులను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య వెల్లడించారు. వ్యభిచార గృహ నిర్వాహకులు వద్ద 670 నగదు,, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం నిజామాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించినట్లు అయన స్పష్టం చేశారు..

## బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): జిల్లా కలెక్టరేట్లో శు క్రవారం ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా భూములకి క్రాఫ్ట్ లోన్ పై బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి టి డబ్ల్యూ ఓ, సౌజన్య, లీడ్ బ్యాంకు అధికారి రాజు పాల్గొని జిల్లాలో ఆర్ఓఎఫ్ పట్టాలు కలిగిన రైతుకు క్రాఫ్ లోను మంజూరీలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి జిల్లా కలెక్టర్ శుక్రవారం బ్యాంకర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ఈ మీటింగ్ లో బ్యాంక్ అధికారుల రూల్స్ అనుసరించి వారికి నివేదికలు సమర్పించాలని డిటిడిఓను ఆదేశిస్తూ రైతులకు క్రాప్ లోను పెండింగ్ లేకుండా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి క్రాప్ లోను అందించేందుకు ప్రణాళికలు తయారుచేసి బ్యాంకర్స్ కు పంపించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు



## విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలి

### - సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



సిద్దిపేట, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంచుకొని జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని ఆ తర్వాత వివాహం గురించి ఆలోచించాలని సిద్దిపేట మూడవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళల భద్రత సైబర్ నేరాలు మాదకద్రవ్యాల నిరోధం అనే అంశంపై శుక్రవారం అవగాహన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట మూడవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, షీ టీం బాధ్యులు ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ పెళ్లిళ్లు ప్రేమల కంటే ముందు విద్య ముఖ్యమని సూచించారు. షి టీం బాధ్యులు ఏఎస్ఐ కిషన్ మాట్లాడుతూ ఈ రోజులలో సాంకేతికత పెంపొందడంతో నేరాలు కూడా నూతన పంథాలో జరుగుతున్నాయని చెప్పారు. తెలియని వ్యక్తులకు ఫోన్లు ఇవ్వవద్దని, ఆన్లైన్ సంభాషణలు చేయకూడదని తెలిపారు. మహిళల అక్రమ రవాణా వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర సమయంలో 100 కాల్ చేయాలని సూచించారు. షీ టీం బాధ్యులు కానిస్టేబుల్ మమత మాట్లాడుతూ సమాజంలోని వాస్తవ జీవితాలను ఉదహరిస్తూ మహిళలు ప్రస్తుత పరిస్థితుల పట్ల అవగాహన చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మహిళలను మనోధైర్యాన్ని నింపడమే కాక అప్రమత్తంగా ఉండడానికి దోహదం చేస్తాయని చెప్పారు.

## కామన్ డైట్ మెనూ తూచా తప్పకుండా అమలు చేయాలి సరిపడా వంట పాత్రలు సరఫరా చేస్తాం

### - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక): కామన్ డైట్ మెనూ తూచా తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బిసి వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించి బీసీ హాస్టల్లో కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్ మరియు ఇంప్లిమెంటేషన్ లో ఎదురయ్యే సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉదయం వివిధ రకాల బ్రేక్ ఫాస్ట్ ఆహార పదార్థాలను వండేందుకు సరిపడా వంట పాత్రలు లేవని వాటిని సమకూర్చాలని... కూరగాయలు, నాన్ వెజ్, ఫ్రూట్స్, పాలు, పెరుగు టెండర్ ద్వారా హాస్టళ్లకు సప్లై చేయాలని... హెచ్ డబ్ల్యుఓలు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు బలంగా మరియు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రూపొందించిన కామన్ డైట్ మెనూ తప్పకుండా విద్యార్థులకు అందించాలని అన్నారు. మార్కెట్లో అన్ని రకాల కాయగూరలు, ఆకుకూరలు అందుబాటులో ఉన్నాయని ప్రతీ రోజు ప్రతీ పూటకు సూచించిన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని అన్నారు. హాస్టళ్లకు వంట పాత్రలను సరఫరా చేస్తామని అన్నారు. జిల్లాలోని అన్ని బీసీ వెల్ఫేర్ హాస్టల్లను సందర్శించి ఆయా హాస్టల్ లో గల సమస్యలను తెలుసుకొని, అవసరమైన రిపేర్ల వివరాలను నమోదు చేసుకొని నివేదిక అందించాలని జిల్లా ఇన్చార్జి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మరియు డిఆర్డిఓ నాగరాజమ్మను ఆదేశించారు.

## రాచాలను కలిసిన ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు

### -తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వినతి

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి:తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రాచాలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో నియమించినటువంటి త్రిమెన్ కమిటీ ఇప్పటి వరకు ఇంకా కొనసాగుతూనే ఉందని, అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. కావున తమ సమస్యలపై దృష్టి సారించి ఉమ్మడి జిల్లా వారిగా కాకుండా కొత్తగా ఏర్పడిన జిల్లాల వారిగా త్రీమెన్ కమిటీ నియమించే విధంగా కృషి చేయాలని రాచాలను కోరారు. దీనిపై స్పందించిన రాచాల యుగంధర్ గౌడ్ దూప దీప నైవేద్య అర్చకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు పీవీ.లక్ష్మీకాంతా చార్యులు, ప్రధాన కార్యదర్శి ఎం.రవీంద్రరావు, ఎం.బాల లింగయ్య, ఉమ్మడి కార్యదర్శి జోషి శ్రీధర్, జూరాల రవి, వెంకోబా, గాండ్ల.రవి, మహేష్, చక్రవర్తి, చంద్రశేఖర్ జ్ఞానేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటిని వృధా చేయవద్దు





## -సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

సిద్దిపేట, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):మంచి నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో పలు ప్రాంతాల్లో ఉదయాన్నే కమిషనర్ పర్యటించారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న సమయంలో రంగదాంపల్లిలో మంచినీటిని వృధా చేయడం గమనించి మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఇంటి యజమానులకు సూచించారు. పట్టణానికి త్రాగు నీటిని సరఫరా చేయడానికి ఎంతో కృషి చేయాల్సి వస్తుందని, ఖర్చుతో కూడుకున్నదని కావున పట్టణ ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడుకొని నీటిని వృధా చేయకూడదని సూచించారు. నల్లాలకు మోటార్లు బిగించవద్దని సూచించారు. ఇంట్లో వెలబడే చెత్తను బహిరంగ ప్రాంతాల్లో వేయకుండా రోజు ఉదయాన్నే వచ్చే మున్సిపల్ చెత్త వాహనానికి మాత్రమే అందజేయాలని సూచించారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో ఇళ్ళ మధ్యలో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, చీదు పెరిగి ఉండడం గమనించి వెంటనే అట్టి ఖాళీ స్థలం యజమానికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. వేములవాడ కమాన్ నుండి సిరిసిల్ల రోడ్డు వైపుగా పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న సమయంలో రోడ్డు వైపున ఉన్నటువంటి ఇసుక వెంటనే శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువలు సిల్ట్, చెత్త లేకుండా తొలగించాలన్నారు.

# ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్ హెడ్'గా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నియామకం

## -తెలంగాణ రాష్ట్రానికి దక్కిన గొప్ప అవకాశం



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి ఫిబ్రవరి 20:
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంస్థ ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ ( ఏఐపిసి ) హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ గా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గారు నియమితులయ్యారు. ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ చక్రవర్తి గారు శుక్రవారం నియామక పత్రాన్ని ఆదిత్య రెడ్డికి అందజేశారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లెలఆదిత్య రెడ్డి ప్రస్తుతం ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్'గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెద్ద కుమారుడు ఆదిత్య రెడ్డి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ కేర్ నేషనల్ హెడ్'గా నియమితులు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ ఆదిత్య రెడ్డి దేశంలోని 28 రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కృషి చేయాలని జాతీయ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి సూచించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏఐపిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్'ను సమీకరిస్తానని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కి, ఎఐసిసి లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి, అధినాయకురాలు సోనియా గాంధీకి, ఎంపీ ప్రియాంక గాంధీకి, ఏఐపిసి చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తికి డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక



భీమారం ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక ):భీమారం మండల పంచాయతీ కార్యదర్శుల మండల బాడీ ని ఎంపీడీఓ మరియు ఎంపీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం పి డి ఓ మాట్లాడుతూ మండల అధ్యక్షులు గా క్రాంతి తేజ, జనరల్ సెక్రటరీ గా శ్రవణ్ కుమార్ ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు . మండలం లోని కార్యదర్శులు సమిష్టిగా ఉండి సకాలంలో ఇచ్చిన ప్రతి పని చేసుకుంటు గ్రామ మరియు మండల అభివృద్ధి లో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూదరి నరేందర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగరాజు, శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సుమన్, సత్యనారాయణ, ఈసీ మెంబర్ మధు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అసోసియేటర్ ప్రెసిడెంట్ శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులం-పిహెచ్సీ కలెక్టర్ తనిఖీ





## -నాణ్యమైన సరకులను సరఫరా చేయాలి.
## -మెరుగైన వైద్య సేవలు అందించాలి..
## -కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 21: విద్యార్థుల భోజనం కోసం నాణ్యమైన నిత్యావసర సరకులనే సరఫరా చేసే విధంగా ఏజెన్సీలు చర్యలు తీసుకోవాలని చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. 10వ,తరగతిలో విద్యార్థులందరూ 10 జిపిఎసాధించడానికిసమగ్రవ్యూహాలనురూపొందించుకోవాలన్నారు. మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తరచూ ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలన్నారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలడిగి తెలుసుకున్నారు. నిత్యావసర సరకులను,స్టోర్ రూం ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలన్నారు. విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని చెప్పారు. మరుగుదొడ్లు పరిశీలించి,చుట్టూ పరిసరాల పరిశుభ్రత మెరుగుదల కోసం పలు సూచనలు చేశారు. పీహెచ్సీ పరిశీలించి వైద్య సిబ్బంది గైర్హాజర పట్ల అసహనం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రజలకు అందుతున్న వైద్యసేవల ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్ష, ల్యాబ్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనాథ్, ఆరై నరసింహారావు, ప్రిన్సిపాల్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాల్వపల్లిలో బేతెస్థ 8 వ వార్షికోత్సవం..

## -వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా



సూర్యాపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రం కాల్వపల్లి గ్రామములో ఘనంగా బేతెస్థ 8వ వార్షికోత్సవం బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ -కరుణ శ్రీ లు కేక్ కట్ చేసి భక్తులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్ ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాల్గొని క్రీస్తు ప్రేమను పంచారు. ఈ కార్యక్రమంను పాస్టర్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్ నడిపించడు అనంతరం 200 మంది క్రైస్తవ భక్తులకు పేమ విందు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. మీసా దేవసహాయం, సీనియర్ పాస్టర్ తలకప్పల దయాకర్,రెవ. డా.పంది మార్కు, రెవ. ఉటుకూరి రాజు, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ మామిడి క్రిస్టోఫర్, పాస్టర్ దేవసహాయం, పాస్టర్ సొలొమోను లకు ఆత్మీయ సన్మానం శాలువాతో చేశారు ఈ కార్యక్రమం లో సంఘ పెద్ద పిల్లి నాగేశ్వర్ రావు, వీరయ్య, సత్యం, మత్తయి, ఆశీర్వదం, యేసు రత్నం, శ్రీను నకిరేకంటి యోహాను, హేబెల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్బంగా చిట్యాల హై స్కూల్'లో తెలుగు పండితులకు ఘన సన్మానం



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి ఫిబ్రవరి 20:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల వనపర్తి జిల్లాలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర గుప్త అధ్యక్షతన, కొమ్ము చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వెంకటేష్ సభ్యుడు రవీందర్, వనపర్తి జిల్లా చెలిమి సంస్థ అధ్యక్షుడు, ఆంగ్లోపాధ్యాయుడు రవి, చెలిమి కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల హై స్కూల్ తెలుగు పండితుడు బూరోజు గిరిరాజాచారిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చెలిమి సంస్థ అధ్యక్షుడు సిద్ధి రవి మాట్లాడుతూ బి.గిరిరాజచారి వనపర్తి జిల్లాలో అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ బడిలో మహనీయుల గురించి ప్రార్థనలో ఉపన్యసిస్తూ అటు సమాజాన్ని ఇటు విద్యార్థులను చైతన్య పరుస్తున్నందుకు సన్మానించడం జరిగిందని చెప్పారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంజీవయ్య, రుద్రమదేవి, పిడి శ్రీనివాసులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేరేడుచర్ల పట్టణ మహిళా అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ...



నేరేడుచర్ల సూర్యాపేట జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి ఫిబ్రవరి 21కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా బచ్చలకూరి సుగుణ నియమితులయ్యారు. గురువారం హుజూర్నగర్ లోని పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా తన నియామక ఉత్తర్వులను అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన తోటి మహిళలను చైతన్యపరచి పార్టీ సూచనలతో ముందుకెళ్తామన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు అనురాధ మరియు పార్టీ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మునిసిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాద బీమా పథకం ప్రతి కుటుంబానికి ధీమా



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 21, (తెలంగాణ పత్రిక)మునగాల మండల కేంద్రంలో శుక్రవారం మునగాల తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.పి.పి.యమ్. మేనేజర్ మణికంఠ మాట్లాడుతూ ఏడాదికి రూ 550 తో ప్రమాద బీమా చేయించుకుంటే ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి రూ 10 లక్షల ఆర్థిక భరోసా అందుతున్నారు. 18 నుంచి 65 ఏండ్ల లోపు వారు ఎవరైనా పాలసీ చేయించుకోవచ్చు అని తెలిపారు. మరింత సమాచారం కొరకు దగ్గరలోని పోస్టాఫీస్ లో సంప్రదించాలని కోరారు. పాలసీ తీసుకున్నవారికి ప్రమాద జరిగితే ఐ.పి.డి కింద ఒక లక్ష వరకు రీఎంబర్స్మెంట్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.యమ్ దయాకర్ , బి.పి ఎం.హరిప్రసాద్, రామ నర్సయ్య, నాగార్జునపు, బ్రహ్మాచారి, నరేష్, అబెద, ముని, మోతీలాల్, సందీప్, సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పోతురాజు జ్యోతి కి సన్మానం



పాలక వీడు ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 21బారి నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ఆశీస్సులతో వరుసగా రెండు సార్లు పాలకవీడు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన పోతురాజు జ్యోతిని కాంగ్రెస్ పార్టీ మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండో సారి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నిక కావడం పట్ల పాలకవీడు వ్యాప్తంగా మహిళలు,పార్టీ శ్రేణులతో పాటు అనుబంధ సంఘాలు, ఆప్తులు,హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. రెండు సారి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తనను నియమించి మహిళలను ప్రోత్సహించి, గౌరవించిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దే అని కొనియాడారు.

# ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన..



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 21, (తెలంగాణ పత్రిక)మునగాల మండలంలో తాడ్వాయి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ?పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన చేసి ముగ్గులు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ హౌసింగ్ అధికారి మూర్తి, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, ఎంపిఓ దార శ్రీనివాస్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వసంత, కార్యదర్శి రామానాయక్, మాజీ వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్యావుల సైదులు, గట్టు ఉపేందర్ రావు,కొండమీది గుర్వయ్య, సోమపంగు గోపి,కొల్లిశెట్టి నాగరాజు, భూక్యా బిక్షం, సూతరి మేస్త్రి లు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా నిలబడతాయి...

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డిమందమర్రి పట్టణం లో గల అంగడిబజర్లో నెల రోజుల కిందట సీసీ కెమెరాల ఉపయోగం పై అవగాహనా కలిపించగా కాలనీ వాసులు సహకారంతో 04 సిసి కెమెరాలు అంగడి బజార్ సెంటర్ లో ఏర్పాటు చేయడం జరిగింది. దీనిగాను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ ఐ రాజశేఖర్, కాలనీ వాసులతో కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు.సిఐ మాట్లాడుతూ.సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన అంగడి బజార్ కాలనీ ప్రజలకి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని , సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు.సీసీ కెమెరాలు రాత్రి పగళ్ళు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి



ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన కాలనీ వాసులను సిఐ శశిధర్ రెడ్డి, స్థానిక ఎస్సై రాజశేఖర్, తో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీ వాసులకు ఆదర్శంగా నిలవాలని అభినందించారు.

# సదాశివపేట పట్టణంలో త్రాగడానికి ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలి.

**-నల్లల ద్వారా వచ్చే నీరు మొత్తం ఎర్రగా కలుషితమై వస్తున్నాయి**

**-జిల్లా అధికారులు మున్సిపల్ ఇంజనీర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**-మంచినీరు లేక పట్టణ ప్రజలు ఇబ్బందులు**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 21)



సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ సదాశివపేట పట్టణంలో గత వారం రోజుల నుండి నల్లాల ద్వారా ఎర్రగా ఉన్న వాటర్ కలుషితమై త్రాగడానికి రాకుండా వస్తున్నాయని, ప్రజలు ఎలా తాగుతారని ,త్రాగడానికి ప్రజలకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని. మున్సిపల్ ఇంజనీర్ ఏం చేస్తున్నారని , తక్షణమే మంచినీటిని సరఫరా చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు సదాశివపేట సిపిఎం ఆఫీస్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో గత వారం రోజుల నుంచి నల్ల నల్లాల ద్వారా నీరు ఎర్రగా కలుషితమే వస్తున్నాయి అన్నారు ఈ నీటిని ప్రజలు ఏ విధంగా తాగుతారో మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలి అన్నారు. గత వారం రోజుల నుంచి ఇలాంటి నీరు సదాశివపేట పట్టణంలో వస్తుందా అధికారులు మాత్రాన నిమ్మకు నీరెత్తినట్టు వివరించడం సిగ్గుచేటు అన్నారు. పట్టణంలో ప్రజలు ఎక్కువ మంది నల్లాల ద్వారా వచ్చి నీటిని తాగుతారని అన్నారు. మీరు ఎర్రగా రావడం త్రాగడానికి రాకుండా ఉండటం వలన ప్రజలు మంచినీటిని కొనుక్కొని త్రాగవలసిన పరిస్థితి దాపురించింది . వారం రోజుల నుంచి నీరు ఎర్రగా వస్తుందా మున్సిపల్ ఇంజనీర్ ఏం చేస్తున్నాడని ఆయన ప్రశ్నించారు. ప్రజలు మంచినీటిని కొనుక్కొని త్రాగడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుంది అన్నారు. పట్టణంలో కొన్ని బస్తీలలో పేద ప్రజలు ఇప్పటికీ ఇంకా ఈ నల్లధర వచ్చే నీటిని తాగుతున్నారని అన్నారు. ఆ ప్రజలకు రోగాలు గనుక వస్తే మున్సిపల్ అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. మున్సిపల్ ఇంజనీర్ బాధ్యత రహితంగా వ్యవహరించడం తగదని అన్నారు. సదాశివపేట పట్టణంలో ఎర్రగా ఉన్న నీటిని సరఫరా చేస్తున్న మున్సిపల్ ఇంజనీర్ పై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే పట్టణ ప్రజలకు త్రాగడానికి మంచినీటిని సరఫరా చేయాలని లేదు ఎడల ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ భూషణం ఎంబిఖయ్యూం మోహన్ తదితరులు పాల్గొన్నారు

# కోటగిరిలో ముగిసిన అఖండ హరినామ సప్తహ...

**-నిజామాబాద్ జిల్లా**

కోటగిరి తెలంగాణ పత్రిక పిబ్రవరి 21.కోటగిరి మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో అఖండ హరినామ సప్తహ శుక్రవారంతో ముగిసింది. వారం రోజులపాటు కొనసాగిన సప్తహ కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం రాత్రి సంకీర్తనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. విఠలేశ్వర ఆలయంలో వివిధ గ్రామాలనుంచి వచ్చిన వర్కారిలు ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించారు. చివరి రోజు అమూల్గా మహారాజ్ అన్ను మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల ఉద్దేశించి మాట్లాడారు ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని భక్తులకు సూచించారు. దైవచింతన అన్ని సమస్యలు దూరం అవుతాయని ఆయన అన్నారు. చివరి రోజు తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నదానన్ని స్వీకరించారు. అన్నదాన దాత తెల్ల అక్షర రవికుమార్ దంపతులను సప్తహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ సప్తహ కమిటీ సభ్యులు కట్టు మోహన్ సెట్ సంతోష్ కుమార్ కట్టు శ్రీధర్ కట్టు నగేష్ దొండిబా మహారాజ్ కమ్మరి పెద్ద గంగాధర్ వడ్ల శ్యాంసుందర్ వడ్ల ఉమాకాంత్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత.

మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామపంచాయతీ కి చెందిన ధారవత్ అరుణ కు ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కు ను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం చిట్టి బాబు అందజేశారు. వారి వైద్య ఖర్చుల నిమిత్తం పదిహేను వేలు విలువగల చెక్కును అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం చిట్టిబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ధారావత్ అరుణ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు ఈ విషయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జారే దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే సీఎం సహాయనిధి నుండి ధారావత్ అరుణకు చెక్కు మంజూరైంది. అందుకు సంబంధించిన



చెక్కును బాధితురాలైన అరుణకు శుక్రవారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక ): అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే ఆ బోలా శంకరుడు శ్రీ సత్య సాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు ఈనెల 24 నుండి 27 వరకు నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు .శుక్రవారం సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఈ నెల 24 సోమవారం ఉదయం 10:15 నిమిషాలకు కలశ స్థాపనతో ప్రారంభమై ఉదయము, సాయంత్రం రుద్రహోమం ఈనెల 25 మంగళవారం ఉదయం, సాయంత్రం రుద్ర హోమం 26 బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 6 గంటల నుండి 12 గంటల వరకు శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి పంచామృతల తో అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులే స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకం చేసుకోవచ్చని తెలిపారు. శివరాత్రి సందర్భంగా రుద్రహోమం , మారేడు దళ అర్చన, మహాలింగార్చన శివలింగాకృతిలో దీపోత్సవం, లింగోద్భవ కాల అభిషేకం, ఎదుర్కోళ్ళు, శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈనెల 27 గురువారం ఉదయం 9 గంటలకు అన్నాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి ఒకటి నుండి మూడు వరకు సంతోషిమాత దేవాలయంలో నూతన జీవద్వజ పునర్ ప్రతిష్ట కార్యక్రమం కూడా అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి పుష్పగిరి పీఠాధిపతి అభినవోదండ విద్యా భారతి స్వామి కర కమలములచే ప్రతిష్టా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారుల



ఆశీస్సులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ,కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, బెలి దే అశోక్, బ్రాహ్మ0డ్లపల్లి మనోహర్ గుప్త, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, పూస నాగయ్య,భక్తులు బొమ్మిడి పద్మ, బచ్చు నీరజ, చాపల శైలజ, నిమ్మల రేణుక, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక ): అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే ఆ బోలా శంకరుడు శ్రీ సత్య సాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు ఈనెల 24 నుండి 27 వరకు నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తెలిపారు .శుక్రవారం సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తాళ్లపల్లి రామయ్య, బెలి దే అశోక్, బ్రాహ్మ0డ్లపల్లి మనోహర్ గుప్త, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, పూస నాగయ్య,భక్తులు బొమ్మిడి పద్మ, బచ్చు నీరజ, చాపల శైలజ, నిమ్మల రేణుక, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటకు కనీస మద్దతు ధర యిరవై ఐదు వేల రూపాయలు ఇవ్వాలి...

మండల రైతు సంఘం నాయకులు పెద్దిని వేణు డిమాండ్. చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిర్చి కల్లాళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ 2017 నుంచి తామర, వైరస్ మిర్చి పంటపై తీవ్ర ప్రభావం ఉందని, దీని ద్వారా దిగుబడి తక్కువ, ఖర్చు ఎక్కువ అవుతుందని ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ కూలీలు, ట్రాక్టర్ ఖర్చులకు మాత్రమే సరిపోతుందని ప్రభుత్వం వెంటనే రాయితీ రూపంలో మిర్చి పంటను కొనుగోలు చేయాలని, మిర్చి మార్కెడ్ కంపెనీని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని లేకపోతే రైతాంగమంతా నష్టపోయే అవకాశం ఉందని వారు అన్నారు. రైతుకు మిర్చి పంటకు మద్దతు ధర కల్పించకపోతే రాబోయే రోజుల్లో రైతాంగాన్ని ఐక్యం చేసి రైతాంగ ఉద్యమాలు నిర్మిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో



పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల. పెద్ద వెంకటేశ్వర్లు, రాయి. రాజా, చల్లపల్లి. రాజా రైతులు దడిగల. శ్రీను, ఎలమందల. లక్ష్మణ్, బడుగు. సురేష్, అంతటి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తోండలో రక్తదాన శిబిరం...

**-నవసేన యూత్ అధ్వర్యంలో.**

నిజామాబాద్ జిల్లా.కోటగిరి (తెలంగాణ పత్రిక) పిబ్రవరి 21.కోటగిరి మండలంలోని ఎత్తోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవసేన యూత్ సభ్యుల ఆధర్వంలో ఛత్రపతి శివాజీ జన్మదిన వేడుకలలో భాగంగా శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ నిజామాబాద్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.... గ్రామంలోని యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ముందుకు వచ్చి



24 యూనిట్లు రక్తదానం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోగినేని హనుమంతరావు, డివిజన్ సభ్యులు బర్ల రవికుమార్ కోటగిరి మండల అధ్యక్షులు హంగర్గ వెంకటేశం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, నవ సేన యూత్ సభ్యులు జగదీష్, శ్యామ్, కార్తీక్,గ్రామ పెద్దలు హన్మంతు గజేందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు ..

**-విద్యార్థులందరు సకాలంలో పరీక్షకు హాజరు కావాలి**

ప్రిన్సిపాల్ చింత విజయలక్ష్మి హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి,ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక)మఠంపల్లి గురుకుల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశానికై ఈనెల. 23న స్థానిక గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చింత.విజయలక్ష్మి తెలిపారు.519 మంది విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు.ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని గంట ముందుగా విద్యార్థులను పరీక్షా కేంద్రాలోనికి అనుమతిస్తామన్నారు. విద్యార్థులు బాల్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, పరిక్ష పాడ్ లను తప్పనిసంగా తీసుకొని పరీక్షకు



హాజరుకావాలని ఓ. ఎమ్. ఆర్ పద్దతిలో ప్రవేశ పరిక్ష ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిక్షలు రాసేందుకు డెస్క్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి గెలుపు కోసం భాజపా విస్తృత ప్రచారం

పాలకుర్తి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక):శనివారం రోజు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి లోని కస్తూర్బా గాంధి, సాంఘీక సంక్షేమ పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ లో పులి సరోత్తమ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించటం జరుగింది ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పెనుగొండ సొమేశ్వర్,పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో లోపించిన పరిశుభ్రత...



## -గ్రామ పంచాయతీల అధికారుల నిర్లక్ష్యం సామాన్య

ప్రజానీకానికి పరిశుభ్రత,శాపంగా మారింది.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వేములవాడ నుంచి రత్నంపేటకు వెళ్లే రహదారి గుండా రామన్నపేట, రత్నంపేట మధ్యలో గల రోడ్డుకు ఇరువైపులా ఇక్కడున్న ప్రాంత ప్రజానీకం పరిశుభ్రత మీద అవగాహన లేక రోడ్డు వైపు చెత్తాచెదారం వేయడం వల్ల, చనిపోయినోళ్ల వస్త్రాలను కూడా రోడ్ల వెంబడి విచ్చలవిడిగా పడేయడం వల్ల ఈ ప్రాంతం గుండా వెళ్లే సామాన్య ప్రజానీకానికి దుర్గంధం వెదజల్లి దోమలు, విజృంభిస్తున్న కూడా ఈ ప్రాంత గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా రోగాల బారిన పడే అవకాశం ఉంటది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన గ్రామపంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇలా ఎక్కడపడితే అక్కడ వేయకుండా తగు చర్యలు చేపట్టేలచేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి గ్రామపంచాయతీలకు అధికారులకు ఆదేశాలు జారీ చేసి రహదారులకు ఇరువైపులా పరిశుభ్రంగా ఉండే విధంగా ఆదేశాలు జారీ చేయాలని బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ పక్షాన గురజాల శ్రీధర్ పత్రికముకంగా ప్రజల పక్షాన జిల్లా కలెక్టర్,కి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# రైతులక్షేమం కోసంముందుకు సాగుతున్న బాబు నాయక్



మఠంపల్లి, ఫిబ్రవరి21,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యతండా కు ఆయుకట్టు చివరివరకు సాగునీరు వస్తున్నప్పటికి కాలువలో నాచు పేరుకు పోవడంతో పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం రైతుల ద్వారా తెలుసుకొన్న తండా కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోతు బాబు నాయక్ తన స్వంత ఖర్చులతో కూలీలను ఏర్పాటు చేసి నాచును తొలగించడం జరిగింది. ఈసందర్బంగా పలువురు గిరిజన రైతులు మాట్లాడుతూ రైతు కష్టం తెలిసిన రైతుబిడ్డ మాలోతు బాబు నాయక్ అని అలాంటి వ్యక్తి తమ తండా వాసి కావడం తమ అదృష్టంఅని అన్నారు. ప్రతి విషయంలో బాబునాయక్ కు తాము అండగాఉంటామన్నారు.

# కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తొందరగా కోలుకోవాలని

## -ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్, కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఉదర సంబందించిన సమస్యలతో హాస్పిటల్ చేరారని సోనియా గాంధీ తొందరగా కోలుకోవాలని ఈరోజు గోదావరిఖనిలోని ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**-ఆదర్శ ఎన్నికల నియమావళికి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అనుగుణంగా విధులు నిర్వర్తించాలి**

**-నోడల్ అధికారులు, స్టేజ్-1, 2 రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం**

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**

పాలకుర్తి/జనగామ ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక):రాబోయే గ్రామ పంచాయతీ,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలను -సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రజాపరిషత్/గ్రామ పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధ్యక్షతన రాబోయే గ్రామ పంచాయితీ/ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్లు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ విధులపై నోడల్ అధికారులు, స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ లతో ముందస్తు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న గ్రామ పంచాయతీ/ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫార్మ్ లను జాగ్రత్తగా పూరించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ ఎన్నికల నిర్వహణలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ/ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, సమయానుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు.ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా అనుసరించాలన్నారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికలకు ఒకరోజు ముందే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు నిర్ణీత ప్రదేశానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీల్ వేయుట, తదితర ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఓటర్లు తమ వెంట ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు వెంట తెచ్చుకున్న గుర్తింపు కార్డులోని చివరి నాలుగు అంకెలను సంబంధిత ఫార్మ్ లో నమోదు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు.ఎన్నికల నియమనిబంధనల గురించి స్పష్టమైన



అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కరదీపిక (హ్యాండ్ బుక్)ను చదువుకొని, సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఎటువంటి సందేహాలున్నా మండలాల వారీగా నియమించిన మాస్టర్ ట్రైనర్ లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. సమయపాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, ఎలాంటి ఆక్షేపణలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొత్తం (2543) పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొత్తం పోలింగ్ కేంద్రాలు (783) ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21 మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం మినీ మీటింగ్ హాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పడవ తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగుతాయని,ఈ పరీక్ష కోసం జిల్లాలో 50 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పదవ తరగతి రాసేందుకు జిల్లాలో 8,631 మంది విద్యార్థి, విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారు.పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం12.30 నిమిషాల వరకు జరుగుతాయని అన్నారు.నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8.30గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు.ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు.విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ



బస్సులు నడపాలని,నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో,ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను,వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం,జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు.పరీక్ష అయిపోయిన తదుపరి జవాబు పత్రాలు సరిగా పార్సెల్ చేసి డి ఆర్ డి సి కు ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తగా తీసుకొని వెళ్లాలన్నారు.మొబైల్ ఫోన్ అనుమతించడం



జరగదు అన్నారు.పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్ డి ఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, ఏ సి పి రమేష్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ,మున్సిపల్ కమిషనర్ రాజలింగం,జిల్లా వైద్య అధికారి మనోహర్,తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

-రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై అధికారులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు జరుగుతాయని,జిల్లా లో 29 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 6208 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6350 మంది మొత్తంగా 12558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు.విద్యార్థులు



సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని,మున్సిపాలిటీ,గ్రామపంచాయతీ పరిధిలో,ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను,వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం,జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు.తదుపరి పరీక్ష అయిపోయిన ప్రతి రోజు సంబంధిత జవాబు పత్రాలు సరిగా పార్సెల్ చేసి డి ఆర్ డి సి కు కు ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తగా తీసుకొని వెళ్లాలన్నారు. మొబైల్



ఫోన్ అనుమతించడం జరగదు అన్నారు.పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదు అన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్ డి ఓ లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,ఏ సి పి రమేష్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి,జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ,మున్సిపల్ కమిషనర్ రాజలింగం,జిల్లా వైద్య అధికారి మనోహర్,తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల అధ్యక్షునిగా సంతోష్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21సర్వాయి పాపన్న మోకు దెబ్బ కూకట్ పల్లి మండల అధ్యక్షునిగా పుదారి సంతోష్ గౌడ్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ ఎంపిక చేసినారు.ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ...మండలంలోని గౌడ సంఘాల నాయకులను కలుపుకొని గీతా కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తానని



ఆయన అన్నారు.కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు వెంటనే అందించాలి.50 సంవత్సరాలు నిండిన కల్లుగీతా కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని,ప్రమాదవశాస్తు తాడిచెట్టు పై పడిపోయి చనిపోయిన గీతా కార్మికునికి ఎక్స్గ్రేషియా ఐదు లక్షలు అందించాలి. అదేవిధంగా తాడి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని పలు అంశాలను డిమాండ్ చేశారు.నన్ను మండల అధ్యక్షులుగా ఎన్నుకున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

# అసాంగిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన సోమనాధుని మ్యూజియం

పాలకుర్తి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పాలకుర్తి ప్రాంత తొలి తెలుగు సాహిత్య కవి శ్రీ పాలకుర్కి సోమనాధుని మ్యూజియం లో అసాంగిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, మన తెలుగు జాతి ఖ్యాతి, తెలుగు సాహిత్యన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా యోధుని మ్యూజియంలో ఇలా అసాంగిక కార్యకలాపాలు, తాగుభోతులకు అడ్డాగా మారిపోతుందని దీనికి కారణం అధికారులు పట్టించుకోకపోవడమా లేక రాజకీయ నాయకుల అని మా బంజారా హక్కుల పోరాట సమితి వ్యవస్థపాక అధ్యక్షులు బానోత్ మహేందర్ నాయక్ ,కార్యవర్గ సభ్యుడు లకావత్ వెంకట్ నాయక్ శుక్రవారం రోజు తహసిల్దార్ని కలిసి తగు చర్యలూ తీసుకోవాలని వారికీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది మహా శివరాత్రి జాతరకు 15 రోజులు ఉత్సవాలు



ఘనంగా జరుగుతాయి కావున తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వస్తారు, మ్యూజియం ను పునరుద్ధించి జాతర సందర్భంగా భక్తులకు అందుబాటులో తేవాలని , పరిశుద్ధత పాటించాలని కోరడం జరిగింది.

# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు రచయితతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయబడింది.ఆలేరు పాఠశాల లో పనిచేస్తున్న కవి,రచయిత డా.పోరెడ్డి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారామ్ మాట్లాడుతూ..బంజారా మాతృభాష అయినా తెలుగు భాష అధ్యాపకునిగా తాను ఎలా ఎదిగారో,ఎదిగే క్రమంలో ప్రతికూల పరిస్థితులను ఎలా ఎదుర్కొన్నారో తెలియచేశారు. కార్యక్రమాన్ని గురించి పరిచయం చేసిన తెలుగు శాఖ అధ్యక్షులు డా.జె.భారతి భాషా వైవిధ్యాన్ని గురించి, వైవిధ్యం లేకపోతే ఏర్పడే సాంస్కృతిక వినాశనాన్ని గురించి తెలియ చెప్పారు.డా. పోరెడ్డి రంగయ్య మాట్లాడుతూ..అంతర్జాతీయంగా మాతృభాషా దినోత్సవం ఎందుకు జరుపుతున్నారో చెప్పారు.ఇంగ్లీష్ టీచర్ అయినా కూడా మాతృభాష అయిన తెలుగు లో రచనలు చేయటం తనకు ఎంతో సంతృప్తి కలిగిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా కళాశాలలో ఆయన రాసిన కవితల ప్రదర్శన ఏర్పాటు చేశారు.రచయితతో ముఖాముఖి



కార్యక్రమంలో భాగంగా ఆ కవితలను చదివిన విద్యార్థినీ విద్యార్థులు వేసిన ప్రశ్నలకు రంగయ్య సమాధానం చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజారామ్ గారు బంజారా జీవనం గురించి రాసిన అనువాద గ్రంథాన్ని ముఖ్య అతిథి ఆవిష్కరించారు.తెలుగు శాఖ అతిథి అధ్యాపకుడు నర్సయ్యతో పాటు కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎడారిగా మారకముందే రాజపేటకు సాగునీరు అందించాలి

## -ప్రజలు, రైతులు వలస బాట పట్టకముందే పాలకులు స్పందించాలి
## -మసీదులో సామూహిక ప్రార్థనలు చేసి ప్రభుత్వాన్ని కోరిన ముస్లిం సోదరులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21 రాజపేట మండలం ఎడారిగా మారకముందే ప్రజలు రైతులు నష్టాలపాలై వలసలు వెళ్లకముందే కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాజపేట మండల ముస్లిం సోదరులు కోరారు.శుక్రవారం రాజపేట మసీదులో ఈ సందర్భంగా సామూహిక ప్రార్థనలు చేశారు.అనంతరం మసీదు కార్యదర్శి తయ్యాబలి,సలావుద్దీన్ లు ముస్లిం సోదరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రైతులు గొర్రెల మేకల పెంపకం దారులు ప్రజలు సాగునీటి కోసం అవస్థలు పడుతున్నారని వివరించారు.కాల్వపల్లి వాగు నుండి వృధాగా నీరు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.మండలానికి సాగునీరు అందించి ఆదుకోవాలని కోరారు.జీవాలకు కూడా నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తయ్యాబలి, సలావుద్దీన్,శ్యామ్యాజ్, ఉస్మాన్,అస్సు,జహంగీర్, తాకీర్, కలీం,అహ్మద్, జహంగీర్,రాజపేట మండల పట్టణ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న హెూం గార్డ్ రమేష్ కి అండగా నిలిచిన జిల్లా పోలీసులు.

వైద్య ఖర్చుల నిమిత్తం 1,00,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేషి బాసటగా నిలిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది.సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)శుక్రవారం రోజున ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి సిబ్బంది తో కలసి పెరలసిస్ తో బాధపడుతున్న హెూం గార్డ్ రమేష్ ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం తోటి అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా 1,00,000/- రూపాయలు జమచేసి రమేష్ కి అందించారు .ఆపదలో ఉన్న సిబ్బందికి, తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పిచారు.



# జె వి యల్ మెమోరియల్ అధ్వర్యంలో బల్లాలు పంపిణీ

మఠంపల్లి, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన జవ్వాజి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు జవ్వాజి నవీన్ వాళ్ళ నాన్నకు గుర్తుగా జె వి యల్ మెమోరియల్ ఏర్పటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం యాతవాకిళ్ళ గ్రామంలో పెద్దమనుషులు కూర్చోడానికి వీలుగా పలు చోట్ల రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సిమెంట్ బల్లలు ఏర్పటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జవ్వాజి నవీన్ మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా మా నాన్న పేరు మీద పుట్టిన గ్రామానికి సేవా చేయాలన్నదే తన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల వెంకన్న , యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మట్టపల్లి ప్రవీణ్ గౌడ్, మామిడి నాగయ్య మాజీ మత్స్య శాఖ కార్యదర్శి, జవ్వాజి శ్రీను,నర్రా శ్రీను, మామిడి గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.



యాతవాకిళ్ళ గ్రామంలో సిమెంట్ బల్లలు పంపిణీ



# మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నీ సన్మానించిన పోస్టాఫిసు ఉద్యోగులు...

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ మున్సిపాలిటీలోని పోస్టాఫిసు ఐఓసీ భవనంలో మొదటి అంతస్తులో ఉండడంతో పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు, వృద్ధులైన పెన్షన్ దారులు చాలా ఇబ్బందుల గురి అయ్యారు.ఈ విషయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిద్రుష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవ తీసుకొని కలెక్టర్ తో మాట్లాడి పోస్టాఫిసును అందరికీ అణువుగా ఉండే విధంగా గ్రౌండ్ ఫ్లోర్లో ఏర్పాటు చేయించారు.దీనితో ఖాతాదారులు, పోస్టాఫిసు ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారం కావడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నీ కలిసి ఆయనకు కృతజ్ఞత తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ సాజీద్ బేగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్ డాక్టర్ వహీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ,మైనారిటీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సమీర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు జహంగిర్,



యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నేత నాగరాజు, ధర్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సుఖేందర్ రెడ్డి, పంజాల రాజు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, చెప్యాల శేఖర్,సొక్కం సురేష్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృ భాష దినోత్సవం

## -మాతృ భాషకంటే మాధుర్యమేమి లేదు
## -ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నిక్కత్ అంజుమ్

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక): మాతృ భాషకంటే మాధుర్యమేమి లేదని గజ్వేల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నిక్కత్ అంజుమ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ కళాశాలలో మాతృ భాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిక్కత్ అంజుమ్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు మాతృ భాషను కాపాడుకుంటూ పరభాష జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మాతృ భాషలో పట్టు ఉంటే ఎన్ని భాషలైన నేర్చుకోవచ్చని తెలిపారు. మాతృ భాషలో పట్టు సాధిస్తే మిగితా సబ్జెక్ట్ ల విషయాలు సులభంగా అర్ధమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్



నిక్కత్ అంజుమ్, వైస్ ప్రిన్సిపాల్ గజపతి రావు, తెలుగు విభాగం అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## -ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక)మేళ్ళచెర్వు ఇష్ట కామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవస్థానమును సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి రెనివేషన్ కమిటీ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి ఎస్పీని సాదరముగా ఆహ్వానించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించిగా, అర్చకులు కొంకపాక సాయి శర్మ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామి వారి విశిష్టతను వివరించారు. మహాశివరాత్రి పండుగ కరపత్రాలు గోడ పోస్టర్ లను ఆవిష్కరించారు.అనంతరం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి జాతర నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమములో కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రజిత రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్ ఆలయ రెనివేషన్ కమిటీ సభ్యులు





ఓరుగంటి నరసింహారావు, పందిరి నాగిరెడ్డి, కమతం శ్రీనివాసరావు, చిన్నపంగు చిన్నబాబు,దేవస్థానం సిబ్బంది కె. కొండారెడ్డి, యల్. నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష టీజీసెట్ -2025 సర్వం సిద్ధం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21 తెలంగాణ రాష్ట్రంలో 23వ, ఆదివారం నాడు 5వ తరగతి గురుకుల పాఠశాలలో ప్రవేశం కొరకు,ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నిర్వహించే టీజీసెట్ -2025 పరీక్షకు అన్ని పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చీఫ్ సూపరిండెంట్ వేణు ప్రసాద్ శుక్రవారం తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ లో ఆయా పరీక్ష కేంద్రాల ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు . చిరునామ కొరకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అట్టి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయవచ్చన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని హాల్ టికెట్లో ఏమైనా తప్పిదాలు ఉన్నట్లయితే వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలతో హాజరు అయినట్లయితే వాటిని సరి చేస్తారన్నారు.స్థానిక రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి కావడం జరిగిందని, విద్యార్థులందరు కూడా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చీఫ్ సూపర్డెంట్ వేణు ప్రసాద్ కోరారు.

# ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు





-శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున కృప తో స్వాములను చల్లంగా చూడాలి.(తెలంగాణపత్రికప్రతినిధిసదాశివపేటఫిబ్రవరి21)ఆవుసలి రాచన్న గురు స్వామిసదాశివపేట శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున కృపతో శివమాల ధార స్వాములను కాలని రాచన్న గురుస్వామి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం స్వాములు ఆలయంలో శివలింగానికి అభిషేకం బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో రాచన్న గురుస్వామి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి ఇరుముళ్ళు కట్టుకొని ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ నినాదలతో స్థానిక దుర్గమ్మ మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశైలంక్షేత్రానికి బయలుదేరారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ గత నలభై రోజులుగా శివ మాల ధారణ వేసుకొని నిష్టతో పూజలు నిర్వహించి శ్రీశైలం క్షేత్రంలోని శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి ఇరుముళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందని కొలిచిన వారికి కొండంత శివుడని ప్రతి ఒక్క స్వామి నిత్యము శివనామ స్మరణ చేసుకోవాలన్నారు భక్తి లోనే భుక్తి విముక్తి దొరుకుతుందని. శివనామ స్మరణ మనశ్శాంతి లభిస్తుంది అన్నారు. అదేవిధంగా పట్టణంలోని . వెళ్లిన వారిలో సంగమేశ్వర మందిరం మల్లేశం గురుస్వామి,పోల వెంకటేశం గురుస్వామి,బాలరాజ్ గురుస్వామి,గంగారం గురు స్వామి, సిద్దు గురుస్వామి,రాజశేఖర్ గురుస్వామి, రమేష్ గురుస్వామి,లోకేష్ గురుస్వామి,నర్సింలు గురుస్వామి, వడ్ల పాండు గురు స్వామి. సురేష్ గురు స్వామి, శ్రీనినంతరం మహానంది. మరియు ఆలంపూర్ జోగులాంబ శక్తి పీఠాన్ని దర్శనం చేసుకొని సదాశిపేటకు చేరుకోవడం జరిగిందన్నారు.1. రాచన్న గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడికట్టుకొని శ్రీశైల క్షేత్రానికి బయలుదేరిన శివ స్వాములు.

# దయాకర్ రెడ్డి కి రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీ భాహుకరణ

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 21): కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో తంబూరి దయాకర్ రెడ్డి సి కలసి రెడ్డి బిజినెస్ గ్రూప్ వారి డైరీ ని రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ హెల్త్ ప్లానర్, ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ అయినటువంటి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలేరు ముద్దుబిడ్డ తిప్పిరెడ్డి శ్యాం నరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా దయాకర్ రెడ్డిని కలవడం జరిగింది. మరియు తిప్పిరెడ్డి సందీప్ రెడ్డి, కందాల ప్రవీణ్ రెడ్డి,సొలిపురం దుర్గ రెడ్డి, కరాటే వేణు ,కాసాని కృష్ణయ్య,మరికొందరు పాల్గొనడం జరిగింది.



## మద్యం షాపులను తలపిస్తున్న..

# బెల్ట్ షాపులు..?



## పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిందిగా ప్రచారం

తెలంగాణ దినపత్రిక ఫిబ్రవరి 21,జగిత్యాల జిల్లా ప్రతినిధి జగిత్యాల పట్టణం లోని తారక రామ్ నగర్ లోని 47,48 వార్డుల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా ఓటర్ పట్టభద్రులను కలిసి ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ తారకరామా నగర్ 47,48 వార్డ్ ల ఇంచార్జి జెల్ల రవీందర్, కొండ నాగేంద్ర, తిరుపతి పాల్గొన్నారు




## మండలంలో వైన్స్ యజమానులు ఎక్కువ లాభాలకు బెల్ట్ షాప్ వాళ్ళను ప్రోత్సహిస్తున్నారు? ఎక్కువ డబ్బులు కమిషన్ల కోసం బెల్ట్ షాపులను ప్రోత్సాహిస్తున్న బోయినిపల్లి వెంకటేశ్వర వైన్స్..? పట్టించుకొని అధికారులు?

బోయినిపల్లి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని వెంకటేశ్వర వైన్స్ యాజమాన్యం రాత్రి సమయంలో బెల్ట్ షాపులకు మందు పంపించి ఎక్కువ ధరతో అమ్మిపిస్తూ బెల్ట్ షాప్ వాళ్ళను ప్రోత్సహిస్తున్నారునే విమర్శలు ఉన్నాయి. బెల్ట్ షాప్ వాళ్ళు గ్రామాల్లో కిరాణా షాపుల ముసుగులో విచ్చలవిడిగా ప్రతిరోజు మద్యం అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ యాజమాన్యం, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు?, సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు?? అని బోయినిపల్లి మండల ప్రజలు అంటున్నారు. గ్రామాలలోని బెల్ట్ షాపులలో విరివిగా మద్యం లభించడంతో యువకులు మద్యానికి బానిసలై, వాళ్ళ భవిష్యత్తును కోల్పోతున్నా, సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా నామమాత్రంగా తనిఖీలు చేస్తూ, బైండోవర్ చేసి వదిలేస్తుండడంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని గ్రామాల్లోని మహిళలు వాపోతున్నారు. మండలంలో బెల్ట్ షాపుల దందా డబ్బుల సంపాదనకు మాఫియాగా మారిందని, ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక అసలు మతలబు ఏమిటో అంతుచిక్కడం లేదు??? బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి, కొరేం, విలాసాగర్ కోదురుపాక, మానువాడ, వెంకట్రావుపల్లి గ్రామాలలోని ఒక్క ఊరులో 5నుండి 6 బెల్ట్ షాపులు రాత్రి, పగలు అనే తేడా లేకుండా మద్యం విక్రయిస్తుంటారు. బిల్ట్ షాపులు కిరాణం షాప్ల ముసుగులో మద్యం విక్రయిస్తున్న అధికారులు ఎందుకని పట్టించుకోవడంలేదు? అని మహిళలు అంటున్నారు.

లేక తీసుకుంటూ వదిలేస్తున్నారా అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో అయితే వైన్స్ షాప్ లకు దీటుగా బెల్టు షాపులలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. బెల్ట్ షాపులో ఎక్కువ డబ్బులకు అమ్ముతు మందు బాబుల జేబుకు చిల్లులు పెడుతుబెల్ట్ బాబులు మాత్రం జేబులు నింపుకుంటున్నారు.ప్రతి రోజు రాత్రి అధిక సంఖ్యలో మందు విక్రయించి వాళ్ళ అడ్డాలకు తరలించి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. బెల్ట్ షాపుల గురించి సంబంధిత అధికారులు పట్టింకకోవడం లేదని, కాబట్టి జిల్లా కలెక్టర్ అయినా చర్యలు తీసుకొని, ఈ బెల్ట్ షాప్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని బోయినిపల్లి మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## పది సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న

# ఓం ఆదిత్య గాయత్రి స్కూల్

- స్కూల్ స్థాపించి 2015 - నేటికీ,విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రుల ఆదరాభిమానాలు పొందుతున్న ఓం ఆదిత్య గాయత్రి స్కూల్
- భవిష్యత్తులో వేలాది మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాంది పలికేలా - స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్








తెలంగాణ పత్రిక ఖమ్మం/ఏన్కూర్ ఫిబ్రవరి 21: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం తిమ్మారావుపేటలో గ్రామీణ ప్రాంతలో అక్షరాస్యతను పెంపొందించేందుకు ప్రతి విద్యార్థి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అర్చనత పరిమాణాలతో విద్యనందిస్తున్న నవోదయ సైనిక్ ఏకలవ్య స్పోర్ట్స్ మరియు గురుకుల, రెసిడెన్షియల్ స్కూల్ ప్రవేశాలు పొందే విధంగా శిక్షనిస్తూ చేతిలో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్న ఓం ఆదిత్య గాయత్రి స్కూల్. గణిత వేదిక ట్యూషన్ సెంటర్ ని స్థాపించి పది సంవత్సరాలు గా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ గ్రామీణ ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గురుకులాల విశ్రాంతి సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్కూల్ సందర్శించి విద్యార్థులను ఉపాధ్యాయులను మరియు స్కూలు యాజమాన్యాన్ని అభినందించారు.

ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నుంచి ప్రతి సంవత్సరం సుమారు 20 మంది విద్యార్థులు వివిధ ప్రవేశాలలో అర్హత సాధిస్తున్నారు.ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు ప్రవేశ పరీక్షలనే కాకుండా రాష్ట్ర జాతీయ ఒలంపియాడ్ పరీక్షలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు గాను శ్రీనివాస రామానుజన్ పౌండేషన్ హైదరాబాద్ వారు ప్రిన్సిపాల్ దాసరి రమేష్ ను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుకు ఎంపిక చేసి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా బహుమతి బహూకరించారు. విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయురాలు దాసరి దివ్య ప్రశాంతిని జ్యోతిరావు పూలే అవార్డుకు ఎంపిక చేసి ట్రాస్మా రాష్ట్ర మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా ఎస్ ఆర్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్ అవార్డును బహూకరించారు

## లబ్ధి కోసమే రాజలింగమూర్తి హత్యపై కాంగ్రెస్ నాయకుల శవ రాజకీయాలు

- రాజలింగమూర్తి హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి.. నిజా నిజాలను నిగ్గు తెల్చాలి
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):** లబ్ధి కోసమే రాజలింగమూర్తి హత్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, రాజలింగమూర్తి హత్యపై సమగ్ర విచారణ జరిపించి, నిజ నిజాలను నిగ్గు తేల్చాలని బీఆర్ఎస్ మొగుళ్లపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. రాజలింగమూర్తి దారుణ హత్యను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పోలీస్ ఉన్నతాధికా రులు సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాజలింగమూర్తి హత్య కు కారణం భూ తగాదాలే అని పోలీస్ అధికారులు చెబుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మొగుళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ హత్య వెనుక ఉన్నారని అసత్యపు ఆరోపణలు చేస్తూ, కేసును పక్కదారి పట్టించాలని చూడడం దురదృష్టకరమన్నారు. రాజలింగమూర్తి హత్య కేసులో రాజకీయం చేయడం సరికాదని, ప్రజలను పక్కదారి పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలు మాట్లాడొద్దని, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిపై కానీ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కానీ అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చ రించారు. అదేవిధంగా రమణా రెడ్డి తన 40 ఏళ్ల రాజకీ య చరిత్రలో ఎక్కడ మచ్చ లేకుండా విద్యార్థి దశ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ గా పనిచేసిన ఘనత ఆయనకున్నదని, పది మందికి సహాయం చేసే గుణమున్న గొప్ప వ్యక్తి గండ్ర వెంకట రమణారెడ్డి అని, ఒక్క కుటుంబాన్ని నాశనం చేసే అంత దుర్మార్గుడు ఆయన కాదన్నారు. ఎవరి చరిత్ర ఏంటో ప్రజలకు తెలుసునని, ప్రభుత్వంలో ఉన్న మీరు న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నాం కదా అని అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

# ఇన్వెస్టిగేషన్ స్టోరీలు రాసే హక్కు జర్నలిస్టులకు ఉంటుంది

- చిన్న పత్రికలు పెద్ద పత్రికలంటూ జర్నలిజంలో ఉండవు - మీడియా స్వేచ్ఛని అడ్డుకునే హక్కు ఎవరికీ లేదు
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): తనకి దొరికిన సమాచారం మేరకు పూర్తిస్థాయిలో అన్యాయాన్ని అరికట్టడం కోసం విలేకరులు వార్త కథనాలు, ఇన్వెస్టిగేషన్ స్టోరీలు రాసే హక్కు ఉంటుందని భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్ లుఅన్నారు.జర్నలిస్ట్ రాసిన కథనాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలి తప్ప ఇలా ఫోర్త్ ఎస్టేట్ ను కించపరిచే విధంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో రాజకీయ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి చిన్న పత్రికలు.. పెద్ద పత్రికలంటూ జర్నలిస్టులను విడదీయడం సరైంది కాదని ,చిన్న పత్రికలో పనిచేసిన పెద్ద పత్రికలో పనిచేసిన మేమంతా ఒకటేనని అన్నారు. అబద్దాన్ని కప్పి పుచ్చుకోవడం కోసం జర్నలిస్టులను విడదీయవద్దని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతమైతే ఊరుకునేది లేదని, ఇప్పటికైనా పత్రిక ప్రకటన ద్వారా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షులు తడుక సుధాకర్, రాష్ట్ర హెల్త్ కమిటి మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# బోయినిపల్లిలో బీజేపీ ఎమ్మెల్సీ గెలుపు కోసం విస్తృత ప్రచారం

### - మండల అధ్యక్షుడు ఎడపల్లి పర్శరాం, అధ్యక్షతన కార్యకర్తలకు దిశ-నిర్దేశం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 21) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కరీంనగర్– ఆదిలాబాద్ – నిజామాబాద్ – మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో ,మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ సన్నహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా చొప్పదండి ప్రభారీ ( పట్ట భద్రులు) వైధ రామనుజం, టీచర్ ప్రభారీ రవిప్రకాశ్, పాల్గొనడం జరిగినది. వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.. గ్రామ గ్రామాన ఉన్న పట్టభద్రులను కలిసి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమై అంజిరెడ్డి, కి, ఉపాధ్యాయులతో మల్క కోమురయ్య, గెలుపు కై ఓటు వేసేలా ప్రణాళికలను రచించాలని బూత్ ప్రభారీలకు దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమలో బూత్ ఇంచార్జ్ లు గుడి రవిందర్ రెడ్డి , బొంగాని అశోక్ గౌడ్ , పాలోజు రాజేంద్రప్రసాద్ ,ఉదారి నర్సింహా చారి, బూత్ ప్రభారీలు గంగాధర్ చారి, గంగాధర్ గౌడ్, అమిరిసెట్టి గంగయ్య, వేణు,స్వామికుమార్, రాజేశ్, రమేశ్, సారంపల్లి రాజు, జంగం లక్ష్మణ్, బాలయ్య, పర్శయ్య, స్వదేశ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, హన్మంత రెడ్డి, రజినీకాంత్, సాయికుమార్,





అనిల్, నవీన్, వెంకటేశం, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# లొంకరామన్న జాతర మహోత్సవానికి విరాళం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని శ్రీ లొంకరామేశ్వర స్వామి జాతర కార్యక్రమనికి గ్రామానికి చెందిన గుగులోత్ రాంరెడ్డి నాయక్ రానున్న లొంకరామేశ్వర స్వామి వారి జాతర మహోత్సవానికి రూ. 100016 /- ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా శ్రీ లొంకరామేశ్వర స్వామి ఆలయకమిటీ సభ్యులు గుగులోత్ రాంరెడ్డి నాయక్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు రాంరెడ్డి కుటుంభంపైన వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపురి జలంధర్ ,పులి హరిప్రసాద్ ,తోట్ల అంజయ్య, నరేందర్, సత్తయ్య మల్లేష్, మనోజ్, నడిపి మల్లయ్య శ్రీధర్, నరేష్, రవి, రామకృష్ణ మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 21:ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా ఫిబ్రవరి 22 తేదీన శనివారం డిండి పోలీసు స్టేషన్లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ యస్పి కార్యక్రమాన్ని నిర్వహించానున్నారని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ఆ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి ఎస్పి ని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ఎమ్మెల్సీగా సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు.

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 21: సమస్యలపై పోరాడే వ్యక్తిగా పేరున్న సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకటేశ్వర్లు కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రం నెల్లికుదురు మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం,హై స్కూల్స్ ను శుక్రవారం ఆయన సందర్శించి ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను అభ్యర్థించారు.అనంతరం మండల బిజెపి నాయకులు జిల్లా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా మండలానికి వచ్చిన వెంకటేశ్వర్లును శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ నల్లని పాపారావు,చట్ల



సంతోష్,ఎం.రామచంద్రు, పెరుమాండ్ల శివ సాయి గౌడ్,రమేష్,సురేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకకు హాజరై, ఆశీర్వదించిన తుంబూరి దయాకర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 21): ఖమ్మం రూరల్: స్థానిక జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన దుంపల వినోద్ కుమారుడి పుట్టిన రోజు వేడుకకు హాజరై బాబుని ఆశీర్వదించిన మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి , మరియు మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్రుఖాలీ ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడ ఈరియా మాట్లాడుతూ.. కొత్తగూడ మండలంలోని గిరిజన బంజారా నాయకులు, యువకులు ఏర్పాటు చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొని, వారి ఆశీస్సులు గిరిజన బంజారా బిడ్డల పైన ఉండాలని, అలాగే సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మంలోని సారాంశాన్ని బంజారాలకు వివరించారని అన్నారు. బంజారా బిడ్డల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవలాల్ జయంతి వేడుకలను, చాలా గొప్పగా నిర్వహించడం ప్రశంసించ తగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడా మండల బంజారా బిడ్డలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని" జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు దాతలు రావుల స్వరూప్ 5000/ పాఠశాల గణిత ఉపాధ్యాయులు కొనతం వెంకట రెడ్డి 3000/ వెచ్చించి విద్యార్థులు 50 మందికి చేతి వ్రాత నోటు పుస్తకాలను అందించారు విద్యార్థులను ఉద్దేశించి అధ్యక్షుడు జీలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్ల ప్రభాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాతృభాషపై మక్కువ కలిగి ఉండాలని విద్యార్థులు భాషలో చక్కగా చదవడం మరియు చేతివ్రాతలో నైపుణ్యం సాధించి తద్వారా పూర్తిస్థాయి విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలని ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు కార్యక్రమంలో కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు చిత్రం విశ్వనాథ్ పూర్ణచంద్రరావు పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు బి బికోజి ఎం బాలు




ఉపాధ్యాయులు పి వీరబాబు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి జానయ్య హాశ్మన్ భానుమతి శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు పిడి యాదగిరి లాల్ విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కుంకుమ అర్చనలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక ) మందమర్రి మండలం తిమ్మాపూర్ జగధంబేశ్వర ఆలయంలో కుంకుమ ఆర్చనలో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికనదుర్గ దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిఆలయంలో నూతనంగా ప్రతిష్టంచనున్న దేవత మూర్తులను,యాగశాలను దర్శించిన ఎమ్మెల్యే



# బోయినిపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం

### - కార్యకర్తలకు దిశ-నిర్దేశం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో నరేందర్ రెడ్డి,కే మా మద్దతు అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి మాట ఇచ్చిన ప్రకారం బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు"కార్యకర్తలు,ఈ రోజు బోయినిపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి నిజామాబాద్ –మెదక్ – ఆదిలాబాద్ – కరీంనగర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి, గెలుపు కొరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశ – నిర్దేశం చేసిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21 ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గంభీరావుపేట్ మండలం లోని పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో కలిసి ప్రచార నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు నెలకొల్పే 5000 మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత చదువులు నేర్పించి డాక్టర్లుగా ఇంజనీర్లుగా తీర్చిదిద్దినటువంటి ఘనత ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిది ఎలాంటి రాజకీయ పదవులు లేకున్నా ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన విద్యా వేత్త



నరేందర్ రెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాలను సీనియర్ నాయకులు బోలుమల్ల సదానందం దండి రవీందర్ దామెర సత్యం పులి సుధీర్ స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ ఆర్ నారాయణ ఇబాదుల్లా ఖాన్ దేవరాజ్ మామిడి శ్రీకాంత్ ఎన్ వెంకటేష్ ఉపాధ్యాయులు మరియు పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వివాహ శుభకార్యానికి హాజరైన బీజేపీ పార్టీ నాయకులు

మంగపేట,ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) మండలంలో చెరుపెల్లి (కొత్తపేట)గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ మండల ఉపాధ్యక్షులు దిడ్డి రమేష్ కుమారుని వివాహ రిసెప్షన్ కు శుక్రవారం మండల బిజెపి పార్టీ నాయకులు హాజరై నూతన వదు వరులను ఆశీర్వాదించారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి లింగంపెల్లి శ్రీనివాసరావు మండల పార్టీ మాజీ అధ్యక్షులు పల్నాటి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి చల్ల రాంకీ బీజేవైఎం మండల అధ్యక్షులు గుండు రాజేష్ కట్టుకోజు ప్రశాంత్ మల్లారెడ్డి కర్రీ శ్రీను వద్ది కార్తీక్ మీడియా ఇంచార్జి నవీన్ పాల్గొన్నారు.



# లక్ష్యాలకు దూరంగా పర్యావరణ పరిరక్షణ సదస్సులు

ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ఐక్యరాజ్యసమితి గత సంవత్సర కాలంలో నాలుగు సదస్సులు జరిపింది. అందులో ముఖ్యమైనది, నవంబర్–డిసెంబర్ (2024)లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్–సి.ఒ.పి)–29. అది 'బాకు' నగరం (అజర్ బైజాన్)లో జరిగింది. ఈ నగరం వింతగా సముద్రమట్టం కంటే కిందనుండే ప్రదేశం. వాతావరణ తీవ్రతలకు వేగంగా గురయ్యే ప్రదేశాలలో ఇదొకటి. ఈ సమావేశాలు 2023లో జరిగిన దుబై నగర (అరబ్ ఎమిరేట్స్) కాప్–28కి కొనసాగింపుగా జరిగాయి. అదేవిధంగా 2024లో జీవ వైవిధ్యత సంరక్షణపై కొలంబియాలోనూ, భూముల ఎడారీకరణ, కరువుపై సౌదీ అరేబియాలోనూ, ప్లాస్టిక్ వాడకంపై దక్షిణ కొరియాలోను చర్చలు జరిగాయి. ఈ సదస్సులలో వివిధ దేశాల (193) ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణయ నిపుణులు, పరిశ్రమాధిపతులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాల ద్వారా అనుకొన్న లక్ష్యాలు సాధించే దిశగా అన్ని దేశాలు కృషి చెయ్యాలని, వాటికి తగిన సాంకేతికాలు, ఆర్థిక దన్ను సదరు దేశాల మధ్య విస్తరించబడాలని ఐక్యరాజసమితి ప్రణాళిక రూపొందించింది. ఈ నాలుగు సదస్సులు ఎప్పటిలాగే లక్ష్యాలకు దూరంగానే ముగిశాయి. ఈ నాలుగు అంశాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. జీవ వైవిధ్యతకు కలుగుతున్న సంక్షోభం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉంది. అలాగే పర్యావరణ పరిరక్షణలో కీలకమైన సాంకేతికాల వినియోగంతో ముడిపడి వుంది. ప్లాస్టిక్ వాడిక సామాజిక అంశాలు, భూ భాగాల క్షీణత కూడా పర్యావరణ పరిరక్షణతో ముడిపడి వున్నది. వీటివల్ల వలస వాదుల పీడనకు గురైన జాతులు, వర్ధమాన దేశాలు (బీద దేశాలు) అధికంగా నష్టపోతున్నాయని అర్ధమౌతూనే వుంది. ఈ సంక్షోభాలు తీవ్రమౌతూనే ఉన్నాయి. ప్రపంచం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతున్నదని అనుభవాలు తెలుపుతూనే ఉన్నాయి. ఈ రకమైన చర్చలు గత 35 సంవత్సరాలుగా వివిధ దేశాల్లో జరపటం ఆనవాయితీగా మారింది. ఆచరణకు నోచుకోని తీర్మానాలను రూపొందించటమూ మానటం లేదు.గత సంవత్సరం జరిగిన ఈ నాలుగు సమావేశాల చర్చలు కూడా సమస్య పరిష్కార దిశలో లేవనే చెప్పాలి. ఒకవేళ పరిష్కారాలు సూచించినా, అవి ఆచరణకు అనుకూలమైనవని ఎక్కువ మంది భావించలేకపోతున్నారు. కారణమేంటి? ధనిక దేశాలకు, పేద దేశాలకు మధ్య ఉన్న అవసరాలు, అవకాశాలు భిన్నంగా ఉండటం ముఖ్య కారణమని తెలుస్తూనే ఉంది. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాలు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడంలేదు. దానికి ముఖ్య కారణం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉన్న 'పోటీ', రాజకీయ ఎత్తుగడలు, ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే హస్వ దృష్టి. అలాగే పూర్తిగా కార్పొరేట్ల పరిష్వంగంలో చిక్కుకున్న ప్రభుత్వాధినేతలు.కొలంబియాలో జరిగిన జీవ వైవిధ్యతను కాపాడుకొనే చర్చలు విఫలం కావటానికి మూలం, భూ వనరులను, సాంకేతికాలను వినియోగించే విధానాల పరమైన విభేదాలు. దక్షిణ కొరియాలో జరిగిన ప్లాస్టిక్ వినియోగం వల్ల వాటిల్లే ప్రమాదంపై చర్చల్లో వాణిజ్య కార్పొరేట్లకు పర్యావరణ ఉద్యమకారుల మధ్య అంతరం. అలాగే "బాకు" నగరంలో జరిగిన చర్చల్లో, పెట్రోలు ఉత్పత్తి దేశాల మధ్య, బొగ్గుపై ఆధారపడుతున్న దేశాల మధ్యనున్న విరుద్ధ అవగాహనలు, సాంకేతికాల విస్తరణకు సిద్ధపడని కార్పొరేట్ సంస్థల అభిప్రాయాలు%ొ%వెరసి సరైన తీర్మానాలకు నోచుకోలేదు.ప్లాస్టిక్ ఎగుమతుల వల్ల ఆర్థిక లబ్ధి పొందుతున్న దేశాలు, తమకు అనుకూలమైన ప్రతిపాదలను చేశారు. అలానే శిలాజ ఇంధనాలు (పెట్రోలియం) ద్వారా ఆర్థిక వ్యవస్థను నడిపే దేశాలు వాటి నియంత్రణ విషయంలో సుముఖంగా లేవు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు కావాల్సిన ఆర్థిక సహకారమిచ్చేందుకు మిగతా దేశాలు సుముఖంగా లేవు. అనగా సాలీనా 700 బిలియన్ డాలర్ల ఖర్చుకు జీవ వైవిధ్యత వున్న బడుగు దేశాలు వెనకాడుతున్నాయి. వాతావరణ తీవ్రతల్ని అదుపులో ఉంచేందుకు కావాల్సిన 1.3 ట్రిలియన్ డాలర్ల సహాయాన్ని ధనిక దేశాలు ఇవ్వటానికి సిద్ధంగా లేవు. పైగా ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార వ్యవస్థలు (ధనిక దేశాల్లోవి) ఈ నిధిని సమకూర్చే విధంగా ప్రయత్నం చేయగలవని, అప్పటి వరకు కేవలం 300 బిలియన్ డాలర్లకు అందించగలమని ధనిక దేశాల ప్రతినిధులు చెప్పారు. ధనిక దేశాలకనుకూలంగానే తీర్మానాలు రూపొందాయి. అయినా ఆ నిర్ణయాలు ఆచరణలో అమలుకావడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది.కోపెన్‌హెగెన్, డెన్మార్క్ (2009) సదస్సుల నిర్ణయం ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు, 2020 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు 100 బిలియన్ డాలర్ల నిధి సమకూర్చాలి. అయితే ఆ నిధి 2022 వరకు కూడా సమకూర్చబడలేదు. తరువాత అందించిన నిధితో అనుకున్న ప్రణాళికలను అమలు చెయ్యటంలో విఫలమైనాయి. కొనసాగింపుగా జరిగిన పారిస్ సదస్సు నిర్ణయాల అమలు అమెరికా వలన వెనకబడిపోయింది. కాప్ 28 (దుబై) ప్రకారం నిధి సమకూర్చటంలో అభివృద్ధి చెందిన దేశాల పాత్రను స్పష్టంగా తేల్చబడ్డది. ఆ సమావేశానికి అధ్యక్షుడైన సుల్తాన్ అహ్మద్ ఆల్బర్ (యు.ఎ.ఇ పారిశ్రామిక మంత్రి, అబుదాబి ఆయిల్ కంపెనీ యజమాని) తన వ్యక్తిగత పలుకుబడితో నిధికి తగిన వనరులను సమకూర్చటం మొదలెట్టాడు. ఈ నేపథ్యంలో కాప్ 29 సమావేశం 1.3 ట్రిలియన్ డాలర్ల నిధిని సమకూర్చాలని ఎక్కువ దేశాలు (భారత దేశంతో సహా) కోరాయి. ఆ నిధిని 2030 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు అందించాలని తీర్మానించాయి. కాని అభివృద్ధి చెందిన దేశాలు కేవలం 300 బిలియన్ డాలర్ల నిధినే 2035 నాటికి సమకూరుస్తామని తేల్చాయి.మరి వర్ధమాన దేశాల ఆచరణ ఎలా వుంది? దానికి ఉదాహరణగా భారతదేశ అనుభావాన్ని చూద్దాం. మాంట్రియల్ (కెనడా) సమావేశం (2009) నుండి ఈ చర్చల్లో భారతదేశం పాల్గొంటూనే ఉంది. ఆ తీర్మానంలో పేర్కొన్న "ఓజోన్ పొర రక్షణ" కార్యక్రమానికి తగిన ప్రణాళికల్ని అమలు జరుపుతామని నొక్కిచెప్పింది. అయితే అది అమలు చెయ్యటంలో చాలా దేశాల మాదిరి భారతదేశం వెనకబడ్డది.శిలాజ ఇంధనాల వాడకంలో, వ్యవసాయ రసాయనాల వినియోగంలో, క్లోరోఫ్ల్యూరో కార్బన్లను నియంత్రించటంలో విఫలమైంది. అందుకే ఇప్పుడు 1.3 ట్రిలియన్ డాలర్ల నిధి కోసం, సంక్షోభపు అంచుల్లోకి నెట్టబడ్డ దేశాల మాదిరిగా ఎదురు చూస్తున్నది. అందులో 600 బిలియన్లు గ్రాంట్ రూపంలోనూ, టెక్నాలిజీల పరంగానూ ఉండాలని కోరుతున్నది.

# బతుకమ్మ చీరల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం

## - టిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి సవాల్




సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక పేరుతో తమపై చేసిన విమర్శలపై టిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, టెక్స్టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్ లు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఇతర నేతలతో కలిసి స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. ఐక్య వేదిక అంటే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందించాలో ఆర్డర్ ఎలా తీసుకు రావాలో తదితర అంశాల గురించి మాట్లాడాల్సి ఉండగా, వ్యక్తిగత విషయాల్లోకి వెళ్లి మాట్లాడ్డం ఆక్షేపనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పు కొని మాట్లాడినట్టుగా ఉందని విమర్శించారు. ఏడాది కాలంగా వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు లేక చతికిలబడిన విషయాన్ని పేర్కొంటూ బకాయిల విషయాన్ని ప్రస్తావించామన్నారు. బకాయిల విషయంలో పొంతనలేని అంకెలు చెప్తుండగా వాస్తవాలు వివరించాలని కోరినట్టు తెలిపారు. యారన్ డిపోకు 200 మంది దరఖాస్తు చేసుకుంటే 75 మందికి ఇచ్చినట్టు దీన్ని సవరణ చేసి అందరికీ ఇవ్వాల్సిందిగా కోరినట్టు తెలిపారు. పాత బకాయిలు యజమానులు ఆసాములు అందరికీ ఇవ్వాల్సిందిగా పార్టీ అధ్యక్షునిగా కోరినట్లు తెలిపారు. దీనికి బదులుగా తనపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. తనపై ఆరోపణలు చేసిన వారికి ఎన్ని సంఘాలు ఉన్నాయో అందరికీ తెలుసన్నారు. వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తే సహించననీ హెచ్చరించారు. గత ప్రభుత్వం చెల్లించిన బకాయిలు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చెల్లించిన బకాయిల విషయంలో నిజాలు నిగ్గు తేల్చడానికి బహిరంగ చర్చకు తాము సిద్ధమని చక్రపాణి సవాల్ చేశారు. అంబేద్కర్ చౌక్ లేదా గాంధీ చౌక్ వద్ద చర్చకు తాము సిద్ధమన్నారు.టెక్స్టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నేత కార్మికుల బలవన్ మరణాల నేపథ్యంలో టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఇక్కడి పరిశ్రమకు చేయూత ఇవ్వడానికి, కార్మికుల కడుపు నింపడానికి ఏ ఏ మార్గాలు ఉన్నాయో ఆలోచించిన నేపథ్యంలో బతుకమ్మ చీరల ఆర్డర్ అనేది వచ్చిందన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చెందుతే ఇక్కడ ఉండే అన్ని వర్గాలు బాగుపడతాయని పేర్కొన్నారు. పార్టీలుగా విడిపోదామా ఇక్కడి బతుకులు బాగు పడేట్టుగా కలిసుందామా ఒకసారి ఆలోచించాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో మొత్తం మీద 3312 కోట్లు బతుకమ్మ ఆర్ వి ఎం తదితర ఉత్పత్తులకు సంబంధించి నిధులు వచ్చిన విషయాన్ని వెల్లడించారు. ఇవన్నీ కూడా వస్త్ర పరిశ్రమలోని అన్ని వర్గాల వారి కోసం ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. 270 కోట్లు గత ప్రభుత్వం ఎగ్గొట్టి పోయింది అన్న విషయాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యక్తులు మారినా ప్రభుత్వంలో అధికారులు మారరు అని వివరించారు. అన్ని శాఖల సమన్వయమే ప్రభుత్వమని పేర్కొంటూ సమయాభావం వల్ల, సాంకేతిక కారణాల వల్ల బిల్లుల చెల్లింపు గత ప్రభుత్వానికి సాధ్యం కాలేదు అన్నారు. బకాయిల విషయంలో ఆరోపణలు చేసే ముందు అధికారులను బకాయిలకు సంబంధించి ఒక పత్రాన్ని విడుదల చేయిస్తే నిజాలు బయటపడతాయని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతుందని, కెసిఆర్, కేటీఆర్ హయాంలో అవుతే పరిశ్రమ వర్గాలు వారి దగ్గరికి వెళ్లి బకాయిలు చెల్లించాలని పలుమార్లు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ తొలి బడ్జెట్ లోనే చేనేత జోలి శాఖకు 1200 కోట్లు కేటాయించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇందులో ఆకునూరు శంకరయ్య. వెంగళ శ్రీనివాస్. కుంభాల మల్లారెడ్డి. శ్రీనివాస్ . రాజు. గడ్డం భాస్కర్ తుమ్మ రాజు పోచ వెని ఎల్లయ్య సబ్బని హరీష్ పాల్గొన్నారు

# వాత్సల్య ఫార్మసీ కళాశాలలో ఘనంగా స్వాగత ఉత్సవాలు






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21 వాత్సల్య ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే శుక్రవారం రోజున సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వారిలో ఉండే భయాన్ని తొలగించి వారికి మార్గదర్శకులుగా ఉండాలని కోరారు ప్రతి విద్యార్థిలో ఏదో ఒక టాలెంటు ఉంటుందని దానిని ఉపయోగించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని,ప్రతి విద్యార్థిలోను ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని,వారి యొక్క సృజనాత్మకత ను వెలికితీయడానికి వాత్సల్య కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.తదనంతరం కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..వాత్సల్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారని,ఈ సంవత్సరం విద్యార్థులను కూడా విదేశాలు పంపించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని,స్వాగత వేడుకల సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మా కళాశాలలో చదివే విద్యార్థులకు ఉద్యోగాలను ఇప్పించుటకు మా కళాశాల ఎప్పటికీ ముందు ఉంటుందని చెప్పారు.కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.మిస్ రోజెస్ మిస్సెస్ రోజెస్ ఈ స్వాగత వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు తమ ఆటపాటలతో ఆహుతులను అలరించినారు.గాయకుడు మధుకర్ పాట ఎంతో మధురంగా పాడి అందరికీ ఉత్తేజాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాత్సల్య ఫార్మసీ ప్రొఫెసర్ శ్రీధర్ బాబు, ఫార్మాసూటికల్ అనాలసిస్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అవిరె%శీ%డ్ల సునీల్, ఫార్మాసోటిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ బల్ల భవాని,వాత్సల్య బి.ఫార్మసీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంయుక్త ,మనీషా,నరేందర్ రెడ్డి, నర్మద, జి.వెంకటేష్, ప్రిన్సిపాల్ వెంకట సురేష్ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వి.రెడ్డి వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ గొల్లపెల్లి సురేష్,ప్రగతి, నిఖిల, పరమేశ్వరి,గోపాలకృష్ణ,రేఖనాగమల్లేష్,సుబ్బురు ఆంజనేయ మిత్ర మరియు వాత్సల్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతిక కార్యక్రమాలతో అలరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులు చక్కగా చదివి, అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 21శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చదువుకోవడానికి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని చెప్పారు. గురువారం నిర్వహించిన వార్షికోత్సవానికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా గణితం పై కొన్ని ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టారు. సరైన విధంగా గణిత సమస్యలను పరిష్కరించిన విద్యార్థులకు చాక్లెట్లు అందజేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటగది నిర్మాణానికి సంబంధించి ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ పనుల పూర్తి చేయడానికి అంచనాల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్,భవిత కేంద్రంలోని బాలబాలికలకు ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో చక్కగా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. స్థానిక కేడిఆర్ నగర్ లోని మండల విద్యాధికారి కార్యాలయంలో భవిత (ప్రత్యేక అవసరాల బాల బాలికల జిల్లా వనరుల కేంద్రం) కేంద్రం ను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. భవిత సెంటర్లో ఉన్న చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు పంపడానికి అన్నిరకాలుగా అవసరమైన విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాల బాలికలకు ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో శిక్షణ అందించి ఇతర పిల్లలతో సమానంగా విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాలకు స్పీచ్ థెరపీ కి సంబందించిన పరికరాలు అందిస్తానని కలెక్టర్ చెప్పారు. ఫిజియోథెరపీకి సంబంధించి వైద్య శాఖ నుంచి థెరపిస్టును పిలిపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు యుగంధర్, శేఖర్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, భవిత కేంద్రం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పిఎంఎస్ఆర్ఐ కింద మంజూరైన నిధులు ఖర్చు చేసి నివేదికలు ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 21 )శుక్రవారం విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.పిఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద ప్రతి సంవత్సరం పాఠశాలల్లో మౌలిక వసతులు , క్షేత్రస్థాయి పరిశీలనల కొరకు విడుదలైన నిధులు ఖర్చు చేసి యూటిలైజేశన్ సర్టిఫికెట్ పంపాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ గ్రీన్ స్కూల్, ఆత్మ రక్షణ, క్షేత్ర స్థాయి పరిశీలన, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్, సైన్స్ బడ్జెట్ వినియోగంపై సమీక్షించడం జరిగింది. నిధులు ఖర్చు చేసి నివేదిక ఇవ్వాలని, ఆపార్ నమోదు సైతం త్వరగా పూర్తి చేయాలని యం. ఈ. ఒ లను ఆదేశించారు.జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మండల విద్యా అధికారులు, పి.యం శ్రీ ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్ సమన్వయ సమావేశం



తెలంగాణ పత్రిక చిన్నశంకరంపేట: ఉపాధి హామీ పనులను సోషల్ ఆడిట్ అధికారులతో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దామోదర్ సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో చేసిన పనులకు తనిఖీ చేసి నా తర్వాత అధికారులు, సోషల్ ఆడిట్ మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో దామోదర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు రాజ్ కుమార్, వెంకట సాయి, ఆడిట్ అధికారి ఎస్ఆర్పిసోషల్ ఆడిట్ సమన్వయ సమావేశం. ఉపాధి హామీ సోషల్ ఆడిట్ అధికారులతో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దామోదర్ సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో చేసిన పనులను తనిఖీ చేసిన అధికారులు, సోషల్ ఆడిట్ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ లయంలో నిర్వహించారు ఈ రోజు నుండి తనకి బృందాలుగా ఏర్పడి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీవోలు రాజ్ కుమార్, వెంకట సాయి, ఆడిట్ అధికారి ఎస్ఆర్పి రవి, డిఆర్పీలు విఎస్ఏలు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, రాము తండా గ్రామానికి చెందిన, టీఎస్ 26 టి 2690 నెంబర్ గల, భూక్యమన్యకు చెందిన ట్రాక్టర్, అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా సీజ్ చేసి, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు, గూడూరు సబ్ ఇన్ స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## నేడు భైంసా కు కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రాక



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 21:- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు భైంసా కి కేంద్రమంత్రి, బి జెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రానున్నారని ఎమ్మెల్యే రామా రావు పాటిల్ తెలియజేశారు. సాయంత్రం 4నాలుగు గంటలకు ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజ కవర్గ కార్యకర్తలు, పట్ట భద్రుల ఓటర్లతో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ గోడం నగేష్ తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు హాజరవుతా రన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిస రిగా సమావేశానికి హాజరుకావాలని ఎమ్మెల్యే రామారావు పాటిల్ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): గుండ్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ కర్నూరి కట్టయ్య కుమారుడు నాగరాజు హారిక లా వివాహ వేడుక గిర్ని బావి కనిష్క ఫంక్షన్ హాల్ లో జరగగా జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు,ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వెజ్ బిర్యానీలో చికెన్ ముక్క.. కంగుతిన్న కస్టమర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21వెజ్ బిర్యాని ఆర్డర్ చేస్తే.. అందులో చికెన్ ముక్క వచ్చిన ఘటన నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ హెూటల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన సుధాకర్రెడ్డి కుటుంబంతో కలిసి శుక్రవారం వంశీ హెూటల్కు వెళ్లాడు. రెస్టారెంట్లో వెజ్ బిర్యానీ ఆర్డర్ చేశాడు. అయితే వెజ్ బిర్యానీలో చికెన్ ముక్క దర్శనమివ్వడంతో కస్టమర్ అవాక్కయ్యాడు. అనంతరం సిబ్బందిని ప్రశ్నిస్తే.. పొరపాటున చికెన్ ముక్క వచ్చిందని సర్దిచెప్పడం గమనార్హం.





# పూజలకు నోచుకోని నిరుమామిడి మఠం శివాలయం

### మఠంలో సన్యాసులకు బదులు సమాధుల పక్కన సంసారాలు చేస్తున్నారా?

### - కబంధ హస్తాల్లో పీఠాధిపతుల భూములు!-శివయ్యా... కాపాడుకోలేవా?-44 ఎకరాల దేవాలయ భూములు అన్యాక్రాంతం





తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :కేశంపేట మండలంలోని నిరుమామిడి మఠం శివాలయం దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న 44 ఎకరాల భూములు అక్రమించబడుతున్నాయని ఆరోపణలు వెలువడుతు న్నాయి. ఆలయ భూములకు సంబంధించిన రికార్డులను వక్రీకరించి నకిలీ వారసులు స్వాధీనం చేసుకున్నారని మండల ప్రజలు, హిందూ ధార్మిక సంఘాలు ఆరోపిస్తున్నారు.

**భూములపై నకిలీ వారసుల ఆధిపత్యం!**

మఠానికి సంబంధించిన భూములపై మఠం చంద్రశేఖర్, సిద్దేశ్వర్, బసవేశ్వర్, కోటేశ్వర్, మహేశ్వర్, అమర్నాథ్, శివకుమార్ వంటి నకిలీ వారసులు హక్కులు చెబుతూ స్వాధీనం చేసుకుంటున్నారు. సన్యాసులుగా ఉండాల్సిన వీరు, మఠంలోనే సంసారాలు సాగిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**దొంగ ఓ.ఆర్.సికు సహకరించిన అప్పటి పట్వారి**


సర్వేనెంబర్ 777, 781, 783, 784 నెంబర్లలో ఉన్న భూములను పీఠాధిపతులకు చెందిన భూములుగా తారుమారు చేసి దొంగ ఓ.ఆర్.సి పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పటి పట్వారి, రెవిన్యూ అధికారుల సహకారంతో ఈ అక్రమతలు జరిగాయని అంటున్నారు.




**ప్లాట్లుగా విక్రయం - శివాలయం వృద్ధికి నోచుకోని స్థితి**

భూములను ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్లాట్లుగా మార్చి విక్ర యించేస్తున్నారు. ఈ భూములలో కొన్ని విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి వినియోగించగా, మిగిలిన భూములను యథేచ్ఛగా విక్రయించి కోట్లాది రూపాయలను స్వాహా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.





**ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

హిందూ ధార్మిక సంఘాలు, మండల ప్రజలు ఈ అక్రమాలను అరికట్టాలని, శివాలయ భూములను తిరిగి దేవాదాయ శాఖకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. న్యాయం జరిగే వరకు నిరంతర పోరాటం చేస్తామని, అవసరమైతే మానవ హక్కుల కమిషన్, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు. ఫిర్యాదుదారులు, గోనె నాగేశ్వర్, హిందూ ధార్మిక సంఘాలు, మండల ప్రజలు.

## భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితులైన ఆదివాసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం

### - ఆదివాసి సంఘాల జె ఎ సి జాతీయ అధ్యక్షులు చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్





పినపాక, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక ) హైదరాబాద్ ప్రజా భవన్ లో ప్రజాదర్బార్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలి ప్రజాదర్బార్ లో. బి టి పి ఎస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన ఆదివాసీలకు 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు గత ప్రభుత్వం కె సి ఆర్ నాయకత్వంలో ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగినది. గిరిజన భూములపై గిరిజనేతరులకు కాస్తు లో ఉన్నట్లు తప్పుడు రికార్డులు సృష్టించి గ్రామస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు ప్రభుత్వం కేటాయించిన భూమి ఖరీదు మొత్తం సొమ్ము రూపాయలు 400 కోట్లు దిగమింగినారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులను శిక్షించి నష్టపోయిన ఆదివాసీలకు భూమి ఖరీదు తో పాటు కుటుంబానికి ఒక ఉద్యోగం, ప్రత్యేక ప్యాకేజీ, గృహ నిర్మాణం మరియు పునరావాసం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మెమోరాండం ఇవ్వడం జరిగినది వారు సానుకూలంగా స్పందించి తక్షణమే విచారణ జరిపించి ఆదివాసీలకు న్యాయం చేస్తానని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చినారు. బి టి పి ఎస్ పరిధిలో ఉన్న ఆదివాసి బాధితులు కుంజ వెంకటరమణ, చిడెం నాగేశ్వరరావు, పూనెం జయ గోపాల్, కుంజా నాగేశ్వరరావు, మడకం పెంటయ్య, కుంజ ఆదిలక్ష్మి, పూనెం విజయలక్ష్మి, మడకం నాగమణి, కొడె%శీ% నరసమ్మ, ఏనిక మంగమ్మ, మునిగల శారద, సోలం రోజ, బొగ్గం శిరీష, పాయం నిరోషా, కారం మమత, జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను,, పోలిశెట్టి హరీష్, కొమరం శేఖర్, బిల్లం సాంబశివరావు, జట్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు..

## మోజర్ల ఉద్యాన కళాశాలను సందర్శించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి:పెద్దమందడి మండలం మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులతో మాట్లాడి ఉద్యాన కళాశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాల్సిందిగా ఎమ్మెల్యే వారికి సూచించారు. కార్యక్రమంలో డి సి సి బి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ సైదయ్య, అధ్యాపకులు, జడల శంకర స్వామి, జే. శ్రీనివాసులు, షహనాజ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం జగదీష్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే.



తుర్కపల్లి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు బొల్లారం జగదీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి నాగారంలోని కీర్తి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆసుపత్రికి వెళ్లి బొల్లారం జగదీష్ ను పరామర్శించారు .ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు . ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నాగారంలోని కీర్తి హాస్పిటల్ లో జగదీష్ చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి జగదీష్ ను పరామర్శించారు.ఈ సందర్భంగా అతని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి




### - జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): మాల్ ప్రాక్టీస్ కుతావు లేకుండా జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరెట్ జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధతో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 43 పరీక్షా కేంద్రాల్లో 20595 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 9770, సెకండ్ ఇయర్ 10815 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉ ఓడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్, రెవిన్యూ అబ్దుల్ హమీద్ ఆర్డీఓలు సధానందం, చంద్రకళ, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్వాన్ కుమార్ ,విద్యుత్ శాఖ ,ఆర్టీసీ, పోస్టల్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కంటైనర్ ఢీకొని వ్యక్తి మృతి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 21: లారీ డ్రైవర్ అతివేగం అజాగ్రత్తతో స్కూటీ కొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి. వివరాల ప్రకారం మిర్యాలగూడ నందిపాడు బైపాస్ జంక్షన్ వద్ద శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో పి. భారతయ్య ( 83) అను వ్యక్తి స్కూటీ నడుపుతూ రోడ్డు క్రాస్ చేస్తుండగా గుంటూరు నుండి హైదరాబాద్ కు అతివేగంగా వెళుతున్న లారీ అదుపుతప్పి స్కూటీని ఢీ కొట్టడంతో భారతయ్య అక్కడికక్కడే మృతి చెందారు.కంటైనర్ స్పీడ్ కంట్రోల్ కాకపోవడంతో అక్కడే ఉన్న ఆటోను,రెండు డీసీఎంలను ఢీ కొట్టింది. డీసీఎం డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కంటైనర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ.రాంబాబు వివరాలు తెలిపారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి21(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట, దుంపలపల్లి, లచ్చపేట, గంభీర్ పూర్ పలు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక మండల విద్యాశాఖాధికారి జోగు ప్రభుదాస్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సన్నద్ధం అవుతున్నారో అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి ఒక తొలిమెట్టు, అని బాగా కష్టపడి చదివి శత శాతం ఉత్తీర్ణత, సాధించాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకోవాలని వేకువజామున చరవానితో మేల్కొల్పాలని, శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి కార్యక్రమాల అమలు తీరు, అపార్ జనరేషన్, ఎండిఎం నిర్వహణ గ్రాంట్స్ వినియోగం తదితర అంశాలను పరిశీలించారు.

## 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



తెలంగాణ పత్రిక చారకొండ మండలంలో వేరువేరుగా 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకొంది. ఎన్ ఫోర్స్ డీటీ రాఘవేందర్ రెడ్డి కథనం ప్రకారం పక్కా సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్ ఫోర్స్ మెంట్, టాస్క్ ఫోర్స్ -2 డీఎస్పీ వెంకటేశం, సీఐ పాండరి, ఎస్ఐలు వెం కటేశ్వర్ రావు ,సాంబశివుడు ఆధ్వర్యంలో మండలంలోని సారంబండతండాకు చెందిన నవీన్ తన బొలెరో వాహనంలో గోకారం, సారంబండతండా గుట్టల మధ్య 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నింపుతుండగా పట్టుకొన్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో శారదమ్మ తన ఇంట్లో ఆక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకొన్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మండల కేంద్రంలోని రేషన్ షాపులో భద్రపరిచినట్లు ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ ఫిర్యాదు మేరకు బోలెరో వాహనంతో నవీన్, శారదమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలంగౌడ్ తెలిపారు. వారివెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ ఎం ఎల్ సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి



చర్ల ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు నూప రమేష్ అన్నారు. ఫిబ్రవరి 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను శాసన మండలికి పంపాలని బీజేపీ మండల అధ్యక్షులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరొత్తం రెడ్డి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, శాసన మండలిలో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలన్నారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరా లుగా సమస్యల్లో ఉన్నారని గెలిపిస్తే వాటిని పరిష్కారానికి కృషి చేస్తారని అన్నాడు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చి బీజేపీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 21, (తెలంగాణ పత్రిక) వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మునగాల మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవిలో అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడకుండా తగు చర్యలు గైకొనుటకు తగు ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏ గ్రామాల్లో నీటి సమస్య ఉంటుందో ఆ గ్రామాల్లో అధికారులు ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీన్ దయాలు, నీటి శాఖ డిఈ ఆనంద్, ఏఈ రుత్విక్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఏఈఓ, తదితరులు పాల్గొన్నారు.



# కామన్ మ్యాన్ నే... కార్పొరేట్ మ్యాన్‌ను కాదు..

## పట్టభద్రుల అభివృద్ధే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నా

### - మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి -విద్యను వ్యాపారం చేయలేదు సేవ చేస్తున్నా - ట్రస్మా బలపరిచిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



సిద్దిపేట, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): విద్యను వ్యాపారం చేయలేదని సర్వీస్ చేస్తున్నానని మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం రోజు సిద్దిపేట ప్రెస్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు తన గెలుపు కోసం వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేలకోట్ల సంపాదించే కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి పార్టీలో కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుత లేదన్నారు. తనను గెలిపిస్తే 6 సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా కోచింగ్ ఇచ్చి... పట్టభద్రుల అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వేల కోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారని పట్టబద్రులు ఆలోచించాలన్నారు. పట్టభద్రులను ఓటు అడిగే నైతిక విలువ లేని వారు కూడా ఈరోజు ఓట్లు అంటూ వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కయని అన్నారు 272 మండలాలు తిరిగిన వ్యక్తి తానని ప్రతి వారి సమస్యను తెలుసుకున్నానని ముఖ్యంగా జూనియర్ లాయర్లకు స్టైఫండ్ ఇచ్చేలా కృషి చేస్తానని ప్రైవేట్ టీచర్లకు ఐదు లక్షల ఆరోగ్య భీమా ఐదు లక్షల ఇన్సూరెన్స్ వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించడంలేదన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు సంబంధించిన నిధులు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా పత్రిక సోదరులకు ఇస్తానన్న హామీలు కూడా తుంగలో తొక్కారని తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే పత్రిక విలేకరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావచ్చు... వాళ్ళ పిల్లల చదువుల్లో రాయితీలను కావచ్చు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఉన్న డబ్బును కాపాడడానికి ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించండి అని అన్నారు. ఈ ఎలక్షన్లు ముఖ్యంగా కామన్ మ్యాన్ కు కార్పొరేట్ మ్యానుకు మధ్య జరుగుతుందని అన్నారు. పార్టీలను చూసి గాని కులాలను చూసి గాని ఓట్లు వేయకండి సేవా గుణం ఉన్న వ్యక్తిని నేనని అన్నారు. వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు గత కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయల నగదు ప్రభుత్వం నుండి తాను ఇప్పించిన విషయం ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరిచిపోలేదని ఎక్కడికి వెళ్లినా తనకు గుర్తు చేస్తున్నారని చేసిన మేలు గుర్తుంచుకుంటామని చెబుతున్నారని అన్నారు. స్వచ్ఛమైన రాజకీయాలకు ఆరోగ్యకరమైన కోటికి చిరునామాగా నేనున్నానని పట్టభద్రుడు నమ్మకంతో గెలిపించాలని కోరారు. సిద్దిపేటలోని వివిధ పాఠశాలలోని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగిని నరసింహారెడ్డి, ట్రెజరర్ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుభాష్, శైలేందర్ జిల్లా ఉపాధ్యక్షులు,కే నారాయణరెడ్డి రాష్ట్ర సలహాదారు మరియు ట్రస్మా భాద్యులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణ పనులు వెంటనే ప్రారంభించాలి

### -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న

పినపాక, పిబ్రవరి 21(తెలంగాణ పత్రిక)గిరిజనులు, గిరిజనేతర పేదలకు ఉపాధిని కల్పిస్తున్న తునికాకు సేకరణ పనులను వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న అటవీ శాఖ అధికారులను , ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల అటవీ శాఖ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏటా జనవరి నాటికే టెండర్ల ప్రక్రియను అటవీ శాఖ పూర్తి చేస్తుందని, కానీ, ఈ ఏడాది తాత్సారం చేసిందని తెలిపారు. టెండర్ల పనులు పూర్తవ్వకపోవడంతో ఆదివాసీలు ఆందోళన చెందుతు న్నారని చెప్పారు. ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బోనస్ వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సభ్యులు కురసం సమ్మయ్య, దుబ్బ గోవర్ధన్, మాడివి రమేష్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా వాణి విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణంలో వాణి విద్యాలయం వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మండల విద్యాధికారి కృష్ణ పాల్గొన్నారు. ఆర్య సమాజ్ నల్ల సత్యదేవ్ ఈ సందర్భంగా వమాట్లాడుతూ వాణి విద్యాలయం డైరెక్టర్ మధుబాబు విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ, వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాదృక్పథంతో పాఠశాలను కొనసాగిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడని అన్నారు. పాఠశాల యాజమాన్యం సిబ్బందికి అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత టీచర్ దేవగనిక శ్రీనివాస్ మాట్లాడుతూ వాణి విద్యాలయం 1986లో స్థాపించబడి అందులో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, అలాగే వాణి విద్యాలయం అప్పటినుండి దినదిన అభివృద్ధి చెందుతూ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ క్రీడలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వాణి విద్యాలయం డైరెక్టర్ సంగని మధు బాబు, ప్రిన్సిపాల్ సరళ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

### రాష్ట్ర విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సంకేట అన్వేష్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 21:– ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో మార్పు రావాలని కోరుకోవడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రూప్ 1 పరీక్ష నిర్వహించడంతో పాటు 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. టీచర్లకు ప్రమోషన్లు కల్పించడంతోపాటు మెగా డీఎస్సీ నిర్వహించి పదివేల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు ప్రతి నెల 20 వరకు జీతాలు వచ్చేవని, తమ ప్రభుత్వం వచ్చాక మొదటి వారంలోనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి రిటైర్డ్ ఉద్యోగులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పెన్షనర్ ల సంఘం జాతీయ కార్యదర్శి ఎంసీ లింగన్న ఆధ్వర్యం లో శ్రీహరి రావుకి మెమెంటో అందజేసి శాలువా కప్పి సన్మానించారు. సమావేశంలో ఎంసీ లింగన్న పెన్షనర్ ల సంఘం జాతీయ కార్యదర్శి, హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, పి. విలాస్, పి. జనార్దన్, కె. రమేష్, బి. కిషన్ రావు, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడుజిల్లా అధ్యక్షులుగా రమణ మూర్తి

### హర్షం వ్యక్తం చేసిన మండల అధ్యక్షులు గోపాలరావు

చర్ల ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)మండల కేంద్రంలో ఉన్న మాలమహానాడు కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంజాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా తోట మల్ల రమణ మూర్తిని నియమించడం మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రమణమూర్తి నాయకత్వం జిల్లాలో మాల మహానాడు బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, భద్రాచలం నియోజకవర్గ నాయకులు తోటమల్ల విజయరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు కుప్పా నిరంజన్, దొడ్డ వెంకటేశ్వర్లు, చింతల నాగేంద్ర, మంచాల చంటి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి..



నిజామాబాద్ జిల్లా కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21.కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయుల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా బిజెపి అభ్యర్థులు మల్కా కొమరయ్య, డాక్టర్ అంజిరెడ్డిలను గెలుపుకు మద్దతిచ్చి వారిని భారీ మెజారిటీతో గెలిలించాలని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు దొరబాబు కోరారు. కోటగిరి మండల కేంద్రంలో ఉపాధ్యాయ పట్టభద్రుల ఇంటింటికి తిరుగుతూ శుక్రవారం ప్రచారం చేశారు. అనంతరం ఎత్తొండ గ్రామంలో నవసేన యూత్ సభ్యులు ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రా స్ నిజామాబాదు వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలతో పాటు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థుల కార్యదక్షతను ఉపధ్యాయుల పట్టభద్రులను గుర్తించి వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్, హరికృష్ణ, పత్తి సతీష్,గణేష్, సాయినాథ్, శ్యామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీకటి కార్తీక్ కు ఘన సన్మానం.

### సన్మానించిన బీడీపీఎస్ సలీం ఖాన్.



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం ( ) యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా గెలిచి ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన చీకటి కార్తిక్ ను కాంగ్రెస్ నాయకులు బిడిపిఎస్ అధినేత సలీమ్ ఖాన్ ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు సాధిక్, ఉమర్, అక్బర్, బాబుల్, అస్లాం, ఇస్మాయిల్ భాయ్ తదితరులు చీకటి కార్తీక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నాసిరకం పనులకు వేదిక!



టేకులపల్లి :వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ.. వారికి సలహాలు, సూచనలు ఇచ్చేలా గత ప్రభుత్వం రైతు వేదికలను ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. ఇంత వరకు బాగానే ఉన్నా, నిర్మాణ పనుల్లో గుత్తేదారులు నాణ్యత పాటించక పోవడంతో వాటి నిర్మాణాలు అప్పుడే దెబ్బతిన్నాయి. టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్‌లో సుమారు 30 లక్షలతో రైతు వేదికను నిర్మించారు. దీని వరండాలు రెండువైపులా కుంగిపోయి ప్రమాదకరం గా తయారయ్యాయి. నెర్రెల్లో పాములు చేరి బుసలు కొడుతుండటంతో అధికారులు, అక్కడకు వచ్చే రైతులు భయపడుతు న్నారు. మండలంలోని బోడు, ఇతర రైతు వేదికల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. "ఇల్లెందు డివిజన్‌లో మొత్తం నాలుగు రైతు వేదికల్లో మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలు చేయాలని పంచాయతీ రాజ్ అధికారు లను కోరాం. దెబ్బతిన్న నిర్మాణాల పటిష్ఠతకు చర్యలు తీసుకుంటా" అని వ్యవసాయ శాఖ ఇల్లెందు డివిజన్ అధికారి లాల్‌చంద్ అన్నారు.

# ఆదివాసి యువతకు పిలుపు

## న్యా య కళాశాల సదస్సును జయప్రదం చేయండి- గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



తెలంగాణ పత్రిక వాజేడు ఫిబ్రవరి 21: వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది,భద్రాచలం కేంద్రంగా ఆదిమ జాతుల కోసం న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,మార్చి 9న వెంకటాపురం మండల కేంద్రం కాపేడ్ గ్రౌండ్ లో ఆదివాసి న్యాయ నిపుణులు,ఆదివాసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంత అడవి బిడ్డల విద్యారంగంలో ముందుకు రాణించాలని,ప్రత్యేక దృక్పథంతో సుమారు నాలుగు దశాబ్దాలుగా అడవి బిడ్డలుగా ఆలు పెరగని పోరాటాలు కొనసాగించిన ఘనత గొండ్వాన సంక్షేమ పరిషత్ ఉందని అన్నారు,ఆదిమ జాతుల సంక్షేమాన్ని అభివృద్ధిని కాంక్షించిన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ గిరిధర్, ఐఏఎస్ గారు జి.ఎస్.పి పోరాటాలను గుర్తించి ఆదిమ విద్యార్థులను మరింత విద్య రంగంలో వెన్ను దన్నుగా నిలిచారని గుర్తుచేశారు.ఉద్యోగ రంగంలో ఆదివాసులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ఆనాటి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీవో నెంబర్ 3 అమలు పరచాలి ప్రత్యేక కృషి చేసిన ఘనత ఆనాటి కలెక్టర్ శ్రీ ఏ గిరిధర్ గారికి తగ్గిందని వారి వల్లే భద్రాచలంలో జూనియర్ డిగ్రీ కాలేజీలలో 6%శాతం రిజర్వేషన్ నుండి జీవో నెంబర్ 267 ద్వారా 100% అమలుకు నోచుకుందని ఆయన అన్నారు.అప్పటి ఐటీడీఏ పీవో ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్ గారు అప్పటి జిల్లా కలెక్టర్ వారి యొక్క ప్రత్యేక దృష్టి వల్ల భద్రాచలం కేంద్రంలోని టిటిసి బి.ఎడ్ కాలేజీలు వచ్చాయని అన్నారు.విద్యార్థుల స్వయంపాలన హాస్టల్స్ కూడా 1996,2017 కొనసాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు.ఇదే తరుణంలో ఆదిమ జాతులకు మరింత చైతన్య రాణించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ లా తీర్చిదిద్దేందుకు,భూభాగంలో భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు కారం రాజాబాబు, పద్దం సుధాకర్,కారం గణపతి,వెంకటేశ్వర్లు, ఆనంద్, మొడెం నవీన్,శ్రీనాథ్, శ్రీకాంత్,రవి,మడకం ప్రశాంత్,విష్ణు, ఇప్పగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం ముదిరాజుల్నీ వాడుకున్న రేవంత్ రెడ్డి!

## గద్దెనెక్కి ముదిరాజులకు మొండి చేయి చూపెట్టిన రేవంత్ రెడ్డి!

### - ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్



చిన్నకోదూర్/సిద్దిపేట , ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): ముదిరాజులను రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేశాడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చిన్నకోదూరులో ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ముదిరాజులను బిసి డి నుండి ఏలోకి మారుస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ ద్వారా యువకులను ఆదుకుంటానని... గత ప్రభుత్వం కంటే మిక్కిలి చేప పిల్లలు పంపిణీ చేస్తానని రేవంత్ రెడ్డి నమ్మబలికి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి నేటికీ 14 నెలలు గడిచిపోతుందని ఇప్పటివరకు ముదిరాజుల గురించి ఆలోచించిన పాపాన పోలేదని.. మత్స్య శాఖ ద్వారా ఉచితంగా చెరువులలో చేప పిల్లలు పోయాల్సి ఉండగా ఏ ఒక్క చెరువులో కూడా చేప పిల్లల పోయలేదని చేప పిల్ల ద్వారా మత్స్యకారులు నష్టపోయారని ఇచ్చిన మాట నిలబెట్టుకోక ముదిరాజులు రేవంత్ రెడ్డి మాటలకు మోసపోయి నిండా మునిగారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం ప్రకటిస్తామని అతి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఉచితంగా చేప పిల్లలను పంపించేసి ముదిరాజ్ మత్స్యకారులను ఆదుకున్నాడని కొంత గొప్ప ముదిరాజులు మధ్య వృత్తిలో చేపలు పట్టుకొని బాగుపడ్డారంటే అది కెసిఆర్ హాయంలోనని జంగిటి శ్రీనివాస్ అన్నారు.

# నేడు వనపర్తి జిల్లాలో రాష్ట్ర మంత్రులు పర్యటన

### తుమ్మల, జూపల్లి, ఎంపీ మల్లు రవి



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఉదయం 10:30 గంటలకు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఉదయం 11:00 గంటలకు మోజర్ల ఉద్యాన కళాశాల ఆవరణలో నిర్మించనున్న పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడాన్ నిర్మాణాలకు భూమి పూజ చేయనున్నారు. మధ్యాహ్నం 11:30 గంటలకు కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి గ్రామ శివారులో నిర్మించనున్న ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాలకు భూమి పూజ, అనంతరం సమావేశం లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు పెబ్బేర్ లో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు గోపాల్పేట మండలం బుద్ధారం గండి దగ్గర (పొల్కే పహాడ్ గ్రామ శివారు)లో నిర్మించనున్న గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించిన నూతన మార్కెట్ యార్డ్ ఏర్పాటు నిర్మాణాలకు భూమి పూజ చేస్తారు. నాలుగు గంటలకు ఖిల్లా ఘనపురం మండలంలో నిర్మించనున్న పెద్దమందడి, ఖిల్లా ఘనపురం మండలాలకు సంబంధించి నూతన మార్కెట్ ఏర్పాటు నిర్మాణాలకు భూమి పూజ చేస్తారు. ఈ కార్యక్రమాలకు ఆయా మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, వనపర్తి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, సింగిల్ విండో, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, వ్యవసాయ అనుబంధ సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంఘాల నాయకులు, ఎన్ ఎస్ యు ఐ విభాగం నాయకులు, మహిళా సంఘాల అధ్యక్షురాలు ఉపాధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైతారు అన్ని తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ

### బాధితులకి తక్షణ సహాయంగా లక్ష రూపాయలను తమ ఖాతాల్లో వేస్తామని వెల్లడి

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 21:- శుక్రవారం పెంబి మండలం రాయదారి గ్రామంలో (గురువారం) జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులను అధికారులతో కలిసి ఆమె పరామర్శించారు. బాధితులతో ప్రమాదానికి గురైన ఇండ్ల ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో కలెక్టర్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనలో 8 ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద రేపటిలోగా బాధితుల ఖాతాల్లోకి లక్ష రూపాయలు జమ చేస్తామని తెలిపారు. వారికి నిత్యవసర సరుకులు, బట్టలను కలెక్టర్ అందజేశారు. బాధితులు యధాస్థితికి చేరుకునే వరకు వారికి భోజనం అందించాలని, రాత్రి బస చేసేందుకు ఏర్పాట్లను చేయాలన్నారు. బాధితులు నూతన ఇండ్ల కోసం అధికారులకు తమ వివరాలను అందజేయాలన్నారు. నూతన ఇండ్ల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాద శకలాలను వీలైనంత త్వరగా తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాద బాధితులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, జిల్లా యంత్రాంగం వారికి అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో



అగ్ని ప్రమాద బాధితులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి నరసింహ రెడ్డి, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమాకాంత్, అధికారులు,సిబ్బంది,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్ కు భవిత కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత ) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఐటిఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు

### జిల్లా వైద్యశాఖ అధికారిని రాజశ్రీ హెచ్చరిక






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21 జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోగర్భస్తపూర్వ, గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం డిఎంహెచి డాక్టర్: రాజశ్రీ అధ్యక్షతన డిఎంహెచ్ఐ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లావైద్యాధికారిని మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయడంజరుగుతుందన్నారు. ఏ స్కానింగ్ కేంద్రంలో, గర్భిణీ స్త్రీలకుస్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగఅని తెలియజేస్తే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడును.మెడికల్ షాపుల్లో అబార్షన్ కొరకు వాడే ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు లేనిదే అమ్మరాదని తెలియజేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, లేనిచో వారికి రిజిస్ట్రేషన్ కానీ, రినెవల్స్ కానీ చేయడం జరగదు అన్నారు. అదేవిధంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను పిసిపి ఎన్డిటి చట్టంపై, భ్రూన హత్యలపై, ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటి బచావో బేటి పడాఓ పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ, మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో,ఐకెపి, మెప్మా డిఆర్డిఏ నెలవారి సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు.ఈ సమావేశంలో నూతనంగా స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం ఒక దరఖాస్తు, స్కానింగ్ సెంటర్ రెన్యువల్ కోసం రెండు దరఖాస్తులు రావడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో రేడియాలజిస్ట్ డాక్టర్: ద్వితీ, పిల్లల వైద్యులు డాక్టర్: పి ప్రసన్న, గైనకాలజిస్ట్ డాక్టర్ బి బిందు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుప్రియ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, ఆరోగ్య చైతన్య వేదిక నుండి ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా నుండి మాధురి,డెమో నాగలక్ష్మి హాజరయ్యారు. వేణుగోపాల్, దేవేందర్ హాజరు అయ్యారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుంది

### ఎమ్మెల్సీ ఎన్నికల చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ అలవాల కార్తీక్




గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21) గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుంది పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయి. నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి ఓటు వేస్తే బూడిదలో పోసిన నీరే అవుతుంది. గత 15 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పట్ట బద్రులను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరికీ తెలుసు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కష్టాలను ఎదుర్కొని, విద్యాసంస్థలను స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన వ్యక్తి వూట్కూరు నరేందర్ రెడ్డి. కి పట్టభద్రుడు నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి. నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలుసుకొని గెలుపు కోసం కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వొద్నాల యగ్నేష్,, గోల్కొండ రాజు, ఆముదాల రోహిత్ రెడ్డి, అనుపురం పరశురాం, నేరెల్ల సతీష్ రెడ్డి, నల్లల అఖిల్, రోండ్ల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన ఏఈఓ ముత్యం తిరుపతి



చెన్నూరు /ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):యాసంగి వరి పంటలో కాండంతోలుచు పురుగు ఉధృతి అధికంగా ఉంటుందని దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. మండలంలోని నార్లాపూర్ గ్రామంలో శుక్రవారం వరి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులకు కాండం తొలు చూ పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో యూరియా అధిక మోతాదులో వాడటం వల్ల కాండం తొలిచూ పురుగు ఉధృతి అధికంగా ఉంటుందని దీని ద్వారా పంట దిగుబడిలో 60 నుండి 70 శాతం మేర పంట నష్టం పోయే ప్రమాదం ఉందని అన్నారు. దీనిని నివారించేందుకు నాటు వేసిన 15 రోజుల్లోనే పురుగు ఉధృతిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పురుగు బుద్ధి ఉధృతి నివారణకు గాను కార్బో ఫిరాన్ 3జి గుళికలు ఎకరానికి 10 కిలోలు, లేద కాంటబెట్రో ఫ్లోరైడ్ 4జి గుళికలు ఎకరానికి 8 కిలోలు, లేద క్లోరంతనెల్లి ఫ్లోర్ 4 కిలోలు ఇసుకలో కలిపి పొలంలో పలుచగా నీరు ఉంచి చుట్టూ చల్లుకోవాలి అన్నారు. తద్వారా పురుగు ఉధృతిని ఆదిలోనే నివారించవచ్చు అన్నారు. అలాగే డిజిటల్ క్రాఫ్ట్ సర్వేలో రైతులు సహకరించాలని కోరారు. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా ప్రతి సర్వే నెంబర్ సబ్ డివిజన్ లో రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు అరికటి రవీందర్, చిటవేణి అనిల్, ఎర గోపాల్, సిలారపు రమేష్, కుమ్మరి సతీష్ లు పాల్గొన్నారు.

## కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ..నిజామాబాద్ జిల్లా



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21. కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో పాటు భోజనాన్ని తిన్నారు.పాఠశాల హాస్టల్ లో వంట సామాగ్రి, వసతి గృహాన్ని పరిశీలించారు. పాఠశాలలోని కంప్లైంట్ బాక్స్ ను ఏ విధంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తూ, విద్యార్థులకు చదువుపై తగు సూచనలు తెలియజేశారు.పాఠశాల ప్రిన్సి పాల్ అబ్దుల్ ఖాలీక్ వార్డెన్ అయాజ్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

# రైతుల ప్రయోజనాల దృష్ట్యా నీటిని పంపింగ్ చెయండి..



- ఆందోళనలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలి... - యాసంగి పంట కాలం పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగునీటిని అందించాలి... - రంగనాయక సాగర్ లో రెండు విడుతలుగా నీటిని పంపింగ్ చేయాలి... - మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి మరో 2.5 టి ఎం సి ల నీటిని పంపింగ్ కు ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వండి.. - రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ ద్వారా రైతుల పక్షాన విజ్ఞప్తి చేసిన మాజీ మంత్రి, సిద్దిపేట నియోజకవర్గం ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట/నంగునూరు, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక): సిద్దిపేట నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతంలోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని, ఈ యేడు యాసంగి పంట కాలం పూర్తయ్యే వరకు సాగు నీటిని అందించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కోరారు. ఈ మేరకు శుక్రవారం హరీశ్ రావు మంత్రికి లేఖ రాశారు. సిద్దిపేట నియోజక వర్గంలో నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతంలోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. దీంతో రైతులకు పంట రాబడి పెరిగిందని చెప్పారు. రంగనాయక సాగర్ కింద ప్రతి ఏటా గణనీయంగా పంట రాబడి పెరుగుతోందన్నారు. ఈ ఏడు 50 వేల ఎకరాలలో పంట ఉన్నదని లేఖలో పేర్కొన్నారు. రంగనాయక సాగర్ లో ఇటీవల ప్రభుత్వం 2.4 టిఎంసీల నీళ్లు పంపింగ్ చేసిందని, ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.85 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని చెప్పారు.. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలంటే ఇంకా 2.5 టిఎంసీల నీళ్లు అవసరం అవుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మిడ్ మానేరు నుండి రెండు విడతలుగా రంగనాయక సాగర్ లోకి నీళ్లు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సాగు నీళ్లు లేక తీవ్ర ఆందోళనలో ఉన్నారని గుర్తు చెప్పారు. నాలుగు సంవత్సరాల నుండి యాసంగికి రైతులకు సాగు నీరు అందించిన విధంగానే ఈ యాసంగి పంట కాలం పూర్తయ్యే వరకు పంటలకు సాగు నీరు అందించాలని సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మంత్రి విజ్ఞప్తి చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

## బిడిపిఎస్ సలీమ్ ఆధ్వర్యంలో చీకటి కార్తీక్ కు ఘన సన్మానం



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 21( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ( ) యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా గెలిచి ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన చీకటి కార్తిక్ ను కాంగ్రెస్ నాయకులు బిడిపిఎస్ అధినేత సలీమ్ ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు సాధిక్, ఉమర్, అక్బర్, బాబుల్, అస్లాం తదితరులు చీకటి కార్తీక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్టూర్ ఉన్న పారిశ్రామిక సహకార సంఘాన్ని బలోపేతం చేసుకుందాం

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి: పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని ఉన్న పారిశ్రామిక సహకార సంఘాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వెల్టూర్ చేనేత కాలనీలోని ఉన్న పారిశ్రామిక సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో రగ్గులను తయారుచేస్తున్న చేనేత కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ పారిశ్రామిక సహకార సంఘంలో తయారైన రగ్గులకు తుది మెరుగులు ఇక్కడ ఇవ్వలేకపోతున్నామని దానికోసం హర్యానా వెళ్లవలసి వస్తుందని సంఘం చైర్మన్ వెంకటేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫినిషింగ్ యూనిట్ ఏర్పాటు కోసం నివేదికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి యూనిట్ మంజూరి కోసం ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్మికుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు హాలు లో దాడికి పాల్పడిన మహిళకు జైలు శిక్ష

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక)కోర్టు హాలు లోకి అక్రమంగా ప్రవేశించి దాడికి పాల్పడిన మహిళకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... 2017 ఫిబ్రవరి 28 న కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసుల కాల్ వర్క్ నిర్వహించిచుండగా,అట్టి సమయంలో పాల్వంచ వెంకటేశ్వర కాలనీ చెందిన కొడాలి నర్మదా కోర్టు హాలు లోకి ఒకేసారి దూసుకు వచ్చి%శీ%ది.. ఆ సమయంలో వాయిదాకు హాజరైన పాల్వంచ మండలం ఇల్లందుల పాడుకు చెందిన గుగులోత్ మాన్సింగ్ ను కోర్టులో జడ్జి గారి ముందే మాన్సింగ్ పైకి వెళ్లి దాడి చేసి అతని గల్లా పట్టుకొని బూతులు తిడితూ చేతులతో కొట్టుచుండగా కోర్టులో ఉన్న పలువురు న్యాయవాదులు నర్మద నుండి మాన్సింగును విడిపించారు. ఈ విషయమైఅప్పటి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జమలేశ్వరరావు కోర్ట్ సూపరింటెండెంట్ రషీద్ అలీ ఖాన్ ను ఆదేశించగా 2017 మార్చి ఒకటో తేదీన రషీద్ అలీ ఖాన్ కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టులో ఏడుగురు సాక్షులను విచారించారు. నిందితురాలైన కొడాలి నార్మదపై నేరము రుజువు కావడం తో ఐ పి సి లోని వివిధ సెక్షన్ల క్రింద ( ఏడాదిన్నర ) జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏ పి పి %శీ% గాదె నాగలక్ష్మి నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్, లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని,కోర్టు పిసి (కోర్టు డ్యూటీ ఆఫీసర్ )దా%శీ%తోజు కామేష్ లు సహకరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



తెలంగాణ పత్రిక ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 21తల్లాడ మండలంలో టీవీఎస్ మోపెడ్ ను వెనక నుండి ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం ముత్త గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నాగిరెడ్డి (55) టీవీఎస్ మోపెడ్ పై తల్లాడ నారాయణపురం లోని తన బంధువుల ఇంటికి వచ్చి తిరిగి ప్రయాణంలో రంగం బంజర గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై లారీ వెనక నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాగిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ ఢీ కొట్టి అతని పైనుంచి వెళ్లడంతో బాడీ నుజ్జు నుజ్జు అయి మూడు ముక్కలైంది. సమాచారం తెలుసుకున్న తల్లాడ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం కై పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక): జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) గరిమ అగర్వాల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మరియు కళాశాల ప్రాంగణంలోని తరగతి గదులను, భోజనశాలను, వంటశాలను, డార్మెటరీని తనిఖీ చేశారు. బాత్రూం టాయిలెట్స్ ని కూడా తనిఖీ చేసి పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని తప్పకుండా పాటించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం పదవ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులను వారి సిలబస్ గూర్చి, జరుగుతున్నటువంటి పరీక్షల గూర్చి మరియు ప్రతిరోజు నిర్వహించే స్లిప్ టెస్ట్ గురించి వాకబు చేశారు. విద్యార్థులను వారి సబ్జెక్టులలోని కొన్ని ప్రశ్నలు అడిగి వారి పురోగతి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు.



ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాను ప్రకాష్, తహసీల్దార్ సలీం , మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పారిశ్రామికం.. మరింత ఊతం



సర్పవరం: సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో యంత్ర సామగ్రి, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకువచ్చి, నైపుణ్యాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ ఎంటర్ప్రైజెస్(ఎంఎస్ఎంఈ) పథకంగా దేశవ్యాప్తంగా వివిధ పరిశ్రమల క్లస్టర్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. కాకినాడ గ్రామీణంలోని రమణయ్యపేట ఏపీఐఐసీ పారిశ్రామిక ప్రాంతంలో కాకినాడకు చెందిన ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తునిలో జీడిపప్పు పరిశ్రమ క్లస్టర్కు పారిశ్రామిక వేత్తలు ఉత్సాహంగా ఉన్నారు. కనీసం 20 మంది కలిసి రూ.5 కోట్ల నుంచి రూ.30 కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు చేసుకోవచ్చు. మౌలిక సదుపాయాల కేంద్రం ఏర్పాటుకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు అయితే.. కేంద్రం 80, రాష్ట్రం 15 శాతం గ్రాంటు అందిస్తుంది. బృంద వాటా 5 శాతం పెట్టాల్సి ఉంటుంది. రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకైతే.. కేంద్రం 70, రాష్ట్రం 15, క్లస్లర్ యాజమాన్యం సుమారు 60 మంది కలిసి శ్రీసత్యదేవ పేరుతో ఛైర్మన్గా కోరుమిల్లి బాలప్రసాద్, జే ఎండీగా గుమ్ములూరి వెంకటరమణమూర్తి మరో తొమ్మిది మంది డైరెక్టర్లుగా ప్రింటింగ్ క్లస్టర్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఎంఎస్ఎంఈ అధికారులు, జిల్లా పరిశ్రమలశాఖ జీఎం డైరెక్టర్లలో ఉంటూ లావాదేవీలు పర్యవేక్షిస్తూ.. తగిన సలహాలూ ఇస్తున్నారు. కాకినాడ పోర్టు ప్రాంతంలో సుమారు 80 మంది రైస్మిల్లర్లు కలిసి క్రిస్టల్ ఆగ్రోటెక్ రైస్మిల్స్ క్లస్టర్ ఫెడరేషన్ పేరుతో రూ.30 కోట్లతో రైస్మిల్లు క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర అనుమతులకు నిరీక్షిస్తున్నారు. సర్పవరం ఆటోనగర్ క్లస్టర్, సూరంపాలెంలో పాలిమర్స్ క్లస్టర్, కాకినాడలో బంగారం, తునిలో కార్పెంటరీ క్లస్టర్కు ఏర్పాట్లు చేస్తున్నారు. కాకినాడ గ్రామీణంలో మామిడితాండ్ర, తునిలో జీడిపప్పు పరిశ్రమ క్లస్టర్కు పారిశ్రామిక వేత్తలు ఉత్సాహంగా ఉన్నారు. కనీసం 20 మంది కలిసి రూ.5 కోట్ల నుంచి రూ.30 కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు చేసుకోవచ్చు. మౌలిక సదుపాయాల కేంద్రం ఏర్పాటుకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు అయితే.. కేంద్రం 80, రాష్ట్రం 15 శాతం గ్రాంటు అందిస్తుంది. బృంద వాటా 5 శాతం పెట్టాల్సి ఉంటుంది. రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకైతే.. కేంద్రం 70, రాష్ట్రం 15, క్లస్లర్ యాజమాన్యం 15శాతం పెట్టుబడి ఏ ర్పాటు చేయాలి. బ్యాంకు రుణాలూ అందిస్తున్నారు. త్వరలో కాకినాడలో ఎస్ఐడీబీఐ ప్రాంతీయ కార్యాలయ ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్ఐడీబీఐ సీజీఎం సంజయ్గుప్తా ఆధ్వర్యంలో బ్యాంకు ద్వారా అవుట్రీచ్ ప్రోగ్రామ్తో ఇటీవల ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. కోరుమిల్లి బాలప్రసాద్ ఛైర్మన్గా శ్రీసత్యదేవ ప్రింటింగ్ క్లస్టర్ అసోసియేషన్ ఏర్పాటుతో ప్రింటింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయ్. పరిజ్ఞానంతో తక్కువ ధరకు క్వాలిటీ అందిస్తున్నాం. ప్రభుత్వ ఆర్డర్లు వస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది. ఇతర ప్రాంతాల నుంచీ ఆర్డర్లు వస్తున్నాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21) గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా విద్యరంగంలో సేవలు చేస్తున్న నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టపద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి , కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల



మనోహర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, పడితపల్లి కిషన్,కొల ప్రభాకర్, చందు,చిప్ప చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొన్న గుర్తుతెలియని వాహనం :ఒకరి మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21 నిజామాబాద్ హైవేపై అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం కారును ఢీకొనడంతో ఒకరుమృతి చెందారు. ఈ ఘటన డిచ్పల్లిమండలం బీబీపూర్ తండా వద్ద గురువారంరాత్రి చోటు చేసుకుంది. నిజామాబాద్ నగరానికి చెందిన హాఫీజ్ సయ్యద్అయుబ్, మౌలానా మొయినుద్దీన్, హాఫీజ్ షాహెద్ రాజా, అబ్దుల్ రెహ్మాన్లుముషిరాబాద్లో జరిగిన మతపరమైన కార్యక్రమానికి వెళ్లారు. గురువారం రాత్రి తిరిగి వస్తుండగా బీబీపూర్ తండా వద్ద జాతీయ రహదారిపై వీరి కారును గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో కారు బోల్తా పడి ఇద్దరికి తీవ్రంగా గాయపడగా.. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను నిజామాబాద్ ఆస్పత్రికితరలించగా.. చికిత్స పొందుతూ అబ్దుల్ రెహ్మాన్ మృతిచెందాడు. హాఫీజ్ సయ్యద్ పరిస్థితి విషమంగాఉండడంతో హైదరాబాద్ తరలించారు.

## డిజిటల్ క్రాఫ్ట్ సర్వే తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏఈఓలు

### - సమస్యలు పట్టించుకోకుండా వేగం పెంచాలంటున్న అధికారులు - భద్రత, దారులు , సిగ్నల్ , లాప్ టాప్ లు లేకుండానే పదివేల ఎకరాల టార్గెట్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21 వ్యవసాయ శాఖలో ఏఈఓ లకు డిజిటల్ క్రాఫ్ సర్వే అనేక ఇబ్బందులను కొని తెస్తూ ఉద్యోగం భారంగా మారింది. ఒక్కొక్క ఏఈఓ కు 10000 ఎకరాల సర్వే టార్గెట్ ఇవ్వడం సమస్యలు పట్టించుకోకపోవడం పనిలో వేగవంతం చేయాలని అధికారులు చెప్పడం ఏఈఓ లకు ఉద్యోగం శాపంగా మారింది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు సర్వే కోసం సిగ్నల్ లేని ప్రాంతాలలో ట్యాబ్ లేకుండా సొంత సెల్ ఫోన్లలో సర్వే చేయడం లాంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల దారులు లేకపోవడం నిర్మానుష్యంగా ప్రాంతం ఉండడంతో సెక్యూరిటీ సమస్యను ఎదుర్కొంటున్నారు. సంబంధిత ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. డిజిటల్ క్రాప్ (డీసీఎస్ )సర్వే లో వ్యవసాయ విస్తరణ అధికారులు ( ఏఈఓ లు) ఎదుర్కొంటున్న సమస్యలు. 1) ఏ ఈ ఓ లు ఫీల్డ్ మీదికి వెళ్లిన తర్వాత ఆప్ సరిగా పనిచేయకపోవడం వలన పంటల నమోదును చేయలేకపోతున్నారు. 2) మహిళ ఏఈవోలు ముఖ్యంగా కొన్ని డి సి ఎస్ లో ఇచ్చిన కొన్ని సర్వే నెంబర్లు నిర్మాణస్య ప్రదేశాలుగా ఉండడం వలన సహాయకులు లేకపోవడం వలన వెళ్లడానికి భయపడుతున్నారు. 3) డిపార్ట్మెంట్ ఇచ్చిన ట్యాబులు అన్నీ కూడా పనిచేయడం లేదు అందువలన



ఫోన్లో డిసిఎస్ గంటలకు కొద్ది ఆన్లైన్ చేయడం వలనచేయడం వలన ఫోన్లోచార్జింగ్ లేకపోవడం వలన డి సి ఎస్ సర్వే సరిగా చేయలేకపోతున్నారు. 4) డీసీఎస్ సర్వే కోసం వెళ్లిన ప్రదేశంలో ఫోన్ సిగ్నల్స్ సరిగా రాకపోవడం వలన, ప్రస్తుత పరిస్థితులలో రైతుల నుండి రుణమాఫీ రైతు భరోసా సంబంధించిన ఫోన్ కాల్స్ అధికంగా రావడం వలన ఏఈవోలు సరిగ్గా డిసిఎస్ సర్వే లో పంట నమోదు సరిగ్గా చేయలేకపోతున్నారు. 5) ఏవోలు డిసిఎస్ లో చూపించిన సర్వే నెంబర్లోకి వెళ్లిన తర్వాత రైతుల యొక్క వేసిన పంటను డీసీఎస్ అప్ లో అప్లోడ్ చేయాలి. కాబట్టి సబ్ సర్వే నెంబర్లు గుర్తించడం కష్టంగా ఉంది. సమస్యలను ఏవోలు ఎదుర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు సూచనలు ఇవ్వాల్సి ఉంది.

## అర్హులైన పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేయాలి..

సూర్యాపేట :జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో నివసిస్తున్న పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని,మాపై మా పార్టీపై పనిగట్టుకొని కొందరు కిరాయి వ్యక్తులు,వారి వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణి లో కలెక్టర్ కి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి నిలువ నీడలేని నిరుపేదలకు మా పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం గుడిసెలేసి అనేక నిర్బంధాలు, కేసులు ఎదుర్కొని పోరాటం చేస్తుంటే 2022లో కొందరు గత అధికార పార్టీ నాయకులు మాపై, మహిళలపై దాడులు చేయించి పేదలకు ఇంటి స్థలాలు రాకుండా అడ్డుకున్నారు అన్నారు. ఈ ప్రభుత్వ భూమిని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రెడ్డి కమిటీ హాల్ కు రాస్తే నోరు విప్పని వారు, తిరిగి అదే భూమిలో పేదల గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే వారికి ఇంటి పట్టాలు వస్తాయి

# అనుమతుల్లేని రెడిమిక్స్ కంపెనీలపై సిపిఐ పార్టీ పోరాటం

## - రెడిమిక్స్ కంపెనీలపై తక్షణ చర్యలు తీసుకోవాలి-.

## సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్ర గిరి, మండల కార్యదర్శి యాదగిరి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : రంగారెడ్డి జిల్లా, కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్ పక్కన ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న రెడిమిక్స్ కంపెనీలపై సిపిఐ పార్టీ తక్షణ చర్యలు కోరుతోంది.సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్య గిరి, మండల కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న జిల్లా కలెక్టర్ కి అధికారిక వినతిపత్రం అందజేయడం జరిగింది.వినతిపత్రం అనంతరం, వారం పది రోజులకు స్థానిక ఎమ్మార్వో తమ సిబ్బందిని పంపించి రెడిమిక్స్ కంపెనీలను ఫిల్ చేయించినప్పటికీ, యజమాన్యం ప్రభుత్వ అధికారులకు తెలియకుండా, గుట్టు తప్పుడు కాకుండా, కాలుష్యంతో కూడుకున్న కంపెనీలను యధావిధిగా నడిపిస్తున్నారు.మళ్లీ స్థానిక ఎమ్మార్వో కు సిపిఐ పార్టీ పక్షాన ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై సత్వర చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోంది. యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న కంపెనీలను వెంటనే నిలిపివేయాలి.పోరాటం కొనసాగింపు: ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 21:– శుక్రవారం మామడ మండలం రాసిమెట్ల ప్రభుత్వ ఐటిడిఏ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, సరుకుల గదులను పరిశీలించి ప్రతి రోజు విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నిరంతరం మెరుగైన పారిశుధ్యాన్ని నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పాఠశాలకు హాజరవుతూ వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న స్టాకు, అటెండెన్స్, తదితర రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలను నిర్వహిస్తూ వారి సామర్థ్యాలను పరీక్షించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల ప్రత్యేక తరగతులకు నిర్వహించి, పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. పలు సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధను కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య ఉందా ? ఈ నెంబర్ కు ఫోన్ చేయండి..

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక) త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా , అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితేస్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత




జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు.టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు.

# టివి-999 న్యూస్ నూతన క్యాలెండర్న్ ఆవిష్కరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాస్ ఎస్సై రుద్రక్రాంతి కుమార్

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ, తెలంగాణ పత్రిక : ఫిబ్ర వరి 21:తుంగతుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున పోలీస్ సర్కిల్ కార్యాలయంలొ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్, మరియు ఎస్సై రుద్రకాంతి కుమార్ టివి–999న్యూస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్న్ ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వంటివి న్యూస్ చానల్స్ మరియు వార్త పత్రికలు. రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు చేసే పనులను ప్రజలకు తెలియజేయడం మరియు ప్రజలకు కావలసిన అవసరాలను ప్రభుత్వానికి తెలియజేయడంలొ ప్రాముఖ్యత చాలా గొప్పదని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వెలుగు కార్యాలయం, అలాగే తదితర కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టివి–999 న్యూస్ చానల్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి మరియు విలేఖరి షేక్ జానీ, ఓరుగంటి సుభాష్, పల్ల సత్యనారాయణ, వంగాల వెంకన్న, శ్రీనివాసు, దీటి యాకన్న, నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 21( తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత ) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రంలో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మం చానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుతం %×ు×% చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి



చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేం దుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళికను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వరచారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపులపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల కొరడా

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక):అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం మంగోలులో టాస్క్ ఫోర్స్, కుకునూరుపల్లి పోలీసులు దాడులు జరిపి అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిరుకూరి నాగేశ్వరరావు తండ్రి నాగయ్య నివాసం హైదరాబాద్ వ్ నివాసి మంగోల్ గ్రామ శివారులో నిందితుడు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను డంప్ చేసి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కుకునూరుపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులను స్వాధీనపరుచుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక



కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445, 8712667447, 8712667446 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# వనపర్తి పట్టణ ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఎన్నిక

## - పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు నల్లబోతుల రవికుమార్

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి:భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ సమక్షంలో పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు నల్లబోతుల రవికుమార్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ ఓబీసీ మోర్చా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా దాసర్ల రవి గన్నోజు శ్రీకాంత్ జాగిని పవన్ కపిలవాయి హర్ష ప్రధాన కార్యదర్శులుగా రొయ్యల రవి కుంచెల చంద్రశేఖర్ కార్యదర్శులుగా మిడ్జిల్ అనిల్ కుమార్ పుత్తోజు రాఘవేంద్ర చారి ఉందెకోటి కోటి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా నారాయణదాసు అనిల్ కుమార్, డి.సతీష్ నవీన్ కుమార్‌ను నియమించినట్లు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు నల్లబోతుల రవి తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో నూతనంగా పదవి%ప్త% బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్క నాయకుడు రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీలో



33 వార్డులలో భారతీయ జనతా పార్టీ కాషాయ జండా ఎగిరే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఆరు గ్యారెంటీల మాటున అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను గడపగడపకు తిరిగి తెలియజేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేసి బిజెపికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసే విధంగా కార్యక్షేత్రంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికత్స శిబిరం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం పరిధి లోని కొల్లాపురం గ్రామంలో, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంనకు ముఖ్య అతిథిగా జిల్లా పశు గానాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ వి. రఘుబాబు హాజరై, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన, సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నది. దీనిని రైతు సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు. పోషక విలువలు పెంచే పశుగ్రాసాలు, మినరల్ మిక్సర్ ను తమ పశువులకు పెట్టాలని సూచించారు. ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి రాము వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 65 పశువులు రాగా, 21ఎదకు రానివి, 37 దూడలకు నట్టల నివారణ మందులు, 8 సూడి నిర్ధారణ, 5 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్




ఎం డి. జహంగీర్, గోపాలమిత్రులు, ఆవుల వెంకన్న, అమరాజు భాస్కర్, బి. సుధాకర్, యం. సురేష్, కె. రాజ్ కుమార్, గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

# పడకలు.. పరికరాలు.. ప్లాంటు ఎప్పుడో?

ధర్మపురి: ఓ వైపు ప్రముఖ పుణ్యక్షేత్రం, మరోవైపు నియోజకవర్గ కేంద్రం కావడంతో.. ప్రభుత్వం ధర్మపురిలో అత్యాధునిక వైద్య సేవలందించేందుకు ప్రాధాన్యత ఇస్తుంది. అయితే ఆసుపత్రిలోని సేవలపై నిఘా లేకపోవడంతో సిబ్బంది మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. పలుమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తనిఖీలు చేసినా.. మార్పు లేదు. ప్రభుత్వం మాతాశిశు కేంద్రం నిర్మించినా.. వైద్యులు, సిబ్బందిని నియమించకపోవడంతో సేవలు అందుబాటులోకి రాలేదు. ఇక్కడి సామాజిక ఆసుపత్రిలో గతేడాది 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసినా.. అత్యవసర సేవలు ఏమాత్రం ఉండటం లేదు. కుక్కకాటు, కోతులు దాడిచేసినా.. జగిత్యాల ఏరియా ఆసుపత్రికి వెళ్తున్నారు. కనీసం ఎక్స్‌రేప్లాంటు, గర్భిణుల పరీక్షలకు సంబంధించిన పరికరాలు లేవని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ వైద్యులతో కలిసి 53మంది పనిచేయాల్సి ఉండగా.. 20 మంది మాత్రమే విధుల్లో ఉంటున్నట్లు చెబుతున్నారు. రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న ఆసుపత్రి మూడో అంతస్తు భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నా యి. కరోనా సమయంలో సుమారు రూ.కోటి వ్యయంతో ఏర్పాటుచేసిన ఆక్సిజన్ ప్లాంటును గతేడాది ప్రారంభించినా.. సాంకేతిక లోపంతో పనిచేయడంలేదు. ఈ ఆసుపత్రి పరిధిలో ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గతేడాది 10 ఐసీయూ బెడ్ల ప్లాంటును ధర్మపురి ఆసుపత్రికి మంజూరు చేశారు. ఇది ప్రతిపాదనల్లోనే ఉంది. రోగులకు రోజూ అందించే భోజనం నాసిరకంగానే ఉంటోందని రోగులు వాపోతున్నారు. పారిశుద్ధ్యం కూడా అధ్వాన్నంగానే ఉంటోందని.. మధ్యాహ్నం వేళ వైద్యులు అందుబాటులో ఉండటంలేదని బాధితులు చెబుతున్నారు. ఆసుపత్రి సేవలపై ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ధర్మపురిలో గత ప్రభుత్వ హయాంలో రూ. 8.50 కోట్లతో నిర్మించిన మాతాశిశు ఆసుపత్రి కేంద్ర భవన సేవలు అందుబాటులోకి రాలేదు.

# ఆశయం ఘనం.. ఆచరణలో విఫలం! మూతపడిన స్టీల్ బ్యాంకు పథకం

జనగామ:పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, పట్టణ పేద మహిళల కు ఉపాధి మార్గం చూపించే ఆశయంతో ప్రారంభించిన ఓ పథకం మూలకు చేరింది. పట్టణ మహిళల ఆర్థిక ప్రగతికి మెప్మా ఆధ్వర్యంలో వారి సొంత, కొత్త వ్యాపారాలకు రుణాలిస్తున్నారు. ఇటు ఆదాయం, అటు పర్యావరణానికి హితంగా ఉండేలా ప్రారంభించిన ‘స్టీల్ బ్యాంకు’ పథకం ఉమ్మడి జిల్లాలో ఆచరణలో విఫలమైంది. పట్టణ ప్రాంతాలకు సమస్యగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు నిషేధాజ్ఞలు విధించి జరిమానాలు వడ్డిస్తున్నారు. విందులు, ప్రత్యేక సందర్భాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వాడకం ద్వారా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా పోగవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఉభయతారకంగా ఉండేలా ‘స్టీల్‌బ్యాంకు’ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్లాస్టిక్ వస్తువుల స్థానంలోనే గతంలో మాదిరిగా స్టీలు, ఇండాలియం(అల్యూమినియం) గిన్నెలు, కంచాలు, గ్లాసుల వినియో గాన్ని ప్రోత్సహించేందుకు దీనిని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఒక వేడుకలో 8కిలోల ప్లాస్టిక్ వాడకం తగ్గుతుందని పరిగనలోకి రావడం తో కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సర్వే సంస్థల నుంచి ప్రశంసలు సైతం దక్కాయి. జనగామ పరిధిలో మహమ్మద్ స్లమ్‌లెవల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నర్మద, రజియాలు 17 రకాల వస్తువులతో స్టీల్ బ్యాంకును సెప్టెంబరు 2023లో ప్రారంభించారు. మున్సిపాలిటీ, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి, మెప్మా సంఘాల నుంచి సహకారం అందలేదు. రవాణా, కూలీలకు చెల్లింపులు భారమయ్యాయి. దీంతో ఒకటి రెండు వేడుకలకు మినహా స్టీల్ సామగ్రిని సరఫరా చేయలేకపోయారు. రుణ భారం మీదపడింది. జయశంకర్ భూపాలపల్లిలో కేంద్రాన్ని ప్రారంభించలేదు. మహబూబా బాద్‌లో కొన్నాళ్లపాటు నడిచినా ప్రస్తుతం మనుగడలో లేదు. వరంగల్ కార్పొరేషన్ పరిధిలో కాజీపేట బ్యాంకు సామగ్రిని క్యాంటీన్ నిర్వహణలో వాడుతున్నారు.కొత్త వ్యాపారాలకు రుణాలిస్తున్నారు. ఇటు ఆదాయం, అటు పర్యావరణానికి హితంగా ఉండేలా ప్రారంభించిన ‘స్టీల్ బ్యాంకు’ పథకం ఉమ్మడి జిల్లాలో ఆచరణలో విఫలమైంది. పట్టణ ప్రాంతాలకు సమస్యగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు నిషేధాజ్ఞలు విధించి జరిమానాలు వడ్డిస్తున్నారు. విందులు, ప్రత్యేక సందర్భాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వాడకం ద్వారా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా పోగవుతున్నాయి. మరో రెండు చోట్ల ఖాయిలా పడ్డాయి. పట్టణ సమాఖ్య నుంచి, రూ.1.50 లక్షలు రుణం తీసుకుని కేంద్రాన్ని ఏర్పాటు చేశాము.

# విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- వనపర్తి జిల్లా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి
- ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్
- విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలన
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలి
- విద్యార్థులకు స్వయంగా గణితం పై కొన్ని ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టిన కలెక్టర్
- గణిత సమస్యలను పరిష్కరించిన విద్యార్థులకు చాక్లెట్లు అందజేత
- పాఠశాలలో ఉన్న పెండింగ్ పనుల పూర్తి చేయడానికి అంచనాల నివేదికను సమర్పించాలి

భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్- ఫిజియోథెరపీకి సంబంధించి వైద్య శాఖ నుంచి థెరపిస్టును పిలిపించే ఏర్పాట్లు చేయాలి- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి: విద్యార్థులు చక్కగా చదివి, అత్యుత్తమ ఫలితాలు సాధించి తాము చదివిన పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మాత్రమే అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చదువుకోవడానికి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని చెప్పారు. గురువారం నిర్వహించిన వార్షికోత్సవానికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా గణితం పై కొన్ని ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టారు. సరైన విధంగా గణిత సమస్యలను పరిష్కరించిన విద్యార్థులకు చాక్లెట్లు అందజేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటగది నిర్మాణానికి



సంబంధించి ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న పెండింగ్ పనుల పూర్తి చేయడానికి అంచనాల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్భవిత కేంద్రంలోని బాలబాలికలకు ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో చక్కగా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. స్థానిక కేడిఆర్ నగర్ లోని మండల విద్యాధికారి కార్యాలయంలో భవిత (ప్రత్యేక అవసరాల బాల బాలికల జిల్లా వనరుల కేంద్రం) కేంద్రం ను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. భవిత సెంటర్లో ఉన్న చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు పంపడానికి అన్నిరకాలుగా అవసరమైన విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల బాల బాలికలకు ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపీ వంటివి వాటిలో శిక్షణ అందించి ఇతర పిల్లలతో సమానంగా విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని భవిత కేంద్రాలకు స్పీచ్ థెరపీ కి సంబందించిన పరికరాలు అందిస్తానని కలెక్టర్ చెప్పారు. ఫిజియోథెరపీకి సంబంధించి వైద్య శాఖ నుంచి థెరపిస్టును పిలిపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు యుగంధర్, శేఖర్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, భవిత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసిన సిపిఎం బృందం



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):**-రామోజీ ఫిలిం సిటీలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలని,రామోజీ కబ్జా చేసిన ఇండ్ల స్థలాలను పేదలకు ఇవ్వాలని సిపిఎం బృందం శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు సామెల్,మండల కార్యదర్శి బుగ్గరాములు,జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య,పంది జగన్,మండల కమిటీ సభ్యులు ఆమనగంటి వెంకటేష్,సిహెచ్ నరసింహ, ఏ.నరసింహ,నాయకులు మాడుగుల కరుణాకర్ రెడ్డి,పి. యాదయ్య,జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహాల గ్రామోత్సవం..

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 21:** మండలంలోని రాజుల కొత్తపల్లి లో శ్రీ వేణుగోపాల స్వామి రుక్మిణి సత్యభామల నూతన విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా శుక్రవారం విగ్రహాల గ్రామోత్సవం గ్రామంలో భాజా భజంత్రీలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి నామస్మరణమారుమ్రోగించారు. స్వామి వారితో సహా దేవతామూర్తులు రథాడులై నగుమోముతో వీధి వీధినా విహరిస్తూ ఉండగా భక్తులు మంగళహారతులు పూజా ద్రవ్యాలతో ఘన స్వాగతం పలుకుతూ పరవశించిపోయారు. అంతకుమునుపు తోరణాలంకరణ గోపూజ గణపతి పూజ యాగశాల ప్రవేశం పంచగ్రవ్యప్రాసనం రుత్వికుల దీక్ష ధారణ పూజ అంకురార్పణ దేవతాపూజల ఆవాహనం తీర్థ ప్రసాదాల నివేదనాది క్రతవులు నిర్వహించారు.

## పట్టభద్రులు అంత ఏకం అయ్యి కాంగ్రెస్

# చీకటి ప్రభుత్వానికి బుద్ది చెప్పాలి

-అర్బన్ ఎమ్మెల్యే




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21** నిజామాబాద్ ఖలీల్ వాడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఓల్డ్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త హాజరు కావడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచినాక రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు గాలికి వదిలి రిటైర్డ్ బినిఫిట్స్ కూడా సరిగా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగతతో యువత ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లకు పరిమితం అవుతుంటే మరో వైపు రిటైర్మెంట్ కాల పరిమితి పెంచుతు ఉద్యోగులపైన భారం పెంచుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగుల పక్షాన 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి ఉద్యమం చేపడితే అరెస్టులు, లాఠీ ఛార్జ్ లు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. 6వేల కోట్ల పైచిలుకు ఫీ రేంబర్స్మెంట్ బకాయిల కారణంగా నేడు పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు,గ్యారంటీలు, డిక్లరేషన్లు ఇచ్చి ఒక్కటి కూడా అమలుచేయకుండా యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు, ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఏమైపోయాయి అని ప్రశ్నించారు, నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చాకే పట్టభద్రులను ఓటు అడగాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ చీకటి పాలనకు బుద్ది చెప్పాలంటే మేధావులు అంత ఏకం కావాలని ప్రశ్నించే గొంతుకులైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, సెక్రటరీ భోజగౌడ్, ట్రెజరర్ ఆశయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వితమైనది

-ఉమామహేశ్వరుడిని అభిషేకించి, అన్న ప్రసాద వితరణ చేసిన ఎమ్మెల్యే దంపతులు
-ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు
- 21 సంవత్సరాలుగా శివ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే
- శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు నాకు ఎంతో సంతృప్తిగా ఉంది
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శ్రీశైల క్షేత్రం ఉత్తర ద్వార సన్నిధి ఉమామహేశ్వర సన్నిధిలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 21 సంవత్సరాలుగా శివమాల ధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్నదాన కార్యక్రమం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్ప అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రసాదాన్ని తీసుకువచ్చి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని దంపతులకు ఇద్దరు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వితమైనదని, ఆలయంలోని శివయ్యను అభిషేకిస్తే అనుకున్న కోరికలను నెరవేరుతాయని ఆది నుంచి ప్రతీది ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శివరాత్రి ముందు ఈ క్షేత్రం భక్తులతో కిటికీటలాడుతుందని, ఇక్కడ గత 21 సంవత్సరాలుగా వచ్చిపోయే శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయ శాఖ ఏసి





**పాలకుర్తి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖపుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈనెల 25 నుండి మార్చి ఒకటి వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం దేవాలయ ధర్మదాయ శాఖ నల్లగొండ సహాయ కమిషనర్ కే భాస్కర్ పరిశీలించారు. ఆలయంలో ఏర్పాటుచేసిన క్యూ లైన్, చలువ పందిళ్లు, లడ్డు తయారీని పరిశీలించి పలు సూచనలు చేశారు.. జాతర ఏర్పాట్ల వివరాలను ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రధానోపాధ్యాయులతో కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై జిల్లా కలెక్టర్ సమీక్ష

- సర్వ శిక్ష అభియాన్ కింద మంజూరు అయిన నిధులను వంద శాతం ఖర్చు చేసి నివేదికలు ఇవ్వాల్నివనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు మంజూరు అయిన పి.యం శ్రీ (పిఎంఎస్ ఆర్ ఐ), సర్వ శిక్ష అభియాన్ కింద మంజూరు అయిన నిధులను వంద శాతం ఖర్చు చేసి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పిఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద ప్రతి సంవత్సరం పాఠశాలల్లో మౌలిక వసతులు, క్షేత్రస్థాయి పరిశీలనల కొరకు విడుదలైన నిధులు ఖర్చు చేసి యూటిలైజేశన్ సర్టిఫికెట్ పంపాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ గ్రీన్ స్కూల్, ఆత్మ రక్షణ, క్షేత్ర స్థాయి పరిశీలన, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్, సైన్స్ బడ్జెట్ వినియోగంపై సమీక్షించడం జరిగింది. నిధులు ఖర్చు చేసి నివేదిక ఇవ్వాలని, ఆపార్ నమోదు సైతం త్వరగా పూర్తి చేయాలని యం. ఈ. ఒ లను ఆదేశించారు. జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మండల విద్యా అధికారులు, పి.యం శ్రీ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పులి సర్వోత్తమ రెడ్డి నే ఎం.ఎల్.సిగా గెలిపించాలి



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలకేంద్రంలో బీజేపీ మండల పార్టీ ఆద్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు వల్లభ్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని, మండలంలో ఉన్న ఎమ్మెల్సీగా ఓటర్స్ ను కలిసి, వారి ఓటును అభ్యర్థించారు. నరేంద్ర మోడీకి మద్దతుగా నిలిచి, టీచర్ ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి చేసే, ఉద్యమిస్తున్న వ్యక్తి మన అభ్యర్థి పులి సరోత్తమ రెడ్డి కే, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, దేశ్ సురేష్, కోరే అనిల్, ఐలయ్య, రమేష్, వెంకటరెడ్డి, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ వల్ల కలిగే నష్టాలు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు ఏంటి?

**తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో** ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మానవుని ఆలోచన విధానములో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కష్టపడకుండానే సాంకేతికతను ఉపయోగించి అధిక లాభాలను సంపాదించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సాంకేతిక పురోగతితో ప్రపంచం డిజిటల్ యుగంలోకి ప్రవేశించింది. అయితే, ఇంటర్నెట్ వినియోగం పెరిగినప్పటి నుంచి సైబర్ క్రైమ్ కూడా పెరుగుతోంది. వ్యక్తిగత గోప్యత నుంచి ఆర్థిక నష్టాల వరకు అనేక సమస్యలకు ఇది దారితీస్తోంది. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలి. సైబర్ క్రైమ్ వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. ఆర్థిక నష్టాలు సైబర్ దుండగులు బ్యాంకింగ్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసి ప్రజల బ్యాంకు ఖాతాలు ఖాళీ చేయడం, ఫిషింగ్ ద్వారా వ్యక్తిగత డేటా దొంగిలించడం సాధారణంగా కనిపించే నేరాలు. వ్యక్తిగత గోప్యతకు ముప్పు హ్యాకింగ్, డేటా లీక్స్, డార్క్ వెబ్‌లో వ్యక్తిగత సమాచారం అమ్మడం వల్ల వినియోగదారుల గోప్యతకు పెద్ద ముప్పుగా మారుతోంది. సోషల్ మీడియా మోసాలు ఫేక్ అకౌంట్ల ద్వారా మోసాలు చేయడం, బ్లాక్‌మెయిలింగ్, ఆన్‌లైన్ వేధింపులు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ మరియు సంస్థల సమాచారానికి హానిఇతర దేశాల హ్యాకర్లు ప్రభుత్వ వెబ్‌సైట్లు హ్యాక్ చేసి దేశ భద్రతకు ముప్పు కలిగించే ప్రమాదం ఉంది. మానసిక ఒత్తిడి సైబర్ బులీయింగ్, సోషల్ మీడియా మోసాలు, వ్యక్తిగత సమాచారం లీక్ కావడం వల్ల చాలా మంది మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు కఠినమైన చట్టాలు మరియు శిక్షలు సైబర్ క్రైమ్ నియంత్రణ కోసం భారత ప్రభుత్వం ఇప్పటికే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం – 2000 అమలు చేసింది. అయితే, ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేయడం అవసరం. అవగాహన కార్యక్రమాలుసైబర్ నేరాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరం. విద్యా సంస్థలు, కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు సైబర్ భద్రతపై శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి. సైబర్ సెక్యూరిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బలోపేతంసైబర్ నేరగాళ్లను గుర్తించి, నేరాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. స్పెషల్ సైబర్ క్రైమ్ విభాగాలను ఏర్పాటుచేయాలి. ఫినాన్షియల్ ట్రాన్సాక్షన్ల భద్రతఆన్‌లైన్ పేమెంట్స్‌కు మరింత భద్రత కల్పించేందుకు బ్యాంకింగ్ వ్యవస్థలో కఠినమైన అమలు చేయాలి. హెల్ప్‌లైన్‌లు మరియు ఫిర్యాదుల పరిష్కారంసైబర్ నేరానికి గురైన వారు తక్షణమే సహాయం పొందేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు, ఆన్లైన్ పోర్టల్స్ ఏర్పాటు చేయాలి. ఉదాహరణకు, భారత ప్రభుత్వం సైబర్ క్రైమ్ ఫిర్యాదుల పోర్టల్ ఉంచాలి. ఇంటర్నేషనల్ కోఆపరేషన్సైబర్ నేరాలు సరిహద్దులను దాటే నేరాలుగా మారాయి. అందుకే, ఇతర దేశాలతో కలిసి కమీషన్లు, ఒప్పందాలు కుదుర్చుకుని సైబర్ క్రైమ్ నిరోధానికి చర్యలు తీసుకోవాలి. సైబర్ క్రైమ్ నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలతో పాటు, ప్రతి వ్యక్తి కూడా ఆన్‌లైన్‌లో జాగ్రత్తలు పాటించాలి. అనుమానాస్పద లింక్స్ క్లిక్ చేయకూడదు, స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించాలి, మరియు వ్యక్తిగత సమాచారం షేర్ చేయడంలో సంతృప్తి కలిగి ఉండాలి. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, మరియు సామాన్య ప్రజలు కలిసి పనిచేసినప్పుడే సైబర్ నేరాలను గుర్తించి వెంటనే తగ్గించగలుగుతాం. సైబర్ భద్రత మనందరి బాధ్యత. ఇకనైనా ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి ఇలాంటి



అనుమానాలు ఉన్న వెంటనే సైబర్ క్రైమ్ సంస్థలకు ఫోన్ చేసి విషయం తెలియజేయాలి. స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఇలాంటి సైబర్ క్రైమ్ నేరాలు జరగకుండా జాగ్రత్త పడాలి. నేను ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాలకు బలైతున్న వాళ్ళు ఎందరో ఉన్నారు ఇకనైనా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ఇకనైనా ఎలాంటి మెసేజ్లు వచ్చినా ఎలాంటి వాటి గూడంగా స్పందించి వెంటనే క్లిక్ చేయకూడదు ఒకవేళ అలా చేసిన సో పూర్తి సమాచారం మనము సైబర్ నేరస్తులకు అందజేసిన వాళ్ళం అవుతాం కనుక వాళ్లు అదే అదనుగా తీసుకొని బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులను కాల్ చేసే ప్రమాదం ఉంది. ఇకనైనా ప్రతి ఒక్కరూ సాంకేతికత పరిజ్ఞానం గురించి తెలుసుకొని జాగ్రత్తగా ఉంటే సైబర్ నేరాలను అరికట్టవచ్చు. ప్రభుత్వాలు వెంటనే ఎప్పటికప్పుడు సైబర్ క్రైమ్ గురించి హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ప్రయత్నాలు మొదలు పెట్టాలి. ప్రజలకు అవగాహన కలిగించి సరైనటువంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసి సైబర్ క్రైమ్ మోసాలను అరికట్టాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వం పైననే ఉన్నది.

## జీజీహెచ్లో ఆర్థో పేషెంట్స్పై నిర్లక్ష్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21నిజామాబాద్ జీజీహెచ్లో సిబ్బంది నిర్లక్ష్యం మూలంగాపేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. నగరానికి చెందిన షఫీ అనే యువకుడుఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో జిల్లా జనరల్ ఆస్పత్రిలో చేరాడు. ఎడమ కాలుకు రెండుచోట్ల తీవ్ర గాయాలుకాగా.. సర్జరీ చేయాలని వైద్యులుచెప్పారని బాధితుడు తెలిపాడు. ముందుగా కాలు పైభాగంలో సర్జరీ చేసి,వారం తర్వాత కింది భాగంలో చేస్తామనివైద్యులు తెలిపారన్నారు. అయితే మొదటసర్జరీ చేసిన చోటే మళ్లీ చేశారని..కిందిభాగంలో ఎప్పుడు ఆపరేషన్ చేస్తారనేవిషయాన్ని వైద్యులు సరిగ్గా చెప్పడం లేదనివాపోయాడు. వైద్యులు వెంటనే తనకుసర్జరీ చేయాలని విన్నవించాడు.

## అనుమతి లేని ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నిజామాబాద్ జిల్లా కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21.. పోతంగల్ మంజీరా నది నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కోటగిరి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ సందీప్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 14 టైర్ లారీ యూనియన్ అధ్యక్షుడు కీ సన్మానం

### రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు





**పినపాక, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక)**రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనముగా ఎన్నికైన 14 టైర్ లారీ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులను అశోక్ నగర్ లో గల రెడ్డి సంఘం ఆఫీస్ నందు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, ఈ విజయానికి కృషి చేసిన మండల అధ్యక్షుడు పిరానకి నవీన్,పాలమూరి రాజు,జీవరత్నం, సుబ్బారెడ్డి,తుపూడి శ్రీను, ని సన్మానించి ప్రశాంశించారు. ,ఈ కార్యక్రమం లో ఆలేటి అశోక్ రెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, గణేష్ రెడ్డి,సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్),పీవీ రెడ్డి ఆర్ టి సి ,శంకర్ రెడ్డి,శ్యామల అశోక్ రెడ్డి,మౌనిక వెంకట్ రెడ్డి,గ్యాస్ కొండారెడ్డి, ఆదిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, బంక్ శ్రీనివాస రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ రామిరెడ్డి, రాఘవ రెడ్డి,బద్దం శ్రీనివాస రెడ్డి,సురేందర్ రెడ్డి ,వెంకటరామిరెడ్డి, కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో భాగంగా కుబీర్ మండలంలో పర్యటించిన నారాయణ్ రావు పటేల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 21:-** ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా అల్ఫర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించడానికి అందరం కంకణ బద్దులం కావాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కుబీర్ మండలంలో 695 ఓట్లు ఉన్నాయనే విషయాన్నీ గుర్తు చేశారు. దాంట్లో భాగంగానే ఈనెల 24వ తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మల్ లో ప్రోగ్రాం నిర్వహించడం కొరకు ఆలోచనలో ఉన్నారన్నారు. ఒకవేళ 24న ప్రోగ్రాం జరిగితే నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి గ్రాడ్యుయేట్ అందరిని తీసుకొచ్చి వచ్చి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించి పట్టబద్రులు అయినటువంటి వారందరికీ మనస్పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డి గత కాలంలో 50వేలకి పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరియు ఈసారి కూడా డీయస్సి తో పాటు తదితర ఉద్యోగాలను గ్రాడ్యుయేట్లను ఎన్నికల్లో ఏదైతే హామీ ఇస్తున్నారో తెలియజేసారు. నరేందర్ రెడ్డిని ఖచ్చితంగా గెలిపించి తీరాల్సిన బాధ్యత మనపై ఉందని తెలియజేసారు. మరియు గ్రాడ్యుయేట్ల సమస్యలు తెలిసిన వ్యక్తి కాబట్టి ఏదైతే మూడు లక్షల బీమా హామీ ఇచ్చారొ ప్రైవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్న గ్రాడ్యుయేట్లకు 3 లక్షల భీమా వర్తింపచేస్థారని ఈ విషయాన్నీ అందరు గమనించాలసిందిగా కోరుతున్నామన్నారు. దానికి కూడా ఉపయోగించుకొని నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ అని





మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కమిటీ అధ్యక్షులు శంకర్ చేంద్రే మరియు శ్రీనివాస్ మరియు శరత్, బషీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ( బి ఎస్ పి ) ములుగు జిల్లా ఈసీ మెంబర్ గా తాటి ధనాకర్ నియామకం

### - బహుజన్ సమాజ్ పార్టీ ( బి ఎస్ పి ) ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21బహుజన్ సమాజ్ పార్టీ( బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు నూగూరు వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన తాటి దనాకర్ నీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా(ఈసీ ) నియమించడం జరిగిందని ములుగు జిల్లా డి.ఎస్.పి అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ అన్నారు. ములుగు జిల్లా లో ఉన్న ప్రతి మండలం,,గ్రామం లో పార్టీ నీ బలోపేతం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం చేస్తామని అన్నారు. అగ్రకుల పార్టీ లు మనలను బానిసలుగా వాడుకొని మద్యం,డబ్బు,,ఆశ చూపెట్టి మన ఓట్లను వారి గెలుపుకు ఉపయోగిస్తున్నారు...జనాలలో ఓటు చైతన్యం చేసి,,అధికారానికి దూరంగా ఉన్న కులాలకు అధికారం అందచేయడమే బహుజన్ సమాజ్ పార్టీ( బి ఎస్ పి ) ముఖ్య ఉద్దేశం అని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో అగ్రకుల పార్టీలకు ఓటు రూపకంగా బుద్ధి చెప్పి బహుజన్ సమాజ్ పార్టీ నీ గెలుపే దిశగా ప్రయాణం కొనసాగిస్తామ



న్నారు...తదనంతరం నూతనంగా బహుజన్ సమాజ్ పార్టీ( బి ఎస్ పి )లో చేరబోయే కార్యకర్తలు మహేష్,సమ్మయ్య, ,కుమార్, సాయిరాం,బాబూరావు,విజయ్,పవన్ కుమార్,లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వితమైనది

### ఉమామహేశ్వరుడిని అభిషేకించి, అన్న ప్రసాద వితరణ చేసిన ఎమ్మెల్యే దంపతులు
### ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు
### 21 సంవత్సరాలుగా శివ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే
### శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు నాకు ఎంతో సంతృప్తిగా ఉంది
### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి జిల్లా ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శ్రీశైల క్షేత్రం ఉత్తర ద్వార సన్నిధి ఉమామహేశ్వర సన్నిధిలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 21 సంవత్సరాలుగా శివమాల ధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్నదాన కార్యక్రమం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహిస్తూన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్ప అభిషేకాలు నిర్వహించారు. అన్నప్రసాదాన్ని తీసుకువచ్చి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని దంపతులకు ఇద్దరు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వితమైనదని, ఆలయంలోని శివయ్యను అభిషేకిస్తే అనుకున్న కోరికలను నెరవేరుతాయని ఆది నుంచి ప్రతీది ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శివరాత్రి ముందు ఈ క్షేత్రం భక్తులతో కిటికీటలాడుతుందని, ఇక్కడ గత 21 సంవత్సరాలుగా వచ్చిపోయే శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వేములవాడ పట్టణం లో ట్రాఫిక్ సిబ్బంది కొరత

**తెలంగాణ పత్రిక.వేములవాడ టౌన్. ఫిబ్రవరి 21.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది తక్కువగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కష్టంగా మారుతోంది. పట్టణం లో వాహనాలు, జనాభా పెరుగుతుండడంతో ఎప్పటికప్పుడు పట్టణంలో ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించాల్సిన పోలీసుల సంఖ్య మరియు ట్రాఫిక్ హెూంగార్డ్ ల సంఖ్య మాత్రం ప్రభుత్వం పెంచడం లేదు. దీంతో ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోంది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు పూర్తి స్థాయి సిబ్బంది లేక కొరత ఉంటుంది . వేములవాడ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో జంక్షన్లు పెరిగాయి. దీంతో ట్రాఫిక్కు క్రమబద్ధీకరించడం పోలీసులకు కత్తిమీద సాములా తయారయ్యింది. తిప్పాపూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు సోమవారం మరియు శనివారం ట్రాఫిక్ సమస్యలు ఏళ్ల నుండి తప్పడం లేదు ... కోరుట్ల బస్టాండ్ మరియు కట్ట దగ్గర ట్రాఫిక్ హెూంగార్డ్ ల అవసరం ఎంతైనా ఉంది. రాజరాజేశ్వర స్వామి దేవాలయం మరియు పార్కింగ్ ప్రాంతాల్లో సిబ్బంది నియామకం కచ్చితమనే అంటున్నారు భక్తులు..





## శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న వేములవాడ రాజన్న ఆలయం



**వేములవాడ, ఫిబ్రవరి 21తెలంగాణ పత్రిక** రాజన్న జిల్లాజిశివరాత్రి వేడుకలకు వేములవాడ శ్రీ రాజరా జేశ్వరస్వామి దేవాలయం ముస్తాబవుతుంది, 25,26 27,మూడురోజుల పాటు జాతర మహెూత్సవాలు జరగనున్నాయని, ఆలయ అధికారులు తెలిపారు..ప్రభుత్వం తరపున మంత్రు లు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. టీటీడీ తరపున పట్టు వస్త్రాలను అధికారులు సమర్పించనున్నారు. రెండువేల మంది పోలీసులతో పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ సుమారు వెయ్యి బస్సులను ఏర్పాటు చేసింది. రాజన్న దర్శనానికి నాలుగున్నర లక్షల మంది వస్తారని అధికారుల అంచనా. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సొంత వాహనాలలో వచ్చేవారు తిప్పాపూర్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని,తిప్పాపూర్ నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆర్టీసీ అధికారులు సూచించారు.

# పంచనామా ఆధారంగానే ఫైల్ కదిలింది

## - అక్రమాలకు అడ్డ గుండాల

**గుండాల, తెలంగాణ పత్రిక:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో 177/1 సర్వేనెంబర్ కు సంబంధించిన భూమి 9.17 ఎకరాల భూమి ఎండి.యూసిపోద్దీన్ పేరు మీద ఉండగా అతను చనిపోయి ఎనిమిది సంవత్సరాలు అయ్యింది.కానీ ఆ భూమి పై రియాల్టర్ వ్యాపారి,డాక్యుమెంటరీ ఆపరేటర్ కన్ను పడి సయ్యద్ ఇబ్రహీం అనే వ్యక్తి ఆధార్ కార్డును యూసిపోద్దీన్ గా మార్పులు చేసి ధరణిలోని డిఎస్ ను క్లియర్ చేయించారు.తధానంతరం వెంటనే గుండాల మండల కేంద్రానికి సంబంధించిన మాదరబోయిన నరసింహులు కు 5 ఎకరాలు,మంద మహేశ్వరి కి 4.17 ఎకరాలను ఈనెల 11వ తేదీన రిజిస్టర్ చేయించారు. ఇట్టి భూమికి సంబంధించిన వారసులు స్థానికంగా లేరని యూసీపోద్దీన్ చనిపోయాడని ప్రజలలో ఆలస్యంగా చర్చ జరగడంతో 5లక్షల రూపాయలు తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది తీసుకుని వేరే వ్యక్తులపై రిజిస్టర్ చేశారని ఆరోపణలు రావడంతో దీనిపై స్థానిక తహసిల్దార్ జల కుమారి ని వివరణ కోరగా సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పంచనామా చేసి ఆర్డీవోకు పంపడంతో క్లియర్ అయిందని పంచనామా కాపీ ఆధారంగానే తాను రిజిస్ట్రేషన్ చేశానని ధరణి ఆపరేటర్ పొరపాటువల్లనే జరిగిందని తెలిపారు. యూసీపోద్దీన్ అనే వ్యక్తి చనిపోయాడని తెలిసిన వెంటనే కలెక్టర్ కు కంప్లైంట్ చేసి అట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేయించానని తెలిపారు.ఇట్టి విషయంపై పూర్తిగా ఎంక్వయిరీ చేయాలని ఆర్డీవోకు పోలీసులకు పిర్యాదు చేస్తానని తెలిపారు. పైసలిస్తేనే ఫైలు కదులుతుంది..బిజెపి మండల పార్టీ అధ్యక్షులు.-రావుల మల్లేష్ తాహసిల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తే ఎంతటి పనైనా సులువుగా అవుతుందని సామాన్యుడికి మాత్రం అనేక సా కులతో తిప్పుతుంటారని ఇప్పటికైనా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలుచేపట్టాలని అన్నారు.- ఏలూరు రా%శీ% రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూ దందాలకు కేరాఫ్ అడ్రస్ గా బిఆర్ఎస్ పార్టీ మారిందని బి ఆర్ ఎస్ నాయకుల అండదండలతో గతంలో



ఇలాంటి భూమార్పిడిలు అనేకం చేశారని ప్రభుత్వం మారిన వాళ్ళ వృత్తి మారట్లేదు అని ఇలాంటి అక్రమాలకు సహకరించిన వారిపై పూర్తి విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య దృష్టికి తీసుకువెళ్లి ఫిర్యాదు చేస్తామని అన్నారు..

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గారిని గెలిపించాల్సిందిగా ప్రచారం



**తెలంగాణ దినపత్రిక ఫిబ్రవరి 21** జగిత్యాల జిల్లా ప్రతినిధి ఈరోజు జగిత్యాల పట్టణం లోని తారక రామ్ నగర్ లోని 47,48 వార్డుల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా ఓటర్ పట్టభద్రులను కలిసి ప్రచారం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ తారకరామా నగర్ 47,48 వార్డ్ ల ఇంచార్జి జెల్ల రవీందర్, కొండ నాగేంద్ర, తిరుపతి పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రేరణ సదస్సు

**పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలి**

**విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.**

**టీఎస్ఏస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీ నివాస్**



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణ సామాజిక



స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రేరణ సదస్సు ఘనంగా నిర్వహించారు.యద్భావం... తద్భవతి.మీరు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తారో... అంత గొప్ప లక్ష్యాలను చేరుకుంటారు.ఈ సూక్తిని ప్రేరణగా తీసుకుని, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించడమే ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర అధ్యక్షులు ఎం . లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ "విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలి.ప్రతీ విద్యార్థి ప్రణాళికబద్ధమైన చదువుతో విజయాన్ని సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలి.కార్యక్రమంలో పాల్గొన్నవారు టీఎస్ఎస్ఓ నాయకులు:రఘు ముదిరాజ్,సుధాకర్, రాజేంద్ర నగర్ కమిటీ సభ్యులు,ప్రిన్సిపల్,సుధారాణి,వైస్ ప్రిన్సిపాల్,శ్యాంసుందర్,ఈ సదస్సు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి, మంచి ఫలితాల దిశగా వారిని ప్రోత్సహించింది.తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.



# వైరాలో క్షుద్ర పూజలు

**తెలంగాణ పత్రిక ఖమ్మం /వైరా ఫిబ్రవరి 21**వైరా మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో పంట పొలాల్లో క్షుద్ర పూజల కలకలం రేపింది దీంతో స్థానిక రైతులు భయబ్రాంతులకు గురయ్యారు అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పంట పొలాల్లో పూజలు నిర్వహించి భూమిలో తవ్వి పాతిపెట్టారు దీంతో భయబ్రాంతులకు గురయ్యామని రైతుల తెలిపారు ఇందిరమ్మ కాలనీ పక్కన ఉన్న ప్రజలు భయభ్రాంతులక గురయ్యారని అన్నారు సంఘట పై విచారణ చేపట్టాలని స్థానిక రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి భూమిలో పాతిపెట్టిన క్షుద్ర పూజలకు వాడిన వస్తువులను తీసివేశారు



# మహా కుంభమేళలలో పుణ్య స్నానమాచరించిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి దంపతులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21** శుక్రవారం నాడు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సతీమణి పైడి రేవతి రెడ్డి తో కలిసి స్నానమాచరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లకు మహకుంభమేళ జరుగుతుంది అని హిందువులు వివిధ రూపాల్లో ఉన్న ప్రకృతిని కూడా దైవంగా భావిస్తారని అలాంటి గొప్ప ఆచారం హిందువులకు మాత్రమే ఉందని కుంభమేళా ఏర్పాట్లు బాగున్నాయని కుంభమేళతోపాటు దగ్గర్లో ఉన్న అయోధ్య మరియు కాశీని దర్శించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.



# టియుడబ్ల్యూజే(ఐజెయు) 2025డైరీ ఆవిష్కరణ

**చిగురుమామిడి,ఫిబ్రవరి21 (తెలంగాణ పత్రిక):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీకోరమీసా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం టియుడబ్ల్యూజే(ఐజేయు) 2025డైరీలను శుక్రవారం ఆవిష్కరించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డైరీలను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యుడు మారుతి ప్రకాష్ (నమస్తే తెలంగాణ),దాడుల కమిటీ జిల్లా కన్వీనర్ జేరుపోతుల వెంకట స్వామి(ఆంధ్రజ్యోతి),యూనియన్ మండల కన్వీనర్ పత్తేం రమేష్ పటేల్(పీఆర్పీ న్యూస్ ఛానల్ సీఈవో),జిల్లా కార్యవర్గ సభ్యుడు శేషం నరసింహ చార్యులు(మనం),మండల కో కన్వీనర్ గాదె రఘునాథ్ రెడ్డి(ఆంధ్రప్రభ),జేరుపోతుల సదానందం (సూర్య),పత్తేం శ్రీనివాస్(మన తెలంగాణ), ఎనగందుల



అశోక్(తెలంగాణ పత్రిక),బుల్లి రంజిత్(ప్రజా జ్యోతి),బండారి అజయ్ కుమార్(ప్రజా ప్రతిభ),సుంకే సుధాకర్(సామాజిక తెలంగాణ)భోజనపల్లి సాయి చరణ్( గ్రామ దండోరా),నాంపెల్లి సురేష్(జన సముద్రం),తాళ్లపల్లి తిరుపతి(ఆర్టిఐ),తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక పట్టివేత

**మఠంపల్లి, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక)**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం కు చెందిన భూక్య లక్ష్మణ్ అను వ్యక్తి ట్రాక్టర్ నందు అక్రమంగా ఇసుక రవాణా చే%ఓ%యుచుండగా మఠంపల్లి ఎస్సై బాబు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. కేవలం రెవెన్యూ, మైనింగ్ వారి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుకను రవాణా చేయవలెను. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకొంతమన్నారు.

# కొలువుల గ్రంథాలయం

సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకేంద్ర గ్రంథాలయం కొలువులకు నిలయంగా మారింది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అభ్యర్థులు వచ్చి చదువుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారు. 400 మందికిపై సభ్యత్వాలు పొందగా.. రోజూ 300 పైగా యువకులు, విద్యార్థులు వస్తుంటారు. విశాలమైన గదులతోపాటు, అన్ని రకాల వసతులు, వివిధ దినపత్రికలను అధికారులు సమ కూర్చుతున్నారు. ఈ గ్రంథాలయంలో 28 వేలకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవడం విశేషం. సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్న వారిలో ఇటీవల వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో 25 మంది ఉద్యోగాలు సాధించారు. కొంతమంది మహి ళలకు వివాహాలు జరిగినా భర్తల ప్రోత్సాహంతో రోజూ వచ్చి చదు వుకొని తమ కొలువు కలను నెరవేర్చుకున్నారు. మాది నిరుపేద కుటుంబం. పెయింటింగ్ పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. మా నాన్న మరణంతో మా కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి చేరుకుంది. క్రీడలపై మక్కువతో బీపీఈడీ, ఎంపీఈడీ పూర్తి చేసి 2017లో డీఎస్సీ



పరీక్ష రాశాను. కొన్ని మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయాను. రోజూ పది గంటలు సూర్యాపేట గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగం సాధించాను. సూర్యాపేట మండలం సోలిపేట విధుల్లో చేరాను. మా అక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఆమె స్ఫూర్తితో ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలనే పట్టుదలతో సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్నా. ఇక్కడ మాకు కావాల్సిన పుస్తకాలు ఉన్నాయి. వాటిని రెండు నెలలుగా చదవడంతో ఉద్యోగం వచ్చేందుకు దోహదపడింది. కోదాడ మండలం గణపవరం ఎంపీపీఎస్ పాఠశాలలో విధుల్లో చేరాను.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీని నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**నిజామాబాద్ జిల్లా కోటగిరి తెలంగాణ పత్రిక** ఫిబ్రవరి 21.కోటగిరి మండల కేంద్రంలోని ఉపాధ్యాయుల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పై ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టం మనోహర్ పట్టభద్రులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారి సమస్యలను పరిష్కరించుటకు నరేందర్ రెడ్డి ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ ఏఎంసి డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఏకరూపం... పంపిణీకి సిద్ధం



హుజూర్‌నగర్: అంగన్‌వాడీ చిన్నారులకూ రాష్ట్ర ప్రభుత్వం ఏకరూప దుస్తులు ఇచ్చేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వివిధ డిజైన్లను ఎంపిక చేసి మహిళా సంఘాల వారితో కుట్టించే కార్యక్రమం పూర్తి కావొచ్చింది. ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే విద్యార్థులు ఏకరూప దుస్తుల్లో కనిపించేవారు. ఇక నుంచి అంగన్‌వాడీ విద్యార్థులూ ఏకరూప దుస్తులతో అంగన్‌వాడీ కేంద్రాలకు రానున్నారు. ఇప్పటికే ప్రభుత్వం వస్త్రాన్ని ఎంపిక చేసి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు అందజేసింది. వారు మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చి దుస్తులు కుట్టిస్తున్నారు. వీటిని కొద్ది రోజుల్లోనే పిల్లలకు పంపిణీ చేయనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలందరికీ కాకుండా మూడు నుంచి ఆరు సంవత్సరాల వారికి ఏకరూప దుస్తులు ఇవ్వనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పిండి బడులుగా కాకుండా ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కేంద్రాల బలోపేతానికి ఇప్పటికే సొంత భవనాలు నిర్మించి అన్ని వసతులు కల్పిస్తున్నారు. ప్రస్తుతం పౌష్టికాహారం అం దిస్తూనే వయసును బట్టి పిల్లలకు విద్యనందిస్తున్నారు. మూడు నుంచి ఆరేళ్ల చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నారు. వీరికి త్వరలో ఏకరూప దుస్తులూ అందించనున్నారు. ఆట వస్తువులు అందుబాటులో ఉంచారు. కథల పుస్తకాలు చదివి వినిపించడం, తదితర విద్యా కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించడానికి కుట్టు పనులు పూర్తి చేశాం. సిద్ధంగా ఉన్న వస్త్రాలను ఆయా ఆయా కేంద్రాలకు పంపించి పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తాం.

# దారి దోపిడీకి పాల్పడిన బీహారీ ముఠా అరెస్ట్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-21**దారి దోపిడీకిపాల్పడిన బీహారీ ముఠాను అరెస్ట్ చేసినట్లు సౌత్ రూరల్ సీఐ సురేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఆయన విలేకరులకు వెల్లడించారు. బీహార్కు చెందిన కుందన్, విజయ్, సుందర్గం నగర శివారులో హమాలీలుగా పనిచేస్తూ జీవిస్తున్నారు. అయితే మద్యానికి బానిసై డబ్బుల కోసం దారి దోపిడీలు చేద్దామని ప్లాన్ చేసుకున్నారు. ఈక్రమంలో ఈ నెల 19న అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ నుంచి వర్ని వైపు వెళ్తున్న జితేష్ను అడ్డగించారు. అతడిని చితకబాది రూ. వెయ్యి నగదు, సెల్ఫోన్, కెమెరాను లాక్కుని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారన చేపట్టిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# సర్కారు వైద్యం.. అందనంత దూరం?

ఖమ్మం :ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 2023లోని పరిస్థితులపై కేంద్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఇటీవల వెలువరించిన 'హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా' నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది.వేధిస్తున్న సిబ్బంది కొరత భద్రాద్రి జిల్లాలో వైద్యులు, సిబ్బంది కలిపి 490 మంది విధులు నిర్వర్తించాల్సి ఉండగా 316 మంది పనిచేస్తున్నారు. ఆరు సీహెచ్‌సీల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత వేధిస్తోంది. కొన్నిచోట్ల దంత వైద్యులు, గైనకాలజిస్టులతోనే నెట్టుకొస్తున్నారు. ఖమ్మం జిల్లాలో పీహెచ్‌సీలు-26, పట్టణ ఆరోగ్య కేంద్రాలు-4, ఆరోగ్య ఉపకేంద్రాలు-231 ఉన్నాయి.